NEET 2024లో శ్రీచైతన్య ర్యాంకులు 22,000+

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య విద్యార్థులు 9512+

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 129 పేజీలు: 10+4 వెల: 6.50

NEET 2024 ఫలితాలు

Infinity Learn

## మా NEET VAIDYAH ప్రోగ్రామ్ మరియు మా విద్యార్థుల అలుపెరుగని పోరాటం ముందు క్లిష్టతరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ తలవంచకతప్పలేదు... అందుకే

## NEETలో శ్రీచైతన్య తెలుగు రాష్ట్రాల విద్యార్థులదే సుప్రీం తీర్పు

NEET 2024 ఫలితాలలో 720 కి 720 మార్కులతో ఓపెన్ కేటగిరిలో 9 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే.

1 All-India Open Category RANK — P PAVAN KUMAR REDDY, Appl.No. 240411179822 — 720/720 MARKS

1 All-India Open Category RANK — V MUKHESH, Appl.No. 240411513902 — 720/720 MARKS

1 All-India Open Category RANK — G BHANUTEJA SAI, Appl.No. 240410268320 — Sri Chaitanya — 720/720 MARKS

తెలుగు రాష్ట్రాల నుండి నలుగురు విద్యార్థులు 720 కి 720 మార్కులు సాధిస్తే వారిలో ముగ్గురు శ్రీచైతన్య విజయవాడ విద్యార్థులే.

720/720 MARKS — KALYAN V, Appl.No. 240410311464 — All-India Open Category RANK 1

720/720 MARKS — AADARSH SINGH MOYAL, Appl.No. 240410169585* — All-India Open Category RANK 1

720/720 MARKS — ISHA KOTHARI, Appl.No. 240410220941* — All-India Open Category RANK 1

720/720 MARKS — IRAM QUAZI, Appl.No. 240411319060* — All-India Open Category RANK 1

720/720 MARKS — AMINA ARIF KADIWALA, Appl.No. 240411082313* — All-India Open Category RANK 1

720/720 MARKS — DARSH PAGHDAR, Appl.No. 240410987668* — All-India Open Category RANK 1

Sri Chaitanya

### NEET 2024 లో 720కి 715 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు

716/720 MARKS — PRATYUSH MALAV, Appl.No: 240410146718*
715/720 MARKS — TOSHIK JAIN, Appl.No: 240410323549
715/720 MARKS — OM VATS, Appl.No: 240410500332
715/720 MARKS — CHALLAGUNDLA SAIPRAV, Appl.No: 240410093134
715/720 MARKS — V SNEHA SWARNIMA, Appl.No: 240410043051
715/720 MARKS — G VENKATA NRIPESH, Appl.No: 240410071070
715/720 MARKS — PRATHAM BUDHWAR, Appl.No: 240410001078*
715/720 MARKS — UDAY KIRAR, Appl.No: 240410101720*
715/720 MARKS — DRON JAIN, Appl.No: 240410107006*
715/720 MARKS — SURYANDEEP PARIDA, Appl.No: 240410384546*
715/720 MARKS — SANVI JAIN, Appl.No: 240410422262*
715/720 MARKS — KRISH JAIN, Appl.No: 240410431792*
715/720 MARKS — MANTHAN DINESH BAJAJ, Appl.No: 240410568263*
715/720 MARKS — UJJWAL KUMAR, Appl.No: 240410577616*
715/720 MARKS — ADI SETHI, Appl.No: 240410586988*
715/720 MARKS — NEHAL H PRASAN, Appl.No: 240410344686
715/720 MARKS — SIRIGIRI MOKSHASRI, Appl.No: 240410626824
715/720 MARKS — RACHAPALLE BHAVITHA, Appl.No: 240410281775
715/720 MARKS — Y RESHMA NYSHITHA, Appl.No: 240410199984
715/720 MARKS — GORANTLA LAASYA, Appl.No: 240410234696
715/720 MARKS — P MEHARBABA ROHITHA, Appl.No: 240410355154

ఇప్పుడు మన విజయవాడ గాయత్రి నగర్ క్యాంపస్‌లో

NEET-2025లో 720 కి 720 మార్కులు సాధించడమే లక్ష్యంగా

లాంగ్‌టర్మ్‌లో 330 మందికి

తెలుగు రాష్ట్రాల బాలికల కొరకు స్పెషల్ బ్యాచ్

శ్రీచైతన్య VAIDYAH MISSILE - 720 ప్రోగ్రామ్

మరిన్ని వివరాలకు 94407 29470 / 93814 56844

100 లోపు ఆలిండియా ర్యాంకులు 45

700 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు 132

650 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు 852

మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య విద్యార్థులు 9512+

NEET 2024లో శ్రీచైతన్య ర్యాంకులు 22,000+

*T & C apply Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice *DLP/AITS

## VAIDYAH-2025
### NEET LONGTERM PROGRAM
### ADMISSIONS OPEN

Scan QR for NEET Longterm

NEET లాంగ్ టర్మ్ వైద్య ప్రోగ్రామ్ ద్వారా టాప్ మార్కులు సాధించిన మా విద్యార్థి

OM VATS Appl. No: 24041050032 — 715/720 MARKS

Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION

### NEET 2025 COACHING CENTRES

KUKATPALLY : 91774 44352 | DILSUKHNAGAR : 91774 44326
AMEERPET: 95151 11054 | HIMAYATNAGAR : 91774 44341
KONDAPUR : 95151 11428 | TRIMULGHERRY : 91774 44837
VIZAG - 91774 44307
www.srichaitanyaknowledgehub.com

Merit concessions based on NEET-2024 Marks in Andhra Pradesh

| Marks range | Concession |
|---|---|
| >500 | 90% |
| 490 to 499 | 80% |
| 480 to 489 | 70% |
| 470 to 479 | 60% |
| 460 to 469 | 50% |
| 450 to 459 | 40% |
| 430 to 449 | 30% |
| 400 to 429 | 20% |
| <400 | 10% |

Note: above concessions are applicable upto 9th June 24

Extraordinary Performance from Longterm - VAIDYAH 2024

| Student Name | Marks in 2023 | Marks in 2024 | Increase in Marks in NEET-2024 | Student Name | Marks in 2023 | Marks in 2024 | Increase in Marks in NEET-2024 |
|---|---|---|---|---|---|---|---|
| OM VATS | 491 | 715 | 224 | PAPPU AKSHAY | 326 | 627 | 301 |
| KASHISH | 528 | 701 | 173 | ARYAN SATYANARAYAN P | 330 | 650 | 320 |
| A REDDY MANASWITHA | 510 | 700 | 190 | YENDRA SNEHA REDDY | 332 | 644 | 312 |
| METTUPALLY DHARANESH | 301 | 643 | 342 | LANKA NIRDOSH | 333 | 636 | 303 |
| ERLA JHON VICTOR | 309 | 611 | 302 | KANDUKUR VAISHNAVI | 335 | 651 | 316 |
| M LAKSHMI ASRITHA | 310 | 661 | 351 | M VENKATA SAI SATHWIK | 335 | 643 | 308 |
| MADHIRE HIMADHYUTHI | 310 | 652 | 342 | K NAGA SATYANARAYANA | 339 | 666 | 327 |
| K VENU GOPAL | 310 | 622 | 312 | NAILAH ATHER KHAN | 339 | 662 | 323 |
| VALISHETTY AKHIL VARMA | 313 | 658 | 345 | ANURAG RAKESH BASA | 341 | 648 | 307 |
| JANNU SAI MOUNIKA | 315 | 639 | 324 | NAYANAPATRUNI NEELIMA | 349 | 665 | 316 |
| VARTHYA SIDDHU | 315 | 626 | 311 | G LAKSHMI AKASH REDDY | 354 | 660 | 306 |
| EDDANDI RUCHITHA | 320 | 627 | 307 | | | | |

VIJAYAWADA: SRIVYBHAVI1 (GIRLS) 9177954222, 9154128533 | SRIPRADHA BHAVAN (BOYS) 9912488394, 8309191128 | INDRA TOWERS 8142566888, 9849488444 | SARASWATHI & MYTHREYEE 9885312225, 9100493334 | SARADA NILAYAM 9347536644, 9177613515 | VISAKHAPATNAM: Dwarakanagar 9177524187, 9177033599 | Gajuwaka 9177643514, 9908953988 | Kurmannapalem 8985645131, 7989249344 | Dwarakanagar 9177200243, 7702704074 | Waltair Uplands 8790563336, 9177524187 | Boyapalem 7013824678, 9177201369, 9441160488 | Rajula Tallavalasa 7989126399, 6301553585 | TIRUPATHI: VEDA VYAS BHAVAN-1 9100091734, 9398279448 | VEDA VYAS BHAVAN-3 8978333491, 8686468610 | GUNTUR: 9100050559, 9177503618, 9502875525 | KAKINADA: 9963445333, 9494666361 | NELLORE: 9701977666, 9100091646 | KURNOOL: 9494668663, 9676588222 | ANANTHAPUR: 9704511666

PLEASE CONTACT FOR MORE DETAILS ABOUT THE PROGRAM : ANANTHAPUR: 9550846666 | KADAPA: 98499 83024 | KURNOOL: 9100493334 | PRAKASAM: 9652477611 | GUNTUR: 9989666583 | KRISHNA: 8142566888 | EAST GODAVARI: 9989611555 | WEST GODAVARI: 9701911666

# శ్రీచైతన్య విద్యాసంస్థలు

Ph: 040 660 60606 | www.srichaitanya.net



ఎన్డీయే పక్షాల మద్దతు తెలిపే లేఖను రాష్ట్రపతి ముర్ముకు అందజేస్తున్న నితీశ్, చంద్రబాబు, నడ్డా, తదితరులు

# నరేంద్ర మోడీ దూరదృష్టితో భారత్ నం-1

>> మన్నారు. విజనరీ నాయకుడి నేతృత్వంలో భారత్ అభివృద్ధిలో ముందుందన్నారు. దూరదృష్టి కలిగిన ప్రధాని నరేంద్రమోడీ ఆర్థిక వ్యవస్థను పరుగులు తీయించారన్నారు. భారత్ ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు మేకిన్ ఇండియాతో భారత్‌ను ఆయన వృద్ధిపథంలో నడిపారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేసారన్నారు. మోడీ నాయకత్వంలో దేశం పేదరిక రహితంగా మారుతుందన్నారు.ఆయన నాయకత్వంలో 2047 నాటికి భారత్ నంబర్‌వన్‌గా నిలుస్తుందన్నారు. మోడీ వంటి శక్తివంతమైన వ్యక్తిని తాను ఎన్నడు చూడలేదన్నారు.రాజకీయాల్లో రాజీపడని దృఢమైన వ్యక్తిత్వం మోడీదన్నారు. మోడీ ప్రోత్సాహం,నిర్ణయాల వలనే దేశంలో ఉన్న యువశక్తి ఐటీరంగంలో దూసుకుపోతున్నారు. ఎన్డీఏతో ఆది నుంచి టీడీపీకి మంచి అనుబంధం ఉందని గుర్తు చేసారు.టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రజలకు ఎంతో సేవ చేసారు.ఇప్పుడు ప్రధాని అదే రీతిలో ఒక విజన్‌తో దేశాన్ని బాగు చేస్తున్నారని తెలిపారు.ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో 95శాతం సీట్లు గెలిచామన్నారు.మళ్ళీ చెబుతున్నా నా జీవితంలో ఇలాంటి ఫలితాలను చూడలేదన్నారు. ఎన్నికల్లో విజయం వెనుక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాత్ర అమోఘం అన్నారు.బిజెపి ఏపీ చీఫ్ పురందేశ్వరితో కలిసి తామంతా పనిచేసామన్నారు. ఈ నెల 12న మంగళగిరి సమీపంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు సమావేశంలో చంద్రబాబు ప్రస్తావించారు.ప్రధానిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించినట్లు తెలిపారు.ఈ నెల9న ఢిల్లీలో జరిగే ప్రధాని నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు హాజరవుతున్నారు.అందువలన అప్పటి వరకు ఆయన ఢిల్లీలోనే ఉండే అవకాశం ఉంది.



శుక్రవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకున్న కొత్త సిఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్

# ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవం

>> అందజేసిన ప్రధాని మోడీ తమకు సంపూర్ణ మద్దతు ఉన్నందున ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలనికోరారు. అనంతరం ద్రౌపది ముర్ము కూడా కొత్తప్రభుత్వం ఏర్పాటుచేయాలని ప్రధానిమోడీని ఆహ్వానించారు. దీనితో హ్యాట్రిక్ ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేయబోతు న్నారు. రాష్ట్రపతిని కలిసిన అనంతరం దేశాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళతామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని ప్రకటిం చారు. దేశ చరిత్రలో సుదీర్ఘకాలం ఎన్డీయే పాలన కొనసాగిందని, ఇదొక చరిత్రాత్మకమని అన్నారు. గత పదేళ్లప్రగతి ఒక ఎత్తు అని ముందున్న కాలంలో దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా రూపుదిద్దేందుకు సమిష్టి నిర్ణయాలతో ముందుకువెళతామని మోడీ చెప్పారు. శుక్రవారం ఉదయం పాత పార్లమెంటు భవనం సెంట్రల్ హాలులో బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన ఎన్డీయే పార్టీల ఎంపిల సమావేశం జరిగింది. సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీ పేరునుప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనను కేంద్ర మంత్రులు అమిత్‌షా,నితిన్‌గడ్కరీ, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్, బీహార్ సీఎం నితీష్‌కుమార్, మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం అజిత్ పవార్, కుమారస్వామి,అప్నాదళ్; హిందూస్థాన్ ఆవామీ మోర్చా తదితర పార్టీల నాయకులు ప్రధాని మోడీ పేరును బలపరుస్తూ ప్రసగించారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి 293 స్థానాలు లభించాయి. 543 మంది సభ్యులున్న పార్లమెంట్‌లోస్పష్టమైన మెజార్టీ సాధించడంతో కూటమి ఆధ్వర్యంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడుతోంది. ఎన్డీయే పార్టీల ప్రతినిధులతోపాటు బిజెపి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ నాయ కులు పలువురు ఈసమావేశానికి హాజరయ్యారు. అద్భుతమైన సారథిని ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారాలంటే మోడీలాంటి ప్రధాని అవసరమని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు పేర్కొన్నారు. మహారాష్ట్ర సీఎం షిండే, డిప్యూటి సిఎం అజిత్‌పవార్‌లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి పూర్తికాలం అండగా ఉంటామని, మద్దతిస్తామని ప్రకటించారు.

**మోడీతోనే కొనసాగుతా...నితీశ్‌కుమార్**

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌మాట్లాడుతూ తాను ప్రధాని మోడీతోనే కొనసాగుతానని, పూర్తి కాలం ఆయనకు మద్దతు అందిస్తామని ప్రకటిం చారు. తరచూ కిటికీలుమార్చే నితీశ్‌కు పల్టు కుమార్ అని తరచూ బీహార్‌లో పిలుచు కుంటుంటారు. జనవరిలోనే ఆయన ఇండియా కూటమికి గుడ్‌బై చెప్పి ఎన్డీయేకు తిరిగి వచ్చేసారు. ఇండియా కూటమి దేశంకోసం చేసిందేమీ లేదంటూ ఆనాడు గ్రూపును మార్చేసారు. తాను ఇకపై నిరంతరం ప్రధాని వెంటే నడుచుకుంటానని చెప్పారు. తమ కూటమిలోకి మళ్ళీవచ్చేస్తారని ఇండియా కూటమి చేస్తున్న ప్రచారానికి నితీశ్ కుమార్ తెరదించారు. తన 12 మంది జెడియు ఎంపిలతో ఇపుడు కేంద్రంలో నితీశ్‌కుమార్ కీలకం అయ్యారు. అలాగే ఏపినుంచి వచ్చిన చంద్రబాబు 16 మంది ఎంపిలతో కేంద్రానికి మద్దతిస్తున్నట్లు ప్రకటించడంతో వీరిద్దరూ ఇండియా కూటమివైపు వెళతారన్న ప్రచారానికి తెరదించినట్లయింది. అయితే వీరిద్దరూ కూడా తమతమ రాష్ట్రాల ప్రయోజనాలకోసం పనిచేస్తామని ప్రకటించారు. కేంద్రమంత్రిమండలిలో బెర్త్‌లకేటాయింపునూ వీరిద్దరూ స్పష్టతతో ఉన్నారు.

**నడ్డానివాసంలో సీనియర్ల భేటీ**

ఆదివారం సాయంత్రం ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతుంటే మరోపక్క కేబినెట్ కూర్పుచేర్పులపై సీనియర్లు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డానివాసంలో భేటీ అయ్యారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, పియూష్‌గోయల్ వంటిసీనియర్లు నడ్డానివాసంలో చర్చలుజరిపారు. వీరితోపాటు కొందరు ఎన్డీయే పక్ష నాయకులు కూడా వెళ్లారు. కేంద్ర కేబినెట్‌లో ఎన్డీయే పక్షాలకు ప్రాతినిధ్యం కేబినెట్ పదవులు, సహాయ మంత్రుల పదవుల కేటాయింపుపైనే వీరంతా చర్చలుజరిపారు.టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుతో నేరుగా అధ్యక్షుడు జెపినడ్డా, మంత్రులు రాజ్‌నాథ్, అమిత్‌షాలు చర్చలుజరిపారు. మంత్రివర్గంలో టిడిపికి కేటాయించే శాఖలపై చంద్రబాబుతో నడ్డా ఇతర మంత్రులు చర్చలుజరిపినట్లు సమాచారం. కేబినెట్‌లో మంత్రిపదవులు కేటాయింపుపై ఎన్డీయే పక్షాలతో విడివిడిగా బిజెపి అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నారు. ప్రధానిగా మోడీప్రమాణస్వీకార కార్యక్రమంలోనే కొందరుసీనియర్ మంత్రులతో ప్రమాణంచేయిస్తారని తెలుస్తోంది. ఆలోపే మొత్తం కేబినెట్ సభ్యుల జాబితాను ప్రధాని చేతులమీదుగా రాష్ట్రపతి ద్రౌది ముర్ముకు అందచేయాలని నిర్ణయించారు.

# కొత్త సీఎస్‌గా నీరబ్ కుమార్

>> ప్రసాద్ మాట్లాడుతూ సీఎస్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. సహచర అధికారుల సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ప్రభుత్వప్రాధాన్యాలకు అనుగుణంగా తన పని ఉంటుంది. మంచి చేసేలా కృషి చేస్తాను అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలుకు కృషి చేస్తాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్. కాగా, ఏపీ కేడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి నీరబ్ కుమార్ ప్రసాద్‌ను సీఎస్‌గా నియమించింది ప్రభుత్వం. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ జవహర్ రెడ్డిని బదిలీ చేసినట్లు పేర్కొంది ప్రభుత్వం. 1987 బ్యాచ్‌కు చెందిన నీరబ్ కుమార్ ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే, తన ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణ జవహర్ రెడ్డి చేతుల మీద జరపడానికి చంద్రబాబు విముఖత తో ఉన్నారని అందుకే ఈ పరిణామం చోటు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు జవహర్ రెడ్డి సెలవుపై వెళ్లినా తాజా ఉత్తర్వుల్లో బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

# ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు

>> లందరూ సమన్వయంతో కృషిచేయాలని అన్నారు. ఈసమావేశంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రవిచంద్ర, జిఏడి సెక్రటరీ సురేష్‌కుమార్, సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్, గుంటూరు రేంజ్ ఐజి త్రిపాఠి, రవాణా, రోడ్డు, భవనాల శాఖ సెక్రటరీ సిఎస్ ప్రద్యుమ్న, ఎపి జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు జిల్లా ఎస్పీ దూడీ, తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం బిజెపి అగ్రనేతలు అద్వాని, మురళీ మనోహర్ జోషీలను కలుసుకుని వారి ఆశీస్సులందుకుంటున్న ప్రధాని మోడీ

# తుఫాన్

>> ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించిందని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడితో కలిసి పవన్‌కల్యాణ్ చారిత్రాత్మక విజయం సాధించారని మోడీ అన్నారు. పవన్ కల్యాణ్ వల్లే ఎపిలో భారీ విజయం లభించిందని చెప్పారు. ఎపి విజయం సామాన్యుడి ఆకాంక్షల ప్రతిరూపమని మోడీఅన్నారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చాయని..అంతే త్వరగా ప్రజలవిశ్వాసాన్ని కోల్పోయాయని విమర్శించారు. తమిళ నాడు కూటమికి సీట్లు రాకపోవచ్చు కానీముున్ముందు ఏంజరగబోతుందో తెలుస్తుందన్నారు.

# కలిసి నడుస్తాం..

>> ఎన్నికల్లో ఓడిపోతారు. దేశం ఇకపై బృహత్తర ప్రణాళికలు వేసుకుని ముందుకు వెళుతుంది. మీ నేతృత్వంలో మేమంతా కలిసి పనిచేస్తాం. బీహార్‌లో పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం. ఎన్డీఎ పక్షాలన్నీ ఏకతాటిపైకి రావడం సంతోషం. ప్రధానిగా మోడీ ప్రమాణం చేస్తున్నారు. కానీ ఇవాళ్లే ప్రమాణ స్వీకారం చేయాలని కోరుకుంటున్నా. ఎప్పుడు ప్రమాణస్వీకరం చేసినా మీతోనే నడుస్తాం అని నితీష్ పేర్కొన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో లోక్‌సభ పక్ష నేతగానరేంద్రమోడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ముగ్గురు ఐఎఎస్‌ల బదలీ

>> గుప్తా, రేవు ముత్యాలరాజులు స్వచ్ఛంద బదలీలకు ప్ర యత్నించినట్లు సమాచారం. అయితే జీఏడీ నివేదికను అనుసరించి పూనం మాలకొండయ్య, నారాయణ్ భరత్ గుప్తా, రేవు ముత్యాల రాజు లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జీఏడీ సరెండర్ కావాలని ఆదేశించారు. ఈ ముగ్గురు కూడా కాబోయే సీఎం చంద్రబాబు నాయుడికి గతంలో సన్నిహితంగా ఉన్నావారేనంటున్నారు.వీరిలో పూనం మాలకొండయ్య పదవి విరమణసమయం సమీపంలోనే ఉందంటున్నారు.

## పిన్నెల్లికి హైకోర్టులో ఊరట

>> మధ్యంతర బెయిల్ పొడిగించాలని పిన్నెల్లి న్యాయవాది కోరారు. పిన్నెల్లి మీద నమోదైన ఈవీఎం ధ్వంసం కేసులో లింకై మిగతా మూడు కేసులు కూడా పోలీసులు నమోదు చేశారు. ఘటన జరిగినప్పుడు కూడా తర్వాత మాత్రమే కుట్ర పూరితంగా పిన్నెల్లి మీద కేసులు పెట్టారని పిన్నెల్లి న్యాయవాది వాదనలు వినిపించారు.

## గన్నవరం వద్ద ప్రమాణ స్వీకారం

>> ముఖ్యనేతలు ,వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కార్యక్రానికి వచ్చే అవకాశం ఉన్నందున గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. సభా వేదిక నిర్మాణం కోసం ఇప్పటికే అక్కడి 12లారీలతో సామాగ్రిని తీసుకుని వచ్చారు. అచ్చెన్ననాయుడు, టీడీపీ కార్యదర్శి తొండేపు దశరథ్ జనార్దన్ సభా స్థలాన్ని పరిశీలించారు.

# వల్లభనేని వంశీ ఇంటిపై దాడి

>> కున్న పోలీసులు అక్కడికి చేరుకుని యువకులను చెదరగొట్టారు.వంశీ ఇంటి మీదకు దాడికి వచ్చిన వారిలో యువతులు ఉండటం విశేషం, వంశీ ఇంటి వద్ద పోలీస్ పికెటింగ్‌తో పాటు ఇనుపకంచెను కూడా ఏర్పాటు చేసారు. పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినా కుడా వంశీ ఇంటి సెల్లార్‌లో ఉన్న కార్లను ధ్వంసం చేసారు. ఆ యువకులు పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఆ యువకుల నుంచి కర్రలు,రాడ్లను పోలీసులు లాక్కున్నారు.

అనంతరం అక్కడికి వచ్చిన డీసీపీలు అధిరాజ్ సింగ్ రాణా, చక్రవరిలు పరిస్థితిని అదు పులోకి తెచ్చారు.

# ప్రక్షాళనా..ప్రతీకారమా!

>> అయ్యింది. ఎవరిపై వేటు పడుతుందన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. వాస్త వానికి కొందరు సివిల్ సర్వీసు అధికారులు నిబంధనలు పక్కన పెట్టి వ్యవహరించారు. అలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా ఉంటాలంటే వారిపై చర్యలు అవసరమని నిజాయితీ కలిగిన కొందరు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. డిజిపిగా పని చేసిన రాజేంద్రనాథ్‌రెడ్డితోపాటు పిఎస్‌ఆర్ ఆంజనేయులు, సునీల్ రావు, సంజయ్, విజయారావు, విశాల్‌గున్నీ, పాలరాజు, కొల్లి రఘురామిరెడ్డి, జాషువా, వర్మ, రవి శంకర్‌రెడ్డి, విషాంత్‌రెడ్డి, క్రాంతిరాణా టాటా, పరమేశ్వర్‌రెడ్డిలతో పాటు మరికొందరు ఐఎఎస్. ఐపిఎస్ అధికారులు జగన్‌కు విధేయులుగా పనిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తెలుగు దేశం పార్టీ నేతలు ఈ అధికారుల పని తీరు పట్ల ముందు నుంచి ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా కొన్ని ఆధారాలతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు కూడా చేశారు. వాస్తవానికి కొందరు అధికారులు మితిమీరి వ్యవహరించిన దాఖలాలు ఉన్నాయి. నేరుగా చంద్రబాబు నాయుడు విషయంలోనే కొందరు అధికారులు కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించారు. నంద్యాలలో చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసే విషయంలో రఘురామిరెడ్డి వ్యవహరించిన తీరు పోలీసు శాఖలోనే చర్చనీయంగా మారింది. అంతేకాకుండా ఎన్నికల తరువాత కుటుంబసభ్యులతో విమానాశ్రయానికి వచ్చిన చంద్రబాబును అనుమతి ఇవ్వకూడదని లుక్ అవుట్ నోటీసును స్వయంగా రఘురామిరెడ్డి ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. విమానాశ్రయంలో తనను నిలిపివేయడాన్ని చంద్రబాబు తీవ్రంగా పరిగణించారు. వెంటనే డిజిపి ఫిర్యాదు చేయడంతో చంద్రబాబును విమానాశ్రయంలోకి అనుమతి ఇచ్చారు. రఘురామకృష్ణంరాజు వ్యవహారంలో కూడా పోలీసులు అతిగా వ్యవహరించి థర్డ్ డిగ్రీని ప్రయోగించారు. ఇలాంటి అధికారుల జాబితాను ఇప్పటికే తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధం చేసి చంద్రబాబునాయుడికి సమాచారాన్ని ఇచ్చారు. వీరందరినీ తొలగించి వారి స్థానాల్లో కొత్తవారిని నియమించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే సచివాలయంలో కీలకస్థానాల్లో ఉన్న పూనం మాలకొండయ్య, రేవు ముత్యాల రాజు, నారాయణ భరత్‌గుప్తా వంటి సీనియర్ ఐఎఎస్ అధికారులను విధుల నుంచి తప్పించి జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు వెలువడ్డాయి. 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేసేలోగా మరికొంత మందిని బదిలీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మంత్రివర్గ కూర్పు పూర్తి అయిన తరువాత పూర్తి స్థాయి ప్రక్షాళన ఉంటుందని ప్రచారం జరుగుతోంది. వివిధ విభాగాల్లో పని చేస్తున్న కొందరు అధికారులు సెలవులపై వెళ్లడానికి, బదిలీల కోసం చేసిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచారు, మరికొందరు కేంద్ర సర్వీసులకు వెళ్లడానికి సిద్ధపడుతున్నారు. ఏ ఒక్కరికి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని మౌఖికంగా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా కీలకమైన ప్రభుత్వ శాఖల్లో ఫైళ్లు తారుమారు కాకుండా చర్యలు తీసుకున్నారు. కంప్యూటర్లలో పాస్‌వర్డ్‌లను మార్చివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఫైళ్లను భద్రపరిచే బాధ్యతను పోలీసు అధికారులకు అప్పగించారు. ఇప్పటికే నలుగురు ఎస్పీలు, పది మంది డిఎస్పీలు వివిధ విభాగాల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఆయా శాఖల్లో జరిగిన లావాదేవీలపై, ఫైళ్ల కదలికలపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డికి వీరవిధేయులుగా పనిచేసిన ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టేది లేదని ఇప్పటికే పలువురు నేతలు మీడియా సమావేశాల్లో స్పష్టం చేస్తున్నారు. కొడాలి నాని, వల్లభనేని వంశీ వంటి నేతల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయి. పలువురు విపక్ష నేతలపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కొడాలి నాని, అనిల్‌కుమార్ యాదవ్, అంబటి రాంబాబు, పేర్నినాని, రోజా వంటి నేతలు అసభ్య పదజాలంతో వ్యాఖ్యానాలు చేశారు. వీరిపై ప్రత్యేక దృష్టిసారించి ప్రతీకారం తీర్చుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ చర్య తీసుకుంటారోనని అటు అధికారుల్లో, ఇటు విపక్ష నేతలలో గుబులు పెరిగిపోతూ ఉంది. చంద్రబాబు తాను చెప్పినట్లు తన మార్కు మార్చుకుంటే వీరికి శంకరగిరి మాన్యాలు తప్పవని పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.విదియ మ.3.56,
ఆరుద్ర రా.7.41,
వర్జ్యం ఉ.8.01-9.39
దు.ఉ.5.41-7.22,
శుభ సమయం : ఉ.7.30-8.10,
సా.5.35-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృషభం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ప్రయాణాలలో లాభాలు, పొందుతారు.

**మిథునం:** కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు తీసుకుంటారు.

**కర్కాటకం :** కుటుంబ వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. సంఘంలో ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**సింహం:** ఋణవత్తిడుల నుండి బయటపడతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు కొంత తొలగుతాయి.

**తుల :** ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** విందు, వినోదాలు శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**కుంభం:** వివాహ, ఉద్యోగ యత్నాలకు అనుకూలిస్తాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వాహన సౌఖ్యం. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:07/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 104668
2nd Prize Rs.7000/- 29706
3rd Prize Rs.3500/-
12849 18153 30930 40291 62020
70218 71943 73641 75126 84755
4th Prize Rs.200/-
1605 2482 3894 4071 4078 4903 5608
8225 8402 9184
5th Prize Rs.100/-
0478 0651 1615 1868 2321 3956 3957
7877 8365 9197
6th Prize Rs.50/-
0248 2005 3869 4873 6424 7637 8716
0430 2210 3954 4882 6635 7648 9028
0511 2238 4056 5026 6762 7792 9114
0531 2303 4258 5147 6880 7796 9147
0600 2459 4311 5353 6904 7874 9208
0790 2568 4354 5415 6906 7941 9481
0833 2624 4433 5426 6935 8000 9652
0860 2692 4468 5529 6999 8047 9826
1154 2769 4489 5695 7280 8056 9861
1218 3113 4498 5766 7427 8089 9988
1299 3326 4586 5872 7435 8119
1571 3553 4600 5876 7489 8405
1945 3566 4653 5906 7542 8429
1946 3695 4761 5966 7544 8521
1963 3789 4823 6141 7618 8711

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 239689
2nd Prize Rs.7000/- 71975
3rd Prize Rs.3500/-
07055 11218 20118 20637 21820
22010 53482 56036 82541 86173
4th Prize Rs.200/-
1423 2324 2573 3141 3211 4414 4633
7064 8241 8376
5th Prize Rs.100/-
0442 1082 1535 2116 2459 4621 5767
8225 8321 9138
6th Prize Rs.50/-
0001 1548 2897 3742 5313 7407 9190
0011 1641 3070 3760 5390 7514 9196
0032 1725 3087 3860 5420 7690 9398
0088 1780 3116 3980 5450 7839 9455
0206 1925 3201 3990 5517 7844 9554
0449 2089 3253 4056 5699 7882 9565
0528 2096 3282 4465 6559 8029 9812
0582 2187 3355 4723 6627 8036 9836
0642 2188 3488 4797 6658 8113 9952
0674 2354 3541 4897 6695 8182 9976
0716 2417 3582 5029 6747 8253
0876 2440 3623 5174 7122 8583
1298 2525 3630 5199 7216 8645
1403 2677 3681 5234 7241 8648
1433 2797 3713 5240 7264 9078

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:07/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 127861
2nd Prize Rs.7000/- 38130
3rd Prize Rs.3500/-
03609 10103 13535 18882 22213
29321 45237 67623 70867 92722
4th Prize Rs.200/-
1338 1896 4643 6336 7637 7989 8173
8443 9550 9663
5th Prize Rs.100/-
0454 1658 2104 3636 4870 5794 6493
8675 8852 9125
6th Prize Rs.50/-
0068 1594 2735 4791 6356 7901 8881
0090 1675 2739 4811 6383 7905 8913
0161 1716 2760 4847 6390 8022 9072
0394 1882 2855 4915 6761 8039 9114
0467 1910 3117 5215 6904 8174 9413
0599 2015 3222 5326 7135 8204 9430
0610 2024 3268 5400 7201 8260 9499
0634 2036 3413 5403 7337 8263 9536
0635 2196 3750 5449 7454 8308 9649
0860 2285 4129 5611 7522 8381 9653
1032 2321 4180 5645 7531 8687
1202 2426 4268 5718 7534 8697
1455 2535 4308 5892 7659 8772
1495 2608 4637 6014 7823 8800
1512 2692 4699 6019 7834 8826

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 743346
2nd Prize Rs.7000/- 73726
3rd Prize Rs.3500/-
30271 35769 66212 67839 71697
74291 75201 78415 92542 97057
4th Prize Rs.200/-
0294 0684 1147 1540 3782 4028 7651
8838 9070 9966
5th Prize Rs.100/-
0956 2100 2853 5372 6077 6452 6949
7304 7936 9220
6th Prize Rs.50/-
0012 1366 3803 5038 6337 8148 9414
0133 1456 3810 5075 6526 8210 9481
0192 1773 3856 5221 6568 8296 9523
0236 2021 4005 5254 6637 8305 9569
0240 2026 4042 5330 6657 8357 9620
0260 2050 4261 5427 6732 8487 9682
0518 2309 4264 5561 7299 8488 9720
0622 2728 4689 5620 7303 8540 9755
0689 2811 4721 5800 7545 8575 9791
0693 2859 4723 5999 7565 8597 9884
0698 3143 4751 6070 7663 8609
0725 3151 4799 6163 7961 8625
0926 3401 4835 6238 8079 9181
1176 3467 4928 6255 8130 9345
1209 3795 4997 6269 8144 9375

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:07/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 441753
2nd Prize Rs.7000/- 04308
3rd Prize Rs.3500/-
06883 12814 13400 14065 42760
50648 62410 70412 70760 72762
4th Prize Rs.200/-
0252 2547 3315 3360 4006 7256 7717
7814 8363 9109
5th Prize Rs.100/-
2895 3643 4116 5595 6446 7152 7429
8814 9815 9885
6th Prize Rs.50/-
0156 1141 2753 4180 5703 7071 8749
0199 1301 2786 4237 5802 7222 8888
0235 1336 2810 4354 6063 7293 8921
0254 1375 2811 4480 6201 7477 9018
0416 1425 3028 4504 6205 7695 9168
0442 1437 3077 4508 6355 7696 9306
0542 1716 3247 4593 6400 7773 9314
0553 1896 3356 4742 6643 7923 9518
0561 1906 3374 5191 6683 7938 9662
0724 2074 3701 5228 6766 7980 9710
0725 2169 3703 5284 6773 7981
0857 2328 3807 5386 6805 8035
0910 2477 4064 5522 6889 8304
0960 2705 4075 5527 6896 8362
1112 2739 4164 5624 6934 8639

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 292554
2nd Prize Rs.7000/- 11954
3rd Prize Rs.3500/-
05147 10064 16302 19670 39603
63841 71802 72626 83832 91078
4th Prize Rs.200/-
0242 1853 4430 4894 5968 7215 7479
7857 8418 9033
5th Prize Rs.100/-
0657 0786 1098 3146 3669 6481 6492
6781 7969 8623
6th Prize Rs.50/-
0528 2000 3177 5426 6432 8050 9135
1056 2031 3711 5474 6561 8090 9210
1096 2113 3829 5576 6625 8210 9273
1227 2138 4027 5717 6733 8246 9371
1322 2182 4182 5827 7057 8304 9484
1477 2244 4196 5839 7134 8382 9587
1490 2301 4201 5953 7175 8440 9600
1512 2314 4559 6024 7209 8451 9854
1532 2418 4605 6078 7542 8544 9900
1593 2563 4612 6115 7561 8556 9946
1703 2573 4969 6196 7649 8842
1781 2642 5128 6274 7690 8962
1804 2827 5282 6350 7703 8983
1871 2933 5379 6356 7958 8992
1888 3171 5393 6415 8025 9123

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:07/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 922518
2nd Prize Rs.7000/- 94327
3rd Prize Rs.3500/-
27081 36296 40901 43373 54822
75570 76002 84313 96790 97168
4th Prize Rs.200/-
0232 3316 3404 4314 5883 6078 6097
7288 8119 9062
5th Prize Rs.100/-
0505 0514 3002 5145 5815 7629 7906
8252 8580 9455
6th Prize Rs.50/-
0067 2453 4261 5301 6788 8186 9252
0071 2454 4291 5340 6837 8335 9346
0157 2944 4318 5413 6849 8337 9572
0544 3007 4359 5517 7131 8421 9699
0830 3098 4363 5672 7427 8452 9772
0911 3232 4500 5759 7523 8683 9830
0939 3241 4703 5792 7536 8771 9840
0965 3291 4788 5821 7540 8801 9917
1285 3395 4828 5993 7564 8885 9946
1453 3590 4951 6082 7618 8917 9999
1547 3868 5007 6160 7825 9018
1773 3885 5066 6257 7829 9039
1795 4066 5116 6272 7894 9107
2151 4178 5193 6496 8017 9113
2342 4195 5266 6706 8033 9140

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 187459
2nd Prize Rs.7000/- 46639
3rd Prize Rs.3500/-
05240 13572 24971 27639 59297
66217 75532 91324 97234 97778
4th Prize Rs.200/-
1819 2115 2172 2950 3511 3869 5206
6472 7758 8030
5th Prize Rs.100/-
0637 1853 2057 5929 6065 7171 8139
8271 8394 8836
6th Prize Rs.50/-
0247 1290 2605 4592 5530 7089 9118
0323 1527 2684 4776 5575 7249 9135
0477 1535 2796 4811 5683 7371 9240
0555 1565 2870 4832 5749 7385 9288
0584 1883 3020 4848 5894 7573 9328
0594 1959 3093 4870 5978 7662 9418
0662 1966 3096 4873 6353 7812 9628
0801 2004 3252 4879 6466 7913 9683
0889 2192 3272 5103 6653 8111 9882
0920 2308 3344 5145 6689 8306 9933
0934 2434 3755 5317 6701 8337
1017 2456 3841 5409 6712 8525
1170 2461 4220 5412 7064 8615
1192 2532 4331 5474 7075 8849
1241 2582 4476 5490 7076 8993

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:07/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 752516
2nd Prize Rs.7000/- 66982
3rd Prize Rs.3500/-
07797 19776 20613 32579 44614
61929 62463 86661 88202 98076
4th Prize Rs.200/-
0296 0582 2498 3910 5028 5035 6067
8966 9218 9989
5th Prize Rs.100/-
0491 1306 1952 3723 5074 5467 6113
6811 8593 8728
6th Prize Rs.50/-
0042 1968 3402 5557 6749 8036 9207
0307 2144 3676 5609 6799 8137 9252
0347 2229 3718 5710 6959 8176 9328
0449 2279 3781 5763 6969 8244 9549
0539 2375 4331 5912 6981 8342 9640
0545 2406 4345 5982 7311 8486 9702
0616 2481 4518 6014 7316 8628 9817
0630 2494 4634 6161 7453 8698 9926
1108 2503 4694 6175 7528 8713 9933
1147 2527 4750 6210 7569 8752 9988
1221 2712 5145 6300 7608 8757
1225 2853 5212 6491 7629 8818
1357 2952 5275 6504 7862 8850
1365 3149 5279 6545 7880 8921
1666 3225 5510 6647 7953 9006

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 165946
2nd Prize Rs.7000/- 34761
3rd Prize Rs.3500/-
02524 06758 19210 22555 27745
31404 33227 58408 59191 76404
4th Prize Rs.200/-
1301 1947 3457 3988 4574 5259 5415
5746 8540 9624
5th Prize Rs.100/-
0886 2371 3610 5378 5634 6270 6815
8661 8728 9842
6th Prize Rs.50/-
0050 2513 4067 5623 7232 7829 9161
0381 2851 4213 5715 7255 7988 9269
0548 2987 4235 5849 7264 8098 9301
0852 3093 4375 5882 7330 8278 9342
0887 3137 4416 6126 7370 8314 9455
1053 3258 4428 6249 7393 8438 9474
1472 3270 4453 6366 7427 8531 9634
1725 3391 4467 6605 7536 8681 9662
1737 3400 4481 6658 7555 8682 9668
1825 3408 5014 6713 7567 8819 9860
1914 3524 5023 7001 7600 8820
2093 3537 5155 7017 7602 8828
2160 3647 5198 7111 7688 8930
2396 3746 5269 7123 7705 9027
2444 3901 5557 7187 7779 9038

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:07/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 971214
2nd Prize Rs.7000/- 93875
3rd Prize Rs.3500/-
14770 25348 25790 47277 58307
58533 69208 69453 71761 82907
4th Prize Rs.200/-
0377 1564 3903 4123 4698 6463 6851
7093 9160 9245
5th Prize Rs.100/-
0598 1120 4346 4818 5735 6642 6645
8346 9799 9843
6th Prize Rs.50/-
0001 1092 2640 4228 5904 7226 8892
0113 1238 2775 4243 5995 7606 8930
0190 1300 2807 4440 6017 7665 9272
0251 1322 3066 4545 6048 7734 9281
0393 1339 3186 4666 6049 7750 9324
0419 1625 3198 4715 6077 7831 9428
0582 1652 3231 4758 6220 8086 9431
0861 1684 3286 4915 6315 8208 9728
0880 1734 3718 4966 6490 8259 9729
0983 1911 3758 5133 6528 8260 9812
1002 2011 3777 5215 6920 8290
1003 2151 3900 5245 6943 8567
1006 2163 3959 5419 6988 8647
1047 2316 4088 5520 7004 8652
1090 2482 4128 5562 7009 8739

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 681866
2nd Prize Rs.7000/- 46854
3rd Prize Rs.3500/-
13737 24729 35959 46142 57918
68494 79150 81232 92203 92655
4th Prize Rs.200/-
0701 1702 1722 1854 2091 3222 3402
5585 7881 9440
5th Prize Rs.100/-
0138 0176 1526 2141 3428 5688 6530
7033 7144 8795
6th Prize Rs.50/-
0040 1769 3345 4542 5791 7283 9251
0086 1816 3417 4602 5800 7355 9328
0169 1909 3487 4606 5892 7439 9435
0209 1968 3603 4861 6105 7576 9457
0456 2031 3637 4967 6229 7752 9468
0504 2058 3777 5047 6505 7753 9551
0615 2065 3789 5107 6507 7806 9574
0726 2254 3827 5118 6626 7980 9884
0785 2289 3879 5166 6751 8091 9923
0944 2641 3964 5267 6911 8140 9951
0993 2663 4093 5304 6931 8188
1332 2910 4313 5398 6987 8280
1359 3082 4357 5432 7021 8329
1450 3256 4462 5556 7146 8651
1453 3319 4474 5741 7150 9133

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 129 పేజీలు: 10+4 వెల: 6.50



కాపు జెంసి నేతల ఆత్మీయ సమ్మేళనం 3లో

రెబల్ అభ్యర్థి మద్దతుతో 100కు చేరిన కాంగ్రెస్ సీట్లు 9లో


# నరేంద్ర మోడీ దూరదృష్టితో భారత్ నం-1



## ఎన్డీఏ ఎంపీల సమావేశంలో ప్రధాని మోడీకి చంద్రబాబు ప్రశంసలు

### మోడీ నేతృత్వంలో అగ్రదేశాల సరసన నిలిచామని కితాబు

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ దూరదృష్టితో చేపట్టే కార్యచరణ అత్యంత శక్తివంతంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నారా స్పష్టం చేసారు. రాష్ట్రంలో టీడీపీ,జనసేన,బిజెపి ఘన విజయం సాధించడానికి ప్రధాని నరేంద్రమోడీ సహకారమే కీలకమన్నారు.ఆయనకు దేశవ్యాప్తంగా ప్రతిష్ట,గుర్తింపు ఉన్నాయన్నారు.ఢిల్లీలోని పాత పార్లమెంటు భవనంలో శుక్రవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటు సభ్యుల సమావేశంలో చంద్రబాబు ఉద్వేగంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు అత్యంత గుర్తించదగిన స్ధాయిలో ఉండాలనే లక్ష్యం మోడీదన్నారు.ఇప్పటికే ఆయన నేతృత్వంలో భారత్ అగ్రరాజ్యాల సరసన నిలించిందన్నారు.దేశం ప్రపంచమంతా వెలుగొందుతున్న తరుణంలో మూడో సారి ప్రధానిగా మోడీ రావడం ప్రశంసనీయమన్నారు.సరైన సమయంలో సరైన నాయకత్వం భారత్‌కు అందివచ్చిందన్నారు. ఎన్నికల ప్రచారం నుంచి చివరి వరకు మోడీ కష్టపడ్డారన్నారు.ఏపీలోను మూడు బహిరంగ సభలు, ర్యాలీల్లో పాలొన్నారన్నారు.ఆయన ప్రసంగాలు తెలుగు ప్రజలను చైతన్యవంతం చేసాయన్నారు.వాస్తవాలు ప్రజలకు మోడీ వివరించారన్నారు.రాష్ట్రంలో సంక్షేమం పేరిట జరుగుతున్న మోసాలను మోడీ ప్రలందరికి అవగతం చేసారన్నారు. రాష్ట్రంలో మోడీ సహకారంతో 90శాతం స్థానాలు గెలిచామ >>2

## పవన్ కల్యాణ్ అంటే పవనం కాదు.. తుఫాన్

### - నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 7:** జనసేనాని అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. పవన్‌కల్యాణ్ అంటే పవనం కాదు. ఓ తుఫాన్ అని ఆకాశానికిఎత్తారు. ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లోజరిగిన ఎన్డీయే పక్షాల సమావేశంలో మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ఏపి అసెంబ్లీ >>2



శుక్రవారం ఎన్డీఏ పార్లమెంటరీ పక్ష నేతగా ఎన్నికైన మోడీకి స్వీటు తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## మోడీ వెంటే కలిసి నడుస్తాం..

### -బీహార్ సిఎం నితీశ్

**న్యూఢిల్లీ, జూన్ 7:** ఎన్డీయే పక్షనేతగా ప్రధాని మోడీ పేరును రాజ్‌నాథ్‌సింగ్ ప్రతిపాదించగా బీహార్‌సిఎం నితీశ్‌కుమార్, మిగతా ఎన్డీఏ పక్ష సభ్యులు మోడీని బలపరిచారు. ఈ సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ ఏ సందర్భంలోనైనా మేం మీతోనే ఉంటాం. ఇండియా కూటమి నేతలు ఈసారి పొరపాటున గెలిచారు. దేశం కోసం వారేమైనా చేశారా? వారంతా వచ్చే >>2

# ఎన్డీయె నేతగా మోడీ ఏకగ్రీవం

### రాష్ట్రపతికి మద్దతు లేఖలు అందించిన వివిధ పార్టీల నేతలు

### ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మోడీకి ముర్ము ఆహ్వానం

### 9 సాయంత్రం 6 గంటలకు ప్రమాణ స్వీకారం

### పాత పార్లమెంటు భవనంలో జరిగిన సమావేశానికి హాజరైన చంద్రబాబు, పవన్ సహా ఎన్డీయె పక్ష నేతలు

**న్యూఢిల్లీ, జూన్ 7:** ఎన్డీయే కూటమి అభ్యర్థిగా మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీప్రమాణ స్వీకారంచేయనున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఆయన ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇందులోభాగంగానే శుక్రవారం ఎన్డీయే పార్లమెంటరీసమావేశం తర్వాత నేరుగా రాష్ట్రపతి భవన్‌కువెళ్లి ద్రౌపది ముర్మును కలిసారు. ఎన్డీయే పక్షాలు తనను ఏకగ్రీవంగా పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకున్న తీర్మానాన్ని అందచేసారు. ఎన్డీయే పక్షాల మద్దతు లేఖలను >>2



రాష్ట్రపతి ఇచ్చిన పత్రాన్ని చూపుతున్న మోడీ

# కేబినెట్‌లోకి ఎవరెవరు?

**అచ్చెన్నాయుడు, బెందాళం అశోక్, కొండ్రు మురళి, కిమిడి కళావెంకట్రావు, గుమ్మడి సంధ్యారాణి ప్రభృతులకు లభించే అవకాశం**

**మంగళగిరి నుంచి ఎన్నికైన లోకేష్ చేరికపై ఇంకా లభించని స్పష్టత**

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టీడీపీ. జెఎస్పీ,బిజెపి కూటమి సార్వత్రిక ఎన్నికల్లో నెగ్గి రాష్ట్రాధికార పగ్గాలను అందుకోనున్నాయి.కూటమి నేత చంద్రబాబు ఈ నెల 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీతో సహా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానాలు అందాయి. ఈ పరిణామాల నడుమ కొత్త మంత్రివర్గంపై అనేక ఊహగానాలు విన్పిస్తున్నాయి, చంద్రబాబు తన కొత్త కేబినెట్‌లో టీడీపీతో పాటూ జనసేన, బీజేపీలు అవకాశం కల్పిస్తారంటున్నారు.దీంతో ఈ మంత్రివర్గంలో ఎవ్వరికి చోటు దక్కుతుందనే చర్చ జరుగుతుంది.ప్రస్తుత పరిస్థితులను బట్టి సామాజిక వర్గ సమీకరణను దృష్టిలో ఉంచుకుని బాబు మంత్రివర్గం కూర్పుచేస్తారంటున్నారు.ఒక విధంగా చంద్రబాబు సీనియర్లతో పాటుగా మహిళలు, యువతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యాలయ వర్గాల సమాచారం .ఇప్పటికి కొందరికి మంత్రివర్గంలో స్దానం కల్పించే దిశలో ఆలోచన జరుగుతుంది.కచ్చితంగా వీరికే మంత్రి పదవి దక్కుతుందని చెప్పలేమని పార్టీ వర్గాల సమాచారం. జిల్లాలవారీగా మంత్రివర్గంలో అవకాశం దక్కే నేతలు ఎవరు అనేది అంశానికి సంబంధించి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా విషయానికి వస్తే అచ్చెన్నాయుడు (టెక్కలి), బెందాళం అశోక్ (ఇచ్ఛాపురం),కొండ్రు మురళి (రాజాం) పేర్లు వినిపిస్తున్నాయి. విజయనగరం జిల్లాలో కిమిడి కళా వెంకట్రావు (చీపురుపల్లి), బేబీ నాయన (బొబ్బిలి),గుమ్మడి సంధ్యారాణి(సాలూరు) ల పేర్లు తెరపైకి వచ్చాయి. విశాఖపట్నం జిల్లాలో బండారు సత్యనారాయణమూర్తి (మాడుగల), గంటా శ్రీనివాసరావు (భీమిలి), వెలగపూడి రామకృష్ణబాబు (విశాఖపట్నం తూర్పు), అయ్యన్న పాత్రుడు(నర్సీపట్నం), పల్లా శ్రీనివాసరావు (గాజువాక), వంగలపూడి అనిత (పాయకరావుపేట)లు రేసులో ఉన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి యనమల రామకృష్ణుడు (ఎమ్మెల్సీ), నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం), జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట), బుచ్చయ్య చేదరి (రాజమండ్రి రూరల్) పేర్లు వినిపిస్తున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా విషయానికే వస్తే పితాని సత్యనారాయణ (ఆచంట), నిమ్మల రామానాయుడు (పాలకొల్లు), రఘురామ కృష్ణరాజు (ఉండి) పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. కృష్ణాజిల్లా నుంచి పార్థసారథి (నూజివీడు), గద్దె రామ్మోహన్ (విజయవాడ తూర్పు ), కొల్లు రవీంద్ర (మచిలీపట్నం), బోండా ఉమ (విజయవాడ సెంట్రల్), శ్రీరాం తాతయ్య. (జగ్గయ్యపేట)లు రేసులో ఉన్నారు. గుంటూరు జిల్లా నుంచి కన్నా లక్ష్మీనారాయణ (సత్తెనపల్లి), నక్కా ఆనందబాబు (వేమూరు), తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ)ల పేర్లు కూడా పరిశీలనలో ఉండొచ్చు. మంగళగిరి నుంచి గెలిచిన నారా లోకేష్ మంత్రివర్గంలో చేరడంపై స్పష్టత లేదు,ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం ఉందంటున్నారు.




## కొత్త సిఎస్‌గా నీరబ్ కుమార్ బాధ్యతల స్వీకారం

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు.సీనియర్ ఐఏఎస్ అధికారి నీరభ్ కుమార్ ప్రసాద్. ఈ సందర్భంగా కొత్త సీఎస్‌ను ఆశీర్వదించారు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం వేదపండితులు. కొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వివిధశాఖల అధికారులు ఈ సందర్భంగా సీఎస్ నీరభ్ కుమార్ >>2

# ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు

## బహిరంగసభ వద్ద భారీ భద్రత

**అమరావతి, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12న ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరువుతున్నందున బహిరంగ సభ కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నిరభ్‌కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి తాడేపల్లిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో సిఎంప్రమాణ స్వీకారం ఏర్పాట్లపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, డిజిపి హరీష్‌కుమార్ గుప్తాతో కలిసి ప్రాథమిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ నిరభ్‌కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ, బహిరంగ సభ కార్యక్రమం ఏర్పాట్లకు సంబంధించి తాడేపల్లిలోని ఎయిమ్స్‌కు వెనుకవైపు ఉన్న స్థలాన్ని, కేసరపల్లి ఐటి పార్క్‌వద్ద స్థలాన్ని (గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద) పరిశీలించటం జరిగిందని తెలుపుతూ, వీటిలో ఒక స్థలాన్ని బహిరంగ సభ ఏర్పాట్లకు పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభ ఏర్పాట్లకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై అధికారులు వెంటనే సమాయత్తం కావాలని తెలిపారు. వర్ష సూచనను దృష్టిలో పెట్టుకుని సభావేదిక రెయిన్ ప్రూఫ్‌తో ఏర్పాటు చేయాలని అన్నారు. వాహనాల పార్కింగ్, బ్యారికేడ్‌లు పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. మంచినీరు, శానిటేషన్, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగిసేవరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కార్యక్రమం విజయవంతానికి డ్యూటీలు కేటాయించిన అధికారు >>2



## వల్లభనేని వంశీ ఇంటిపై దాడి

### ఉద్రిక్తత,పోలీసు పికెటింగ్

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని వైకాంగ్రెస్‌నేత.మాజీ ఎంఎల్‌ఏ వల్లభనేని వంశీ ఇంటి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.నాలుగు కార్లలో వంశీ ఇంటి వద్దకు వచ్చిన కొంతమంది యువకులు, ఆయన ఇంటిపై దాడికి ప్రయత్నించారు. వంశీ ఇంట్లోనే ఉన్నాడన్న సమాచారంతో గేట్లు పగులగొట్టే ప్రయత్నం చేసారు. కర్రలు,రాళ్ళతో దాడికి దిగబోయారు. వంశీని,అతని కుటుంబ సభ్యులను పరుష పదజాలంతో దూషించారు.భారీగా యువకులు చేరుకోవడంతో స్ధానికంగా ఉద్రిక్తత నెలకొంది. ఈ సమాచారమందు >>2

## ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాం



### వెంకన్న ఆశీస్సులందుకున్నా, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకెమీనా

**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు సజావుగా నిర్వహించామని, ఓట్ల లెక్కింపు కూడా ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్‌మీనా తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిందన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలు పూర్తిచేశామని చెప్పారు. ఎన్నికలు సాఫీగా పూర్తికావడంతో వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకునేందుకు తిరుమలకు వచ్చి శుక్రవారం వేకువజామున స్వామివారి అభిషేకసేవలో కుటుంబసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైకుంతమ్ 1 క్యూకాంప్లెక్స్ నుండి ఆలయంలోనికి చేరుకున్న మీనా కుటుంబం తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి అభిషేక సేవలో పాల్గొన్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముగ్గురు ఐఎఎస్‌ల బదలీ

### భరత్ గుప్తా, ముత్యాలరాజు, పూనం మాలకొండయ్యను బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంవో) పనిచేస్తున్న ముగ్గురు కీలక ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు.వారి ముగ్గురిని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్వర్వులు జారీ చేసారు.సీఎంవోలో పని చేసే పూనం మాలకొండయ్య, నారాయణ్ భరత్ గుప్తా, రేవు ముత్యాలరాజులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బదిలీ చేస్తూ వీరు ముగ్గురిని వెంటనే సాధారణ పరిపాలనా విభాగానికి(జీఏడీ) రిపోర్టు చేయాలని ఆదేశించారు. బదిలీ అయిన ముగ్గురు ఐఏఎస్‌లు అపధర్మ సీఎం జగన్‌కు సన్నిహితంగా



ఉన్నారని టీడీపీ, దాని మిత్రపక్షాలు ఆరోపించాయి.ఒక్కరు,ఇద్దరుపై టీడీపీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఎన్నికల విధుల దూరంగా ఉండే అధికారులైనందున ఇసి వీరిపై స్పందించలేదంటారు. ఈ క్రమంలో రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ పార్టీ పరాజయం పాలైంది.ఆయన తన పదవికి రాజీనామా చేసి అపధర్మముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.ఈపరిణామల నడుమ పూనంమాలకొండయ్య,నారాయణ్ భరత్ >>2

## గన్నవరం వద్ద ప్రమాణ స్వీకారం

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఈ నెల 12వ తేది ఉదయం 11.27 నిమి షాలకు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు టీడీపీ రాష్ట్రఅధ్యక్షుడు కింజరపు అచ్చెన్న నాయుడు శుక్రవారం సాయంత్రం తెలిపారు. ప్రధానినరేంద్రమోడీ, ఎన్డీయేకూటమి >>2

# ప్రక్షాళనా..ప్రతీకారమా!

**మురళీధర్ శ్రీవాస్తవ/ అమరావతి**

**పాలనా యంత్రాంగంలో భారీ మార్పులకు శ్రీకారం**

**జగన్ అనుకూలురపై చర్యలకు సిద్ధం**

**పలువురు సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్‌లకు స్థానచలనం**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుక్షణం నుంచి పరిపాలనలో మార్పులు తీసుకురావడానికి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని సెలవుపై పంపించి నీరబ్‌కుమార్‌ను ఆయన స్థానంలో నియమించారు. సచివాలయంలో కీలకంగా వ్యవహరిస్తున్న సీనియర్ ఐఎఎస్‌లకు స్థానచలనం కలిగించారు. అదేవిధంగా పలు విభాగాల అధిపతులపై చర్యలకు కూడా రంగం సిద్ధం చేస్తున్నారు. పార్టీ ఘనవిజయం సాధించిన తరువాత చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తనలో మారిన చంద్రబాబును చూస్తారు అని ఆయన పరోక్షంగా హెచ్చరిక సందేశాన్ని ఇచ్చారు. బ్యూరోక్రాట్ పాలన ఉండదని, రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ఇందులో భాగంగానే తనను కలవడానికి వచ్చిన సిఐడి చీఫ్ సంజయ్, విజిలెన్స్ డిజీ కొల్లి రఘురామిరెడ్డి, గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌లకు తనను కలిసే అవకాశం ఇవ్వలేదు. సాధారణంగా ప్రభుత్వం మారినప్పుడు వివిధ విభాగాల అధిపతులు కాబోయే ముఖ్యమంత్రిని గౌరవంగా కలవడం ఆనవాయితీ. అయితే ఈ ఆనవాయితీని చంద్రబాబు ఆయన రాజకీయ జీవితంలో తొలిసారి పక్కన పెట్టారు. విజయం సాధించిన తరువాత చెప్పిన రాజకీయ పాలనకు ఈ ఘటన అద్దం పట్టింది. దీనితో ప్రక్షాళనలో ఎక్కువ శాతం ప్రతీకారం ఉంటుందని భావిస్తున్నారు. ఇదే గతంలో చంద్రబాబునాయుడు అయితే అందరినీ మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం కల్పించి ఆ తరువాత వారిపై చర్య తీసుకునే వారు. ఈ ఘటనతో సివిల్ సర్వీస్ అధికారుల్లో చర్చ ప్రారంభం >>2

## పిన్నెల్లికి హైకోర్టులో ఊరట

## మధ్యంతర బెయిల్ పొడిగిస్తూ ఆదేశాలు

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. మధ్యంతర ముందస్తు బెయిల్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈవీఎం ధ్వంసం సహా మరో మూడు కేసులు పిన్నెల్లిపై పల్నాడు పోలీసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసుల్లో గతంలో ఇచ్చిన మధ్యంతర ముందస్తు బెయిల్‌ను పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. వచ్చే గురువారం వరకు మధ్యంతర బెయిల్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈవీఎం ధ్వంసం కేసులో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ముందస్తు మధ్యంతర బెయిల్‌పై విచారణ జరిపింది. వచ్చే గురువారం వరకు >>2

వార్త

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.

-సర్‌జె రొనాల్డ్స్

# విద్యావ్యాపారం!

నాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. విద్యనేకాదు విద్యార్థులతో సహా ఏకంగావిద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు,తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నది. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. రోజురోజుకు ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం విస్తరించి వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయనాయకులు నేరుగా భాగస్వాములవుతున్నారు. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు సేవలు అందించేవి.నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు.అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వరంగంలో కూడా అంతోఇంతో పటిష్టంగా నడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అసమర్థత, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించి రాజకీయ జోక్యంతో విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లో దొరుకుతుందనే నమ్మకంతో ఆవైపే మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేనివారు మరోదారి లేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. కనీస మౌలిక వసతులు లేవు. కేంద్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పద్నాలుగు లక్షల ఎనభైతొమ్మిదివేల పాఠశాలల్లో ఇరవైఆరున్నర కోట్ల మంది చదువుకుంటున్నారు. అధికశాతం పాఠశాలలు రకరకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. పన్నెండువేలకుపైగా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని అధికారికంగానే కేంద్రప్రభుత్వం ఆ మధ్యరాజ్యసభలో వెల్లడించింది. ఐదులక్షలకుపైగా పాఠశాలల్లో మంచినీటి వసతి సైతం కరవైంది. విద్యాహక్కు ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వపాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించామని చెబుతున్నా అవి వినియోగంలో లేవని భారత్ కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ (కాగ్)నివేదిక స్పష్టంచేసింది.ఇలాంటి కారణాలతో ఎందరో ముఖ్యంగా బాలికలు చదువుకు మధ్యలోనే మంగళం పాడుతున్నారని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇక దీనినిఆసరాగా చేసుకొని ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరించిపోతున్నది.ఫీజుల వసూళ్లకు అదుపేలేకుండాపోతున్నది. ప్రస్తుతం ఇంటర్మీడియేట్ రెండేళ్లకు ఐదు నుంచి ఇరవై లక్షల వరకు వసూలు చేస్తున్నారంటే పరిస్థితి ఏస్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు.ఇక ఎల్‌కెజి నుండి రకరకాల పేర్లతో లక్షలాది రూపాయలు వసూలుచేస్తున్నారు. అయినా ఈదుర్మార్గపు వ్యాపారానికి అడ్డు కట్టవేయలేకపోతున్నారు. ప్రభుత్వాలు ఏమిచేయడంలేదని చెప్పడంలేదు. ప్రభుత్వ పథకాలు ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే కారణమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా యేటా వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు.అన్నిపాఠశాలల్లో కలిపి ఒకటో తరగతిలో దాదాపు నలభై లక్షల మందికిపైగా చేరుతున్నారు. వీరిలో యాభై శాతం కూడా ఇంటర్మీడియేట్ దాటి డిగ్రీస్థాయికి చేరుకోలేకపోతున్నారు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్యాస్థాయిలోనే చదువుకు స్వస్తిచెప్పిన లక్షలాది మంది బాలబాలికలున్నారు. దీనికితోడు మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సంతో బడిబాటవదిలిపెట్టినవారు దేశవ్యాప్తంగా లక్షల్లోనేఉన్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీపాఠశాలల్లో చేర్చేందుకు ఎన్ని ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు రావడంలేదు.మౌలిక వసతుల విషయంలోనేకాదు విద్యాబోధనకు అవసరమైన అర్హతకలిగిన ఉపాధ్యాయులు లేరనేచెప్పొచ్చు.తెలంగాణ రాష్ట్రం వరకు పరిశీలించినా పదివేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు ఖాళీగా ఉన్నట్లుఅంచనా. ఈ ఖాళీని దృష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా బోధనా సిబ్బందిని నియమించినా లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. ఏడున్నర దశాబ్దాలు గడిచిపోయినా అందరికి విద్య అందించాలనే లక్ష్యం కనుచూపుమేరలో సాధించే అవకాశాలు కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు. మానవ జాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం.ఆరేళ్లనుంచి పద్నాలుగేళ్ల బాలబాలికలందరికి ఉచితవిద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తిచేయాలని స్వాతంత్య్రం రాగానే పెద్దలు సంకల్పించారు.ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. కానీ ఆశించిన ఫలితాలు చేకూరలేదు.ఇప్పటికైనా పాలకులుకళ్లుతెరవాలి. బాల బాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థ ను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసం కాదు.మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. జీవనానికి ఉపయోగపడే విధంగా విద్యావిధానానికి రూపకల్పనచేయాలి.ఈ విద్యావ్యాపారాన్ని ఆపక పోతే భవిష్యత్‌లో ఎలాంటి విపత్కర పరిణామాలు చోటుచేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. కొత్తచట్టం సంగతి అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలుకు కృషి జరగాలి.

కీర్తి అత్తరులాంటిది. పైపైన చల్లుకోవాలే కానీ తాగుతూ కూచోకూడదు.



హరివంశ రాయ్ బచన్

గతంలోని వైఫల్యాలు భవిష్యత్తులో విజయాలకు మార్గం సుగమం చేస్తాయి.



లోవెల్

# సంక్షోభంలో యువజనుల సంక్షేమం!

**దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితుల్లో కూలీకివెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకోస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు.దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారనేది ప్రజలకు తెలియందికాదు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆశలురేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా పాలకపెద్దలకు తెలియందికాదు. కానీ ఆవైపు అడుగులు వేయరు. ప్రతి విషయంలోనూ రాజకీయంగా ఎలా లాభపడాలనే ఆలోచనతోనే నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే ఈ సమస్య యేడాదియేడాదికి పెరిగిపోతున్నది.రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మధనపడుతుంటారు. ఆధునిక, అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్ర, సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని ఎంచుకొని శక్తియుక్తులు,ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాళంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకం. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయవలసిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది, కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులుకలిపి దోహదం చేసేది యువజనులేననే విషయం తెలియందికాదు. కానీ కాగితాలపై కలల విన్యాసాలతో సిద్ధించేవి కావనే విషయం కూడా పాలకపెద్దలకు తెలియందికాదు.మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని ఏనాటి నుంచో మేధావులు చెప్తున్నా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. చాలా మంది విషయంలో చదివే చదువులకు, జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఒకే చోట నీరు నిలిచిపోతే పాచిపడుతుంది.ఎలాంటి మార్పులు చేర్పులకు నోచుకోని పాఠ్యపుస్తకాలు, బోధన ఆ దుస్థితికే చేరుతుందనే విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మూడు సంవత్సరాలకు ఒకసారి అయినా సిలబస్ను సమగ్రంగా సంస్కరించాలని జాతీయ విజ్ఞాన సంఘం ప్రతిపాదనలను పట్టించుకున్నవారే లేరు. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో హోంగార్డు, పోలీసు ఉద్యోగాలకు, అంతకంటేతక్కువస్థాయి ఉద్యోగాలకు వెళ్లుతున్నారు.ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజరయ్యేందుకు సంసిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొందరు ఇంజినీరింగ్ పట్టభద్రులతోసహా పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన వారు కూడా ఈ ఉద్యోగానికి ఎగబడుతున్నారు. ఆ చిన్నపాటి కొలువులకు కూడా లక్షలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధమవుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. దళారుల చేతిలో మోసపోయినవారెందరో ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఆ దిశలో అడుగులు వేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు.దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తి కొలదీ ప్రయత్నాలు చేస్తున్నారు. పరీక్షలు ఎంతఆలస్యమైతే

## ఒక్క మాట

ఆ కోచింగ్ సెంటర్లకు అంత లక్ష్మీప్రసన్నం ఉంటుంది. ఏది ఏమైనా ఎలాంటి అవకతవకలు లేకుండా దళారులకు అవకాశం లేకుండా ఈ ఉద్యోగుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు పాలకులు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు.గతంలో కూడా చేశారు. కానీ శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదోఒక రూపంలో ఎక్కడోఒక చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేయకమానరు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రభుత్వపరిధిలో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసినంతమాత్రాన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు. ఒక్క తెలంగాణలోనేకాదు. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాదిమంది యువతీ యువకులు జీవనోపాధి కోసం రోడ్లపై ఎదురుచూస్తున్నారు. వీరందరికి అటు కేంద్రప్రభుత్వం కానీ, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కానీ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికూడా కాదు.అలా కోరుకోవడం కూడా ఏమాత్రం సమంజసం కాదు. యువత భవిష్యత్ గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలుఆచరణకు వచ్చేసరికి మొండిచేతులు చూపుతున్నారు. యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు,యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజన శక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలు ఇస్తూ దేశవ్యాప్తంగా యువజన సంక్షేమం కోసం స్వాతంత్య్రం వచ్చిన ప్పటి నుండి ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అయినా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు.యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. యువజనులే కాదు. ఉన్నత చదువులు అభ్యసించిన యువతీయువకులు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితుల్లో కూలీకివెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంత లో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకోస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇక పోతే మెడికల్ ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీ యువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ఈ దేశ ప్రజల ధనంతో ఇక్కడ చదువుకున్నామన్న విషయం వారికి కూడా తెలుసు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి, ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్నిమరింత పెంపొందించుకుని అక్కడి ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో భారత దేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. 2022-23లో దేశదేశాల నుంచి అమెరికాకు వెళ్లిన విద్యార్థుల సంఖ్య పదిలక్షలు దాటిపోయింది. అందులో భారత్ నుంచి వెళ్లినవారే ఇరవైఆరు శాతం మందికిపైగా ఉన్నట్లు గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అమెరికా విశ్వవిద్యాలయాల్లో చేరుతున్న విదేశీ విద్యార్థుల్లో అగ్రస్థానం చైనాదే అయినా గత మూడేళ్లుగా అక్కడ నుంచి తగ్గుముఖం పట్టాయి.భారత్ నుంచి వెళ్లేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. ఈ మధ్య అమెరికా వీసాలలో సడలింపులు చేయడంతో హైదరాబాద్ కేంద్రం నుండే రోజూ వెయ్యి, పన్నెండువందల మంది వీసాల కొరకు కౌన్సిలేట్‌కు హాజరవుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2025 సంవత్సరం నాటికి ఈసంఖ్య ఇరవై లక్షలమందికిపైగా చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక స్వయం ఉపాధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు, వెచ్చి స్తున్న నిధులు ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నాయి. అందుకు లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు, రాజకీయ జోక్యం కారణాలుగా చెప్పొచ్చు. ఇదంతా లేత మనస్సులపై చెరగని ముద్రవేస్తున్నాయి.సమాజంపై ప్రేమ, అభిమానం ఉన్న యువతీయువకులే పగా, ద్వేషంతో రగలిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాల్లో ఉద్యోగాల నియామకాల్లో త్రికరణ శుద్ధిగా అవినీతి, అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంత మేరకైనా లక్ష్యం సాధించే అవకాశాలు ఉంటాయి. ●

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

మానవ జీవితం నీటితో ముడిపడి ఉన్నది. ప్రపంచం మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు.భూమిలో 70శాతం మహాసముద్రాలున్నాయి. మహా సముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97శాతం మహాసముద్రాలలో ఉంది.మనం ఊపిరిపీల్చుకోవాల్సిన ఆక్సిజన్లో 70 శాతం మహాసముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరంలో 70-80 శాతం నీరే ఉంటుంది. సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారం జనాభాలో 25శాతం సముద్రతీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు. ఏ ప్రాణీ బతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానం చేపలదే. తరువాత తాబేళ్లు, తిమింగళాలు, సీల్సు, మున్నగునవి. సముద్రతీరాన్ని ఆధారంగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకం.ఇవికాకకోరల్స్, ముత్యాలనిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి.సముద్రంలో పనికిరాని పదార్థం లేదు.సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతియేటా జూన్ 8న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1992లో బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆసందర్భంగా సముద్రాల మీద అవగాహన పెంచాలని నిర్ణయించారు.నాటివరకు తుఫాన్‌లను మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005లో వచ్చిన సునామీ, అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరం ఉందని తీర్మానించుకున్నారు. 2008లో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభమైంది. ప్రపంచసముద్ర దినోత్సవం మహాసముద్రాలు సంబంధిత విషయాలు,ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం ప్రజలకు, సమాజానికి అంతర్జాతీయ షిప్పింగ్ ఉపయోగపడుతుంది. మహా సముద్రాలైనా, సముద్రాలైనా వాటికుండే ప్రత్యక్ష లక్షణం నిరంతర చలనం. మానవుడు సముద్రాలను చాలా చక్కగా ఉపయోగిస్తాడు. నీటి ఉపరితలంవైపు పదివేల నౌకలు ప్రయాణిస్తాయి. సైనికజలాంతర్గాములు నీటి కింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగంనుండి చమురు బయటకపంపుతారు. వ్యవసాయ క్షేత్రాలకు శుద్ధిచేయడానికి ఉపయోగించే రసాయనాలు, సమీపంలోని విశ్రాంతి గృహాలనుండి మురుగునీరు, చమురు ఉత్పత్తులు క్రమంగా సముద్రాలలోకి వస్తున్నాయి. ఇవన్నీ చేపల మరణానికి, నీటి రసాయన కూర్పులో స్థానిక మార్పులు, ఇతర అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుంది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టం కాలుష్యం. అనేక నగరాల గుండా వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవవ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. మానవుని చర్యలవల్లనే కాలుష్యం అధికమై భూతాపం పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్రమట్టం పెరుగుతుందని గమనించి, మానవుడు మేల్కొనక తప్పదు. ●

# ప్రజావాక్కు

### భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

ఇటీవల కాలంలో ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం వారుకల్పిస్తున్న సౌకర్యాలపై తీవ్ర అసంతృప్తి నెలకొంది. ముఖ్యంగా భక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరించే అన్నప్రసాదాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు లోపించాయంటూ తరచూ భక్తులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.చాలామంది భక్తులుకొండలపైగల ప్రైవేట్ హోటళ్లను ఆశ్రయిస్తూ అధిక ధరలు చెల్లిస్తూ భోజనాలు చేసే పరిస్థితి నెలకొంది. తిరుమల కొండపై భక్తుల రద్దీకి సరిపడా వసతిగదులు లభించడంలేదు. సామాన్య భక్తులకు సంతృప్తి దర్శనం కల్పించడంలో టిటిడి యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఆశలన్నీ కొత్త ప్రభుత్వంపై

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం తక్షణం ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం ప్రకటించి పాలనలో తగు మార్పులు చేయవలసిన అవసరం ఉంది. అర్హులకే సంక్షేమ పథకాలు ఇవ్వాలి. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకి పిల్లలని పంపే నిరుపేద తల్లిదండ్రులకు మాత్రమే వర్తింపచేయాలి. వాలంటీర్ వ్యవస్థ రద్దు చేసి సచివాలయ సిబ్బందిని పూర్తి స్థాయిలోఉపయోగించాలి.మహిళలకి ఉచితప్రయాణపథకం కోసంప్రత్యేక చర్యలుతీసుకోకపోతే గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. జిపిఎస్ బిల్లును రద్దు చేయాలి. ముఖ్యంగా సిపిఎస్ అంశం కేంద్రప్రభుత్వపిఎఫ్ఆర్‌డిఏ చట్ట పరిధి లో ఉంది. కనుక రద్దు అసాధ్యం. పాత పెన్షన్‌తో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి ఉంది. ఇవి కాకుండా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు జీవ వైవిధ్య రక్షణకు వ్యాధుల నివారణకు కొత్త ప్రభుత్వ ప్రాధాన్యత ఇవ్వాలి.

-బి.సురేష్, అరసవల్లి, శ్రీకాకుళంజిల్లా

### ఆపరేషన్ కావేరి

సూడాన్ నియంత పాలకుడు బషీర్ కిందపని చేసిన బర్హాన్, దాగ్లోలు కలిసి సగం నియంత ప్రభుత్వం సగం పౌర ప్రభుత్వం పేరుతో ప్రభుత్వాన్ని ఫామ్ చేసింది. ఇద్దరునాయకులు ఒకరికిఒకరు భయంతోఅంతర్ యుద్ధంతో మొదలైన ఈ సంక్షోభంలో భారతీయ విద్యార్థులను కాపాడుకోవడానికి భారత్ ఆపరేషన్ కావేరి చేపట్టింది.

-భారత అవినాష్, జనగామ

### కూటమి కుంపటి కాకూడదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమిగా ఏర్పడి అఖండమైన విజయాన్ని సాధించాయి.ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఓటర్లకు తమ ప్రతినిధులను ఎన్నుకునే ఒకఅవకాశం వస్తుంది. పార్టీలపరంగా వ్యక్తిగత విధానాల పరంగా ఆ ఐదేళ్లలో అధికారంలో ఉన్నవాళ్లు ఏం చేయాలనుకుంటే అది చేస్తారు. దానికి తగినట్లు ప్రభుత్వ ఉద్యోగులను తమ వద్దకు రప్పించుకుంటారు. వాళ్లచే పనులు చేయిస్తారు. చంద్రబాబు నాయుడు గారికి కేంద్రంలో చక్రం తిప్పే అవకాశం మరోసారి వచ్చింది. వారి ఆశ,ఆశయం కూడా అమరావతిని ఒకఅద్భుతంగా నిర్మించాలని.అందులో అనుమానంఏమీ లేదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. అమరావతి నిర్మాణంపైనే ఆయన పూర్తి దృష్టి పెట్టాలి. నూతనంగా ఏర్ప డిన కూటమి కుంపటి కాకుండా ఉండాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### టోల్‌ఛార్జీల భారం

దేశ ప్రజానీకంపై మరోమారు టోల్‌ఛార్జీ భారం పడనున్నదని, వచ్చే జులై నెల నుండి ప్రస్తుత ధరలపై ఐదు నుండి ఏడు శాతం పెరగనున్నాయన్న వార్తలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి.1997లోకిలోమీటర్లకురూ.1.50పైసలు మాత్రమే వసూలు చేస్తామని కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్న కేంద్రం జాతీయ రహదారుల విభాగం ఇప్పుడు కిలోమీటరుకు లారీకి అయితే ఆరు నుండి ఎనిమిది రూపాయల వరకూ వసూలు చేస్తోంది. ఈ భారం అంతా కూడా నిత్యావసర ధరల రూపంలో ప్రజానీకంపైనే అంతిమంగా పడుతోంది. టోల్‌గేట్‌కు టోల్‌గేట్‌కు మధ్య నియమిత దూరం ఉండాలనే నిబంధనను అధికారులు పాటించడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాస్వామ్యస్ఫూర్తి లోపించిన జగన్!

ఎన్నికల్లో ఓటమిని ఎవరైనా హుందాగా స్వీకరించాలి. కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను మంచిచేసినా లబ్ధి పొందిన వారు ఓట్లేయలేదని ప్రజలను నిందించడం ఆయనలో పరివర్తన రాలేదన్నది స్పష్టమవుతున్నది. ఇలాంటి వారు రాజకీయాలకు అనర్హులు అనిచెప్పాలి.ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు న్యాయమూర్తులపై నిందలు మోపడం, అధికారులను, రాజకీయ ప్రత్యర్థులను అధికార దుర్వినియోగంతో వేధించడం చూశాం. చేసిన తప్పులకు మూల్యం చెల్లించుకోక తప్పదు..

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

# సవాల్ విసిరిన ఇండియా కూటమి

డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపిని ఒకింత ఆశ్చర్యానికి గురిచేసి ఉంటాయి. ఫలితాలు వెలువడిన తరువాత బిజెపి అధినాయకత్వం కొంత ఆందోళనకు గురైనట్లుగా కనిపించింది. ఔర్ ఏక్‌బార్ మోడీ చార్ సో పార్ నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన బిజెపి మెజార్టీకి కావలసిన 272 లోక్‌సభ స్థానాలకు కూడా చేరుకోలేక 240 వద్దనే ఆగిపోవడంతో ఫలితాలు బిజెపిని ఆలోచనలో పడవేసినాయి.గత రెండు లోక్‌సభ ఎన్నికలలో బిజెపి సొంతంగా ఒంటరిగా ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సంఖ్యాబలాన్ని సాధించింది. కానీ ప్రస్తుతం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో బిజెపి మెజార్టీకి కావలసిన 32 లోక్‌సభ స్థానాలు వెనుకబడటం వలన ప్రభుత్వ ఏర్పాటుకి ఎన్డీయే పక్షాలపై ఆధారపడవలసిన అవసరం ఏర్పడింది. మరోవైపు అండర్ డాగ్‌గా ఎన్నికల బరిలోకి దిగినఇండియా కూటమి అద్భుత ఫలితాలను సాధించడంతో దేశ రాజకీయాలలో ఒక దశాబ్దం తరువాత బిజెపికి ఒక బలమైన రాజకీయ చాలెంజ్ ఎదురు కాబోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇండియా కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేకపోయినా అనూహ్య ఫలితాలు సాధించి తమ బలాన్ని గణనీయంగా పెంచుకుందనే చెప్పాలి. ఇండియా కూటమిలోని 26 పార్టీలలో 20 పార్టీలు లోక్‌సభ స్థానాలు సాధించగలిగాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ 36లోక్‌సభ స్థానాలలో జయకేతనం ఎగురవేయడంతో ఇండియా కూటమి బలం పెద్దఎత్తున పెరగడమే కాదు లోక్‌సభలో బిజెపి కాంగ్రెస్ తరువాత మూడవ అతిపెద్ద పార్టీగా సమాజ్‌వాది పార్టీ ఎదిగింది. సమాజ్‌వాది పార్టీ ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురాలేకపోయినా లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలబడిందనే చెప్పాలి. ఇండియా కూటమిలోని తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం ఉద్ధవ్ థాక్రే శివసేన, శరద్‌పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీతోపాటు బీహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్ కూడా బలం పెంచుకొని ఉంటే ఇండియా కూటమి అధికారానికి చేరువయ్యేది కానీ ఆర్‌జెడి, ఆమ్ ఆద్మీపార్టీలు మెరుగైన ఫలితాలు సాధించలేకపోవడం కాంగ్రెస్ తాను అధికారంలో ఉన్న కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణలో పూర్తి ఫలితాలు రాబట్టలేకపోవడం వలన 232 లోక్‌సభ స్థానాలు గెలిచి ఇండియా కూటమి అధికారానికి చేరువ కాలేకపోయింది. ఇండియా కూటమి ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన మెజార్టీని సాధించలేకపోయినా బిజెపిని దెబ్బ తీసిందనే చెప్పాలి. ఎన్నికలకు ముందు అధికారం బిజెపిదే అనే అంచనాల నుండి బిజెపిని మెజార్టీ సాధించకుండా ఇండియా కూటమి అడ్డుకట్టవేయగలిగింది. న్యాయపత్ర లాంటి బలమైన మేనిఫెస్టోతోపాటు బిజెపి మూడవసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు. రిజర్వేషన్ రద్దుచేస్తారనే ప్రచారాన్ని విస్తృతంగా ఇండియా కూటమి ప్రజల్లోకి తీసుకపోవడంతో పాటు పెరిగిపోతున్న నిరు




ద్యోగం ద్రవ్యోల్బణం రైతు సమస్యలు, ఉద్యమాలు బిజెపి విజయ అవకాశాల్ని దెబ్బతీశాయి. రాహుల్‌గాంధీ ప్రియాంక గాంధీలు దేశవ్యాప్తంగా ప్రచారం చేయడం కూడా కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. అలాగే అఖిలేష్ యాదవ్ పిడిఎ (పిచాడ్, దళిత్, అల్పసంఖ్యాక)ప్రచారం కూడా ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి 43లోక్‌సభ స్థానాలలో గెలవటానికి ఉపయోగపడిందనే చెప్పాలి.ధృవ్ రాఠీలాంటి వాళ్లు సామాజిక మాధ్యమాలలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన ప్రచారం కూడా ఇండియా కూటమికి బాగా కలిసి వచ్చిందనే చెప్పాలి. చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన మెజార్టీని సాధించింది. కానీ బిజెపి తనకి బలం ఉన్న ఉత్తరాదిలో బలహీనపడి దక్షిణాదిలో బలం పెంచుకుందనే చెప్పాలి. దక్షిణాదిలో బిజెపి 2019లోక్‌సభ ఎన్నికలలో 29 లోక్‌సభ స్థానాలలో విజయంసాధిస్తే ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో కూడా 29 లోక్‌సభ స్థానాలనే గెలిచింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేనతో కర్ణాటకలో జనతాదళ్ సెక్యులర్ లాంటి భాగస్వామ్య పక్షాలతో కలిసి మొత్తం దక్షిణాదిలో 49 లోక్‌సభ స్థానాలలో భారతీయ జనతాపార్టీ గెలవగలిగింది. కాబట్టి ఎన్డీయే కూటమికి దక్షిణాదిలో బలం పెరగడంతో ప్రభుత్వఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించగలిగింది. కేంద్రంలో ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నా ప్రాంతీయ పార్టీల మద్దతు కీలకంగా మారింది. బిజెపి మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టాలంటే తెలుగుదేశం గెలిచిన 16 లోక్‌సభ స్థానాలు జెడి(యు) గెలిచిన 12 లోక్‌సభ స్థానాలు ఏక్‌నాథ్‌షిండే శివసేన పార్టీ గెలిచిన 7 లోక్‌సభ స్థానాలు,ఎల్‌జేపి (పాశ్వాన్) గెలిచిన ఐదు లోక్‌సభ స్థానాలు కీలకం కాబోతున్నాయి. అయితే ఈ నాలుగు పార్టీలు ప్రస్తుతానికి ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యపక్షాలుగానే ఉన్నాయి. ఈ నాలుగు పార్టీల మద్దతుతో మెజార్టీకి కావలసిన 272స్థానాలకి బిజెపి చేరుకోగలుగుతుంది.ఎన్డీయే కూటమిలో 38 పార్టీలుంటే 14పార్టీలు మాత్రమే లోక్‌సభ సీట్లను సాధించగలిగాయి. ఎన్డీయే కూటమి మొత్తం బలం 292 లోక్‌సభ స్థానాలు మాత్రమే అయితే ఎన్డీయే బలం నుండి తెలుగుదేశం, జెడియు శివసేన, లోక్‌జనశక్తి పాశ్వాన్ పార్టీలు గెలిచిన 40 లోక్‌సభ స్థానాలను మినహాయిస్తే ఎన్డీయే బలం 252లోక్‌సభ స్థానాలకు మాత్రమే పరిమితమవుతుంది. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటులో ఈనాలుగు ప్రాంతీయ పార్టీలదే కీలకపాత్ర. గత రెండు లోక్‌సభఎన్నికలలో లోక్‌సభలో కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్ష హోదాని కూడా సాధించలేకపోయింది.కానీ ప్రస్తుతం వెలువడిన ఫలితాలలోకాంగ్రెస్ ప్రతిపక్ష హోదాని సాధించడమే కాదు ఇండియా కూటమి 232లోక్‌సభ స్థానాలతో బలమైన పక్షంగా లోక్‌సభలో కొలువుదీరబోతుంది. గత దశాబ్దకాలంగా మోడీ ప్రభుత్వం అనేక వివాదాస్పద నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకుందనే ఆరోపణలున్న నేపథ్యంలో లోక్‌సభలో బలమైన విపక్షం ఏర్పాటు కావడం ఆహ్వానించదగిన పరిణామమే.రాబోయే రోజులలో వివాదా స్పద అంశాలపై దేశ సమస్యలపై కూడా లోక్‌సభలో అర్థ వంతమైన చర్చలు జరగడానికి అవకాశం ఉంటుందనే అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో దేశ రాజకీయాలలో కీలకమార్పులు చోటు చేసుకోబోతున్నాయి. రెండు బలమైన పక్షాలు కూటములు రాజకీయాల కోసం కాకుండా దేశంకోసం పనిచేస్తే దేశందశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకి కొంత మేరకైనా పరిష్కారం దొరికే అవకాశాలు లేకపోలేదు. కేంద్రంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా దేశం కోసం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణించాలి

## దేవికా రాణి ఉడయార్



పెనుమంట్ర, జూన్-07: ఇటీవల రాష్ట్రంలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో విజయ దుందుభి మోగించిన కూటమి సారధులైన నారా చంద్రబాబు నాయుడుకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందరేశ్వరికి అంతర్జాతీయ తొలి తెలుగు మహిళా శిల్పి, శిల్పకళా రత్న .డి దేవికారాని ఉడయ్యార్ గురువారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడబోయే ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరికీ సుభిక్షమైన పాలన అందించాలని కోరారు. ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీతో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆమె కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన మాజీమంత్రి, ఆచంట అభ్యర్థి పితాని సత్యనారాయణకు, నరసాపురం పార్లమెంటు అభ్యర్థి శ్రీనివాస్ వర్మ కు, ఉండి నియోజకవర్గ అభ్యర్థి రఘురామకృష్ణం రాజుకు .హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు.

# డా. బొడ్డు విక్టర్ బాబు చిరస్మరణీయుడు



పెనుమంట్ర, జూన్-07, ప్రభాతవార్త: ప్రముఖ సమాజ సేవకుడు, ఉద్యోగుల సంఘము మాజీ జిల్లా అధ్యక్షుడు, బిఎస్ఎన్ఎల్, వి ఆర్ ఎస్, జూనియర్ ఇంజనీర్, గురువర్యులు డా.బొడ్డు విక్టర్ బాబు అనారోగ్యంతో ఆయన స్వగృహంనందు మృతి చెందారు. ఈ సందర్భంగా సమాజ సేవకులు, మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మురళి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విక్టర్ బాబు ఈ సమాజానికి ఎనలేని సేవలు చేసారని గుర్తు చేశారు. ప్రజల చేత ఎన్నో మన్నలను పొందారని అన్నారు. అలాంటి దార్శనికుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన సహాయం పొందిన వారి హృదయాలలో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని అన్నారు. విక్టర్ బాబుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విక్టర్ బాబు పార్థివదేహానికి డా.సాక రాజు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు , మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నక్కా నరేష్ కుమార్, బండి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన విజ్ఞాన శిబిరం



పెనుమంట్ర, జూన్-07, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు శాఖా గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిభిరము ముగింపు వేడుక స్థానిక రోటరీ బిల్డింగ్ నందు గ్రంధాలయ అధికారి పి టీ శివకుమార్ అధ్యక్షత జరిగింది. మే నెలలో గ్రంధాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానత్వవం నిర్వహించారు. ఈ కార్యక్రమములో రిటైర్డ్ తాసిల్దార్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి, సీనియర్ సిటీజెన్స్ పడాల జగన్నాధ రెడ్డి, చిర్ల నరసింహారెడ్డి, రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయురాలు పడాల సువర్ణ గౌరీ, గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడిమెట్ల రామారెడ్డి, గ్రంధాలయ ఆఫీస్ ఇంచార్జి కర్రి దుర్గా శివరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభ అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

# నెగ్గిపూడి పంచాయతీలో టిడిపి విజయోత్సవ వేడుకలు



పెనుమంట్ర, జూన్-07, ప్రభాతవార్త:: మండలంలోని నెగ్గిపూడి గ్రామపంచాయతీ ఆవరణలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వార్డు సభ్యురాలు కొవ్వూరు సీతా వెంకట నాగలక్ష్మి నేతృత్వంలో ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులుగా పితాని సత్యనారాయణ ఎన్నికైన సందర్భంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీలకతీతంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతూ పాలకవర్గ సభ్యులందరూ కేక్ కట్ చేశారు. సర్పంచ్ మామిడి శెట్టి ధనలక్ష్మి, వార్డు సభ్యులు గుత్తుల సాల్మన్ దొర, కేతా భారతి, సాయి రెడ్డి, బాలాజీ రెడ్డి, వెంకటలక్ష్మి, నరసింహమూర్తి, సత్తి విష్ణు, ధనశ్రీ,జ్యోతి, ఎంపీటీసీ పెనుగొండ లక్ష్మి, సిబ్బంది, తేతలి రాజారెడ్డి, కడలి పెద్దింట్లు, రాము, ప్రసాద్,కుమార్ పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలను విడుదల చేయాలి



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో పెండింగ్‌లో పడిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలను అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని కేవీపీఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జంగారనెడ్డిగూడెంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లను అమలు చేయాలని ప్రజాసంఘాలు కోరుకుంటున్నాయని, లేకుంటే దళిత, బీసీ వ్యతిరేక ప్రభుత్వాలుగా చరిత్రలో మిగిలిపోవాల్సి వస్తుందని, వైసీపీకి పట్టిన గతే నూతన ప్రభుత్వానికి పట్టకూడదని ఆకాంక్షించారు.



# పితానికి రిటర్నింగ్ అధికారి శుభాకాంక్షలు

పెనుమంట్ర, జూన్-07, ప్రభాతవార్త: ఆచంట శాసన సభ్యులుగా ఎన్నికైనా పితాని సత్యనారాయణను ఆచంట రిటర్నింగ్ అధికారి డిప్యూటీ కలెక్టర్ వి స్వామి నాయుడు శుక్రవారం పోడూరు మండలం కొమ్ము చిక్కాల పితాని స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా స్వామి నాయుడు ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు పితానికి శుభాకాంక్షలు తెలిపారు.

# వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ముగింపు

ద్వారకాతిరుమల ప్రభాతవార్త :స్థానిక శాఖా గ్రంథాలయం నందు ది.15.05.2024, నుండి 07.06.2024, వరకు స్కూల్ విద్యార్థులకు, వివిధ అంశాలలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం,9.30. ని. లకు నిర్వహించారు.24 రోజులు పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాలలో, విద్యార్థులు గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలు పుస్తక పఠనం చేసి సమీక్షలు రాయడం, కథలు పుస్తకాలు చదివి చెప్పడం, స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలు,వారు చేసిన సేవలు, త్యాగం గుర్తించడం, డ్రాయింగ్, బొమ్మలు వేయడం, పాటలు పాడటం, కాగితాలతో బొమ్మలు చేసి వారి టాలెంట్ చూపించడం,యోగసానలు, మొదలకు అంశాలలో గ్రంధాలయానికి ప్రతిరోజు వచ్చి వారి సమయాన్ని సద్వినియోగం చేసుకొని,జ్ఞాన్నాని సమూపార్జించుకోవడం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో ప్రతి రోజు పాల్గొని, బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించి, గ్రంథాలయ అధికారిని బంగారు పాప వారికి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమములో గ్రంధాలయ సహాయకురాలు బట్టు మణి,పాఠకులు పాల్గొన్నరు.

# చిన్న వెంకన్న సేవలో హైకోర్టు జడ్జి సుజాత



ద్వారకాతిరుమల ప్రభాతవార్త :ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి శుక్రవారం ఉదయం విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి వట్టిపోయిన సుజాతకు ఆలయ అధికారులు పండితులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రాలను తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

# అవార్డు అందుకున్న తణుకు ఎస్ఈబీ సీఐ శ్రీనివాస్.




అత్తిలి– జూన్ 7( ప్రభాత వార్త): స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధికారిగా తణుకు ఎస్ఈబీ సీఐ మద్దాల శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళగిరి ఎస్ఈబీ బ్యూరో ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ రవిప్రకాష్ చేతులమీదుగా ట్రోఫీ, నగదు రివార్డు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలు అందించడంతో పాటు కోర్టు నిర్వహణలో సేవలు అందించినందుకు గాను అవార్డు అందుకున్నారు.

# ఈనెల 9వ తేదీన రాష్ట్ర కమిటీ సమావేశం

పెనుమంట్ర, జూన్-07, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశం ఈ నెల 9వ తేదీ ఆదివారం విజయవాడ గాంధీనగర్ లో ఉన్న ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు తెలియజేశారు. కావున ఈ రాష్ట్ర కమిటీ సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

# జనసేన జిల్లా అధ్యక్షుని కలిసినఎం ఎల్ ఎ బొలిశెట్టి



భీమవరం జూన్ 7 ప్రభాతవార్త :ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావును ఆయన ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన తాడేపల్లిగూడెం శాసనసభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్.

# కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం జూన్ 7 ప్రభాతవార్త :సార్వత్రిక ఎన్నికల్లో భీమవరం నియోజకవర్గం నుంచి విజయం సాధించిన జనసేన పార్టీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీని కలిశారు. భీమవరం అభివృద్ధికి కలిసి కట్టుగా పని చేద్దామని, మీకు మా సహకారం ఎప్పుడు ఉంటుందని, ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటానని అన్నారు. భీమవరం అభివృద్దే లక్ష్యమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్యను కూడా కలిశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయి .



అత్తిలి –జూన్ 7( ప్రభాత వార్త ): గ్రంధాలయాలు విజ్ఞాన ఘనులని ప్రతిఒక్కరు గ్రంథాలయాలను వినియోగించుకుని విజ్ఞాన వంతులు కావాలని అత్తిలి గ్రంధాలయాధికారి డి. కృష్ణారావు అన్నారు. అత్తిలి శాఖాగ్రంధాలయం లో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు ముగింపు సభకు అయన అధ్యక్షత వహించారు. విద్యార్థులు సమయాన్ని అనవసర కార్యక్రమాలకు వినియోగించుకోకుండా గ్రంధాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పొందాలని పోస్ట్ మాస్టర్ సీహెచ్ . వి. సుబ్బారావు అన్నారు .ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన వారికీ ప్రశంసా పత్రాలు బహుమతులు అందచేశారు. రిటైర్డ్ గ్రంధాలయాధికారి గంధం శేషేవేంద్రరావు , బండి నాగేశ్వరరావు , పి. వెంకటేశ్వరరావు , ఎం .శ్రీదేవి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా మాస ఉత్సవాలు...



చింతలపూడి ప్రభాతవార్త జూన్ 7....చింతలపూడి సబ్ యూనిట్ పరిధిలోని ఎర్రగుంటపల్లి ప్రాధమికప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని చింతంపల్లి గ్రామంలో ఈరోజు సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్ ఏ .ప్రసాద్ ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవలలో భాగం గా గ్రామంలో మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు , పరిసరాల పరిశుభ్రత దోమలు పెరగకుండా, దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి గ్రామంలో అవగాహన కల్పించడం జరిగినది అనంతరం ప్రతి ఇంటికి తిరిగి లార్వా మాస్ సర్వే లైన్స్ భాగంగా లార్వా నిర్మూలన చేయడం జరిగినది వర్షా కాలంలో ప్రబలే వ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు ప్రతి ఇంటికి తిరిగి తెలియ జేయడంజరిగింది ఈ కార్యక్రమంలో హెచ్వఌసి శ్రీను హెల్త్ అసిస్టెంట్ రాజారావు,శంకర్ ,సబ్ యూనిట్ఆఫీస్, హెల్త్ అసిస్టెంట్ శ్రీను ఏ ఎన్ ఎం రాజేశ్వరి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన వేసవి విజ్ఞాన శిబిరం

## లైబ్రరీన్ కృషికి అభినందన

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందుమే నెల 15వ తేదీ నుండి ఈ నెల జూన్ 7వ తేదీవరకు వేసవిశిక్షణ తరగతులు ఘనంగా నిర్వహించబడినవి ఈరోజు ముగింపు సభ అల్లూరి సాంస్కృతి కేంద్రం నందు ఏర్పాటు చేయబడింది ఈ ముగింపు సభకు శాస్త్రవేత్త రంగనీడి సుబ్బారావు అధ్యక్షతవహించగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ %ని%. వెంకటేశ్వరరావుపాల్గొని పిల్లలు ఉద్దేశించి మాట్లాడుతూమీకు ఈ సమ్మర్ క్యాంపు వలన మంచి క్రియేటివిటీ మైండ్ డెవలప్ అవుతుంది మంచి భావుకత వస్తుంది అనేక తెలియని విషయాలను నేర్చుకుని కథలు,స్పీచ్, పాటలు ,కరాటే, యోగ , మెడిటేషన్ , చక్కటి ఫ్లవర్ బొకేలు చేసిచక్కగా ప్రదర్శించారు .నేర్చుకోవాలని జిజ్ఞాన కలిగిన మీకు అభినందనలు ,పిల్లలకు ఇష్టమైన కథలను"పాము -కప్పకథ''ను వివరించి వారికి నీతిని తెలియజేశారు నరసాపురంలో ఈ ప్రథమ శ్రేణి గ్రంథాలయం పిల్లలకు పెద్దలకు విజ్ఞానాన్ని పెంచే విజ్ఞాన భాండాగారము .వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి నవ్యశ్రీ, డ్రాయింగ్ ఫస్ట్ సాయి సూర్య, స్లిప్ టెస్ట్ లాస్యగౌరి, క్రాఫ్ట్ నవ్య శ్రీ ,యశ్విత, హెప్సిబా, హర్ష ,కార్తీక్ వివేకానంద, సన,రూపతదితర విద్యార్థులకు పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారురిసోర్స్ పర్సన్స్ ను.. సేవలందించినందుకు గానువారిని అభినందించిసన్మానం చేసినారు ఈ శిక్షణ తరగతులను విజయవంతంగా జరిగించినందుకు గ్రంథాల అధికారిణి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్లూరిసాంస్కృతి కేంద్రం అధినేత బాబు శ్రీ, పండత్రి నాథ్, రెడ్డప్పధావేజి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సత్యవతి, ట్రెజరర్ సూర్యకుమారి, కృష్ణమూర్తి, లైన్స్ క్లబ్ చైర్మన్ నళిని దేవి, బాబురావు డాక్టర్ రాజేంద్రప్రసాద్, చిన్నమిల్లి శ్రీనివాస్,సుధీర్ మోహన్ సూర్యంబాబు ,ఆత్మూరి రమ సంజు డాన్స్ అకాడమీ,పొన్నాడ సుబ్రహ్మణ్యం, పద్మావతి, జె. శ్రీనివాస్, టి కృష్ణ, సిహెచ్ శ్రీనివాస్, డాన్స్ మాస్టర్ విక్టర్ బాబు, ప్రవీణ్, జీవన్,నితీష్,గోగుల్,హారిక,దుర్గ, సూర్యనారా యనపిల్లల తల్లిదండ్రులు పిల్లలు గ్రంథాలయ పాఠకులు అత్యధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న అందరికీ ప్రముఖ బంగారు షాపు వ్యాపారవేత్త అజిత్ జైన్ పిల్లలకు స్నాక్స్ పంపిణీ చేసినారు.శిక్షణ తరగతులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పత్రిక విలేకరులకు కృతజ్ఞతలు తెలియజేసి గ్రేడ్ వన్ లైబ్రరీ యన్ కె జె ఎస్ ఎల్ కుమారి వందన సమర్పణ చేసినారు.

# ఇష్టపడి చదివితే విజయ శిఖరాలకు చేరుకోవచ్చు

## -ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి



తాడేపల్లిగూడెం, జూన్ 7, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విజయ శిఖరాలను సులువుగా చేరుకోవచ్చని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. సంస్థలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీపై 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెలవుల్లో సైతం ఇక్కడకొచ్చి త్రీడి ప్రింటింగ్ నేర్చుకోవడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే పాఠ్యాంశాలపై పట్టు సాధించడంతోపాటు నిత్యం ఏదొక కొత్త విషయాన్ని నేర్చుకోవటం బాల్యం నుంచే అలవాటు చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు వేసే ప్రతి అడుగు విజయానికి మెట్టుగా, భవిష్యత్తుకు బాటగా నిలిచినపుడే కలలను సాకారం చేసుకోగలమని వివరించారు. శిక్షణ పొందిన 44 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.బాబూరావు, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కార్తికేయ శర్మ, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలను దగా చేస్తున్న విత్తన కంపెనీలు

నూజివీడు, జూన్ 7 ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతన్నలు వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ తదితర పంటలను సాగు చేసేందుకు సమయత్త మవుతున్నారు. వివిధ రకాల విత్తన కంపెనీలు తమ విత్తనాలు అధిక దిగుబడిని, తెగుళ్లను తట్టుకునే శక్తి ఉంటుందని అధిక ప్రచారాలు చేసి, రైతులతో నమ్మబలికి పంట సాగు చేయిస్తున్నారు. తీరా పంట చేతికొచ్చేసరికి రావాల్సిన దిగుబడులు రాకపోవడంతో రైతన్నలు నష్టాలతో నట్టేట మునిగిపోతున్నారు. రైతులతో మాయ మాటలు చెప్పి నకిలీ విత్తనాలతో సాగు చేయించిన నిర్వాహకులు, సంబంధిత కంపెనీల యాజమాన్యం వారిని పట్టించుకోవడం లేదు. గత రబి సీజన్లో నూజివీడు డివిజన్లో వేలాది ఎకరాలలో సీడ్ మొక్కజొన్న సాగు చేశారు. ఎకరానికి 4 టన్నుల పంట దిగుబడి వస్తుందని రైతులతో చెప్పారు. ఒకవేళ రావలసిన దిగుబడి రాకపోతే కంపెనీ ఆ నష్టం భరించి రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని నమ్మబలికారు. గత మార్చిలో పంట దిగుబడులు స్వల్పంగా రావడంతో రైతులు ఆందోళన చెందారు. సంబంధింత కంపెనీల వారితో పంట దిగుబడి సక్రమంగా రాలేదని ,పొలాల్లోని తీసుకెళ్లి వారికి చూపించారు. ఎకరానికి ఒకటి ,రెండు టన్నులు మాత్రమే దిగుబడి వచ్చిందని కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా లేవని రైతులు కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకున్న పాపాన పోలేదు. గత మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు నిర్వాహకులు ఏ ప్రయోజనం చేయలేదు. వరి పంట విషయంలో కూడా కొన్ని రకాల విత్తనాలు అధిక దిగుబడి వస్తాయని మార్కెట్లో ప్రచారం చేస్తున్నప్పటికీ ఆచరణ లో దిగుబడి రాక రైతులు నష్టాలతో లబోదిబోమంటున్నారు. ప్రతి ఏడాది కూడా రైతులు ఇదేవిధంగా నష్టాల పాలవుతున్నప్పటికీ వారి గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేస్తున్న విత్తన కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ముసునూరు, నూజివీడు, చాట్రాయి, ఆగిరిపల్లి, లింగపాలెం పరిసర మండలాలలో మొక్కజొన్న పంట నచ్చే విధంగా సాగు చేస్తున్నారు. ఈ పంటను ఖరీఫ్ , రబి 2 సీజన్లో కూడా పండిస్తున్నారు. గతంలో మిర్చి పంట కూడా నకిలీ విత్తనాలు కంపెనీలు వారి ఇవ్వటం వల్ల వలసపల్లి గ్రామంలో చాలామంది మోసపోయారు. ప్రభుత్వ0 వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను, పురుగుమందులను, సరఫరా చేసినట్లయితే వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రైవేట్ దుకాణాల వద్ద లాభాలే లక్ష్యంగా రైతుల శ్రేయస్సు పట్టించుకోకుండా అధిక ధరలకు నకిలీ సరుకులు విక్రయిస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలను అందజేస్తే వారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

# బి జె పి కార్యాలయం లో సందడే సందడి.

## మోడీ ఎన్ డి ఎ కన్వీనర్ కావడం పట్ల హర్షం




**భీమవరం జూన్ 7 ప్రభాతవార్త : నరేంద్రమోదీ ఎన్ డి ఎ కన్వీనర్ గా ఎన్నుకున్న సందర్భంగా నరసాపురం పార్లమెంట్ కాన్వీనర్ సుభాష్ ఆధ్వర్యంలో నర్సాపురం పార్లమెంట్ పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకుని టపాసులు కాల్చారు. పార్టీ కేడర్ స్వీట్స్ పంచుకొని నరేంద్ర మోడీ కి అందరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ కాయిత సురేంద్ర, పితాని వెంకటేశ్వరరావు జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు షేక్ మొహిదీన్,పెద్దేటి సుబ్బారావు, వబిలిశెట్టి ప్రసాదరావు,గద్దడా తులసీరామ్, నాగబత్తుల రాజేంద్ర, అరసవల్లి మణికంఠ , లంక లక్ష్మి, వేలూరు వెంకట రమయ్య శర్మ వీరమల్లుల సుష్మ,కుక్కల లక్ష్మి ,గంగూల సురేష్,మల్లులా గంగాధర్,గండికోట వెంకన్న బాబు,సాయి కృష్ణ వీర మల్లుల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.**



## 'చింతమనేని'ని కలిసిన రోషన్‌కుమార్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : దెందులూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన చింతమనేని ప్రభాకర్‌ను దుగ్గిరాల టీడీపీ కార్యాలయంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం విశేషం.

## రోషన్‌కుమార్‌కు అభినందనలు తెలిపిన నాయకులు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సొంగా రోషన్‌కుమార్‌ను శుక్రవారం పలువురు నాయకులు స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## కామవరపుకోటలో ఎస్పీ సుడిగాలి పర్యటన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కామవరపుకోట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి సుడిగాలి పర్యటన చేశారు. ఈస ఒదర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సిబ్బందికి ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశించారు. సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారమయ్యే విషయాలపై ఎవరూ స్పందించవద్దని, ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ వారికి తెలియజేస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఆమె వెంట డీఎస్పీ రవిచంద్ర, ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, సీఐ పి.రాజేష్, ఎస్సై జ్యోతి, తడికలపూడి ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల రుణం తీర్చుకునేలా పనిచేస్తా.. ఎమ్మెల్యే నిమ్మల
## – ఇది చారిత్రాత్మక విజయం



ప్రభాతవార్త...పాలకొల్లు (నరసాపురం ): పాలకొల్లు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల రుణం తీర్చుకునేలా అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా శుక్రవారం తన కార్యాలయంలో పెద్ద సంఖ్యలో నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు, టిడిపి జనసేన బిజెపి శ్రేణులు, అభిమానులు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి విజయం చారిత్రాత్మకమైనదన్నారు. రాష్ట్రంలో నియంత జగన్ రాక్షస పాలన పై అన్ని వర్గాల ప్రజల వ్యతిరేకతే కూటమి అధికారంలోకి రాబోతుందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ ల మేలు కలయికను ప్రజలందరూ ఆశీర్వదించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, దేశ ప్రధానిగా



నరేంద్ర మోడీ అధికారం చేపట్టబోతున్న సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు శుభాకాంక్షలు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సేవకునిగానే పని చేస్తానని తెలిపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# చంద్రబాబును కలిసి అభినందనలు తెలిపిన
## బీసీ సంఘం నేతచిప్పాడ చంద్రశేఖర్.

ఉండి. జూన్7. ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబునాయుడు ని ఆల్ ఇండియా బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, కార్పెంటర్ సంఘం రాష్ట్ర, పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు, చిప్పాడ చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలుసుకొని తిరుగులేని తరిగిపోని అఖండ భారీ మెజార్టీ తో అత్యధిక అసెంబ్లీ సీట్లు సాధించిన కూటమి రథసారథి నారా చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛ%శీ% అందించి దుస్సాలులతో ఘనంగా సత్కరించారు. ఈనెల 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేయబోతున్న చంద్రబాబుకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిప్పాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా రఘురామ కృష్ణంరాజు నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉండి నియోజకవర్గంలో తెలుగుదేశం అంటేనే బీసీ బీసీ అంటేనే తెలుగుదేశం అని పేర్కొన్నారు. రఘురామరాజు విజయానికి టిడిపి, జనసేన, బిజెపి, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేశారని తెలిపారు. కార్యకర్తలు ఎంత కృషి చేశారో అంతకంటే ఎక్కువగా తెదేప జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు జనసేన ఉండి నియోజకవర్గం ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు పార్టీ విజయానికి అహర్నిశలు కష్టపడ్డారని కొనియాడారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ బీసీ సంక్షేమానికి పాటుపడాలని, బీసీ ఓటు బ్యాంకు ను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీ వెల్ఫేర్ సంఘానికి నిధులు కేటాయించాలని ఆకాంక్షించారు. తెదేపా విజయానికి విశ్వబ్రాహ్మణ సంఘం నుండి ఎంతో కృషి చేశామని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా పరిపాలన ఉండాలని ఆకాంక్షించారు. నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.



# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత....
### - ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి...
### - పిల్లలపై పనిభారం వద్దు.. బాల్యవివాహాలు అరికడదాం...
### - జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా.... ప్రభాతవార్త: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన మన అందరి బాధ్యత అని ,బాలలకు స్వేచ్ఛా వికాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన జిల్లా టాక్స్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.కె.వి బులికృష్ణ, జె.జె.బోర్డు ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ బి. రచన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో బాగంగా ప్రధానంగా పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్ పై దృష్టి సారించాలన్నారు. ఇటుకల పరిశ్రమ, జీడి పరిశ్రమ, చిన్న తరహా పరిశ్రమలు, ఇతర కుటీర పరిశ్రమలను, చిన్న దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి బాలకార్మికులను గుర్తించాలన్నారు. అదే విధంగా పొగాకు హార్ వెస్టింగ్ పనుల్లో కూడా ప్రధానంగా చింతలపూడి, లింగపాలెం తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. పిల్లలు బడికి వెళ్లే పరిస్థితులు అన్ని ఉన్నాయని ఎట్టి పరిస్థితుల్లో బడిబయట పిల్లలు ఉండేందుకు ఎంతమాత్రం అవకాశం లేదన్నారు. పిల్లలచే బిక్షాటనచేయించడం కూడా బాలకార్మికుల కిందే పరిగణించబడుతుందని ఈ చర్యలను నిరోధించేందుకు కూడా పెద్దఎత్తున దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నట్లు అనుమాస్పదంగా గుర్తిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. చిన్నతనంలో సంపాదన రుచిచూస్తే ఆపిల్లలు పలు దురాలవాట్లకు పాల్పడే అవకాశం




ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం అనంతరం ఏ పిల్లలైనా పాఠశాలలకు తిరిగిరాకపోతే వారి ఆచూకి తెలుసుకొని తిరిగి పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలన్నారు. జిల్లాలో చైల్డ్ లేబర్ విజిలెన్స్ గ్రూపును ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. రాజకీయేతర, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో ఈ గ్రూపును ఏర్పాటుచేసి వారినుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. జంగారెడ్డిగూడెం, లింగపాలెం, చింతలపూడి, పెదవేగి ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ గెలలు తీసేందుకు వచ్చే వలస కుటుంబాలకు చెందిన పిల్లలకు వారి బాషలో విద్యాభోదన అందించేందుకు జిల్లా విద్యాశాఖాధికారి, సమగ్ర శిక్షాభియాన్ పివోలు, ప్రత్యేక పాఠశాల సౌకర్యం కల్పించాలన్నారు. ఆదివారంపూట చేపల మార్కెట్ లో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నిర్మూలనకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఏలూరు పవర్ పేట ప్రాంతంలో మేదర కాలనీల్లో కార్మికశాఖ, విద్యా, పోలీస్ బృందం పర్యటించి బాలకార్మికులకు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బడి మధ్యలో మానేసినవారి సమాచారం సేకరించి వారి ఇంటికి ప్రత్యేక బృందాలను పంపి తల్లిదండ్రుసు చైతన్య పరిచి వారిని తిరిగి పాఠశాలలకు పంపించాలన్నారు. అదే విధంగా పాఠశాలకు రాని బాలికలను గుర్తించివారి సమాచారాన్ని వాకబు చేసి ఒకవేళ అటువంటి వారికి బాల్యవివాహాలు చేసినట్లు గుర్తిస్తే ఆయా తల్లిదండ్రులకు కేసులను నమోదు చేయాలన్నారు. పాఠశాల ల పరిధిలో గుట్కా, పాన్ పారగ్,గంజాయి వంటివి చలామణి కాకుండా ఉక్కు పాదం మోపాలని, గుట్కా, పాన్ పారగ్ వంటివి విక్రయించే దుకాణాలను తొలగించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.కె.వి బులికృష్ణ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలనచేసే ప్రయత్నం చేయడమే మనముందున్న కర్తవ్యమన్నారు. జె.జె.బోర్డు, ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ బి. రచన మాట్లాడుతూ పనిచేసే పిల్లల సమస్యలను భిన్నకోణాలనుంచి అధ్యాయనం చేయాలన్నారు. కొన్ని ప్రమాదకరమైన వృత్తులు, పరిశ్రమలను గుర్తించి వాటిలో పిల్లలు పనిచేయడం నిషేధించాలన్నారు. సమావేశంలో కార్మికశాఖ డిప్యూటీ కమీషనరు పి. శ్రీనివాస్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, ఐసిడియస్ పిడి కె. పద్మావతి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు, డిఇఓ కె. అబ్రహాం, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డియంహెచ్ఓ డా. శర్మిష్ట, సమగ్ర శిక్షాభియాన్ ఎపిసి బి. సోమశేఖర్,మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ,కమిటీ సభ్యులు కట్టా సత్యనారాయణ, కూన కృష్ణారావు, బి. చంద్రశేఖర్, పి. వెంకటేశ్వరరావు, ఆల్ఫార్డ్ జేవిఆర్, ఎస్ రవిబాబు, రాజేశ్వరరావు, డి. పద్మ, డిసిపివో సూర్యచక్రవేణి, ఇన్స్పెక్టర్ ఆప్ పోలీస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# చిన్న వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల ప్రభాతవార్త : ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి శుక్రవారం ఉదయం గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు పండితులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా బంగారు వాటిన ప్రవేశించి స్వామివారిని అలివేలుమంగా పద్మావతి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో పేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రాలను కప్పి ప్రసాదాలను అందించారు. దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.అనంతరం మండలంలోని పలు గ్రామాలలో విజయోత్సవ బైక్ ర్యాలీని నిర్వహించారు.



# ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ- – ఎస్పీ మేరీ ప్రశాంతి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు జిల్లాలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అన్నారు. జంగారెడ్డిగూడెం డీఎస్పీ కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాడనికి వివిధ పార్టీల వారు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మీడియా ఎంతో సహకరించారన్నారు. జిల్లాలో ఎన్నికల సమయంలో అక్కడక్కడా స్వల్ప సంఘటనలు జరిగాయని, హత్యలు, దౌర్జన్యాలు అటువంటివి జరగలేదన్నారు. ఏలూరులో కొన్ని అసాంఘీక సంఘటనలు జరగడానికి ప్రయత్నాలు జరిగినా వాటిని నివారించి వారిపై చర్యలు తీసుకున్నామన్నారు. సాధారణంగా ఎన్నికల్లో జయాపజయాలు ఉంటాయని, ఒక పార్టీ వారు ఓడిపోతే, మరొకరు విజయం సాధిస్తే అల్లర్లకు, అరాచకాలకు పాల్పడకూడదన్నారు. యువత ఇటువంటి విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే వారిపై రౌడీ షీట్లు తెరుస్తామని హెచ్చరించారు. తెలంగాణా రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం రవాణాను సాధ్యమైనంత వరకు అరికట్ట గలిగామన్నారు. బుట్టాయగూడెం మండలంలో ఇటీవల జరిగిన బాలుని అపహరణ కేసు విషయంలో దర్యాప్తు జరుగుతుందన్నారు. విలేఖర్ల సమావేశంలో డీఎస్పీ యు.రవిచంద్ర పాల్గొన్నారు.



# టిడ్కో ఇళ్లను త్వరితగతిన అప్పగించాలి
## -ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం,జూన్ 7, ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పరాకాష్టగా నిలిచిన టిడ్కో ఇళ్లను అర్హులైన వారికి త్వరితగతిన పూర్తి చేసి అప్పగించాలని తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. తాడేపల్లిగూడెంలోని ఆయన నివాసం వద్ద టిడ్కో ఇంజనీర్లతో ఆయన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల పరిస్థితి, మౌలిక సదుపాయాల కల్పన, పూర్తికాని గృహ సముదాయాలపై ఆయన ఆరా తీశారు. అర్హులైన వారందరికీ పూర్తయిన ఇళ్లను త్వరితగతిన ఇవ్వాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**నందమూరు అక్విడెక్టు వద్ద ఇసుక మేటలు తీయండి**

ఎర్రకాలువ ప్రవాహానికి వీలుగా నందమూరు అక్విడెక్ట్ వద్ద పేరుకుపోయిన ఇసుక మేటలను వెంటనే తీయించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. రాబోయేది వర్షాకాలం కావడంతో ఎగువ నుంచి వచ్చే వరద నీరు కిందకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని నిధుల విషయంపై తాను కలెక్టర్ తో మాట్లాడానని తెలిపారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులు మొదలు పెట్టించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలిగిన సహించేది లేదని స్పష్టం చేశారు.



# ప్రతి విద్యార్థి మొక్కలను పెంచాలి – మున్సిపల్ కమిషనర్



భీమవరం జూన్ 7 ప్రభాతవార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి విధిగా మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. స్థానిక డాక్టర్ వైయస్సార్ గ్రేడ్–1 గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి (అప్ కాస్ట్) జిల్లా సమన్వయ అధికారి మల్లుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యత అనే అంశంపై వక్తృత్వం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు మొక్కలు, సైన్స్ పుస్తకాలు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు, విద్యార్థులతో పర్యావరణ ర్యాలీ నిర్వహించడమైనది. పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు, మొక్కలు నాటండి – పర్యావరణాన్ని రక్షించండిలి అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా పర్యావరణ కమిటీ కన్వీనర్ కె.మాధవి లత, ఉపాధ్యాయులు షేక్ బాబాజీ సాహెబ్, వి.సత్తిబాబు, అంకిత, కె. పద్మావతి, ఎం.వి సుభాషిణి, కలిగొట్ల గోపాల్ శర్మ, గ్రంథాలయ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి అరసవిల్లి సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి- ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర, జూన్–07, ప్రభాతవార్త:: ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి, ప్రజల ఓటుహక్కుతో గెలుపొంచిన ప్రజాప్రతినిధులను గౌరవించవలసిన బాధ్యత మనపై ఉందని ప్రోటోకాల్ కు ప్రాధాన్యత ఇవ్వాలని ఇవ్వాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం పోడూరు మండలం కొమ్ము చిక్కాల స్వగృహంలో ఎమ్మెల్యేగా ఎంపికైన పితాని సత్యనారాయణ ను కలిసి అభినందించేందుకు వచ్చిన అధికారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు ఏమైనా ప్రజాప్రతినిధులను ప్రాధాన్యత కల్పించాలని ప్రోటోకాల్ విస్మరిస్తే చర్యలు తప్పవని అన్నారు. కొన్ని శాఖల్లో గత ప్రభుత్వంలో పనిచేసిన పనులకు పాత తేదీలు వేసి ఎం బుక్ రికార్డ్ చేసి బిల్లుల కోసం ట్రెజరీలకు పంపుతున్నారని తన వద్ద సమాచారం ఉందన్నారు. చర్యలు చేపట్టిన వారిపై సస్పెన్షన్ వేటు పడుతుందని హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండవలసిన అధికారులు గత పాలకులకు వత్తాసు పద్ధతి మార్చుకుంటే బాగుంటుందని లేకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. స్వయం సహాయక సంఘాలు భయభ్రాంతులను చేసి పనిచేసిన సిఏ లపై ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే అన్ని మండలాలలోనూ సమీక్ష సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని పితాని సత్యనారాయణ చెప్పారు. పెనుమంట్ర పెనుగొండ పోడూరు ఆచంట మండలానికి సంబంధించి మండల తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, సచివాలయ సిబ్బంది, ఐకెపి అధికారులు, మండల విద్యాశాఖ ఐసిడిఎస్ అధికారులు, పితాని సత్యనారాయణ కలిసి పుష్పగుచ్చాలతో అభినందించారు.



# వైసీపీ వార్డు సభ్యులు టిడిపిలో చేరిక

పెనుమంట్ర, జూన్–07, ప్రభాతవార్త:సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పొందిన నేపథ్యంలో పెనుగొండ పంచాయతీ కి చెందిన వైసీపీ వార్డు సభ్యులు నుండి పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పెనుగొండ 2వ వార్డ్ మెంబర్ చేవూరి శ్రీదేవి 12వ వార్డ్ మెంబర్ దొమ్మేటి దేవి, 15వ వార్డ్ మెంబర్ మేడపాటి నీలిమ టిడిపిలో చేరారు. దీంతో పెనుగొండ గ్రామ పంచాయతీ మెజార్టీ వార్డు సభ్యులు సంఖ్యాకు చేరుకుంది. పెనుగొండ గ్రామపంచాయతీలో 20 వార్డులు ఉండగా ఆరుగురు టిడిపి వార్డు సభ్యులు ఇద్దరు జనసేన వార్డు సభ్యులు ఉన్నారు దీంతో వైసిపి ఉప సర్పంచ్ హవా నిన్నటి వరకు కొనసాగింది. దీంతో తెలుగుదేశం పార్టీ సర్పంచ్ ఉన్నప్పటికీ తీర్మానాల్లో వైసీపీ దే ముందంజగా ఉండేది. కొత్త పరిణామాలతో పెనుగొండ గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ మెజార్టీ సాధించినట్లయింది. దీంతో భవిష్యత్ రాజకీయాల్లో అవిశ్వాస తీర్మానం ద్వారా ఉప సర్పంచ్ ను తొలగించి తెలుగుదేశం పార్టీకి అనుకూలమైన ఉప సర్పంచ్ ను ఎంపిక కాపాడుతుందని జోరుగా ప్రచారం సాగుతుంది.





పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కు అభినందనలు తెలిపిన నర్సాపురం నియోజకవర్గ కన్వీనర్ పొత్తూరి రామరాజు. కార్యక్రమంలో పాల్గొన్న జక్కం శ్రీమన్నారాయణ కొప్పాడ రవి కొల్లు పెద్దిరాజు మొగల్తూరు నాగరాజు తదితరు లు. : ప్రభాతవార్త నరసాపురం

# ప్రజల కోరిక మేరకే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా
## - ఎన్డీయే కూటమి కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్

కలిదిండి మే 4 (ప్రభాతవార్త): కైకలూరు నియోజకవర్గం ప్రజల కోరిక మేరకే తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని ఎన్డీయే కూటమి కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ తెలిపారు.శనివారం కలిదిండి గ్రామంలో అగ్నికుల క్షత్రియలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కామినేని ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు ఇక్కడ జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, రౌడీ యిజం, చూడలేక, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మళ్ళీ మీ అందరి కోసం వచ్చానన్నారు.ముఖ్యంగా రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలన, నియోజకవర్గంలో ఎమ్మెల్యే, వారి కొడుకులు చేస్తున్న అవినీతి అక్రమాలు చూసి భయం వేస్తుందన్నారు. కూటమి అధికారం చేపట్టగానే రాష్ట్రాన్ని,అదేవిదంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడు లేనివిధంగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున అగ్నికుల క్షత్రియులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# నెల్లూరులో పిడుగుపాటుకు యువకుడు మృతి

**వరికుంటపాడు,(నెల్లూరు) జూన్7, ప్రభాతవార్త :** పశువుల మేత కోసం పొలంలోకి వెళ్ళిన యువకుడిని పిడుగుపాటు రూపంలో మృతువాత చెందిన సంఘటన మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాదెండ్ల రవీంద్రబాబు(32) పశువుల మేత కోసం సమీపంలోని పొలంలోకి వెళ్ళి,గడ్డిని తీసుకొని వస్తుండగా ఒక్కసారిగా పిడుగుపడి అతను అక్కడి అక్కడే మృతి చెందాడు.సమీపంలో గడ్డి కోస్తు ఉన్న తన తల్లి గమనించి కేకలు వేస్తు అక్కడికి వెళ్ళగా అతను అప్పటికే మృతి చెందారనీ తెలిపారు.మృతుడికి భార్య, ఓ కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు.



# చంద్రబాబుతోనే మంచి భవిష్యత్తు

**- మెగా డిఎస్సీపై తొలిసంతకంతో నిరుద్యోగులకు ఆనందం**
**- తిరుపతిలో తెలుగు యువత సంబరాలు**

**తిరుపతి,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** విభజన ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్ని విధాలుగా రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని, నిరుద్యోగులకు ఉపాధి,ఉద్యోగాలు లేక ఇబ్బందులు పెట్టారని తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులు,యువత ఐదేళ్ళలో ఎన్నో కష్టాలు పడ్డారని, కేసులు భరించారని అయితే ఉద్యోగాలు లేకపోవడంతో జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. ఐదేళ్ళ వైసిపి పాలనకు, ముఖ్యమంత్రి జగన్ తీరుతో విసిగిపోయి బైబై వైసిపి అంటూ నినాదాలు చేసి ఓటుతో తరిమికొట్టారని అన్నాడు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్య మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసేరోజు తొలి సంతకం మెగా డిఎస్సీ పైనేనని రవి నాయుడు ఉద్ఘాటించారు. దీనివల్ల 20లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు వస్తాయన్నారు. రాష్ట్రానికి నూతన పరిశ్రమలు రానున్నాయన్నారు. గత ఐదేళ్లలో యువత, నిరుద్యోగులు అనేక విధా లుగా ఇబ్బం దులు పడ్డార న్నారు. మనకు భవిష్యత్తుకోసం టిడిపి రావాలని, చంద్రబాబూ నాయుడు ముఖ్యమంత్రి కావాలని యువత బలమైన సంకల్పంతో వైసిపిని తరిమికొట్టారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన తరువాత తొలిసంతకం మెగా డిఎస్సీ పైన, అమరావతి, పోలవరం పూర్తిచేస్తారని రవి తెలిపారు. తిరుపతిలోని ఎంఆర్‌పల్లి కూడలిలో తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ నేతలు రవినాయుడు, హేమంత్‌రాయల్, రంజిత్ నాయుడు, కృష్ణయాదవ్, ఆర్‌పి శ్రీనివాసులు, తోటవాసు, గోపీ, లోకేష్‌రాయల్, జెడి ప్రసాద్, శ్రీరామ్‌బాబి, సాయివిష్ణు,శ్రీను, వెంకటేశ్ యాదవ్ తదితరులు కేక్‌కట్‌చేసి చంద్రబాబు సిఎంతో రాష్ట్రంలో సమస్యలు పరిష్కారమవు తాయన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో హైకోర్టున్యాయమూర్తి జ్యోతిర్మయి



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ జ్యోతిర్మయి దర్శించుకున్నారు. ఉదయం కుటుంబంతో కలిసి ఆలయం వద్దకు విచ్చేసిన వీరు ఆలయం లోపల ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు.
రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో స్వర్ణయుగం

**- కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి**
**- తిరుమలలో సినీనటుడు శివాజీ**



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత డ్రామాలు వేస్తే ఎవరికైనా ఇదే శిక్షఅని, పనికిమాలిన మాటలు, పనికిరాని ముచ్చట్లు చేయొద్దని సినీనటుడు శివాజీ పేర్కొన్నారు. అమరావతి, పోలవరం స్వామివారి లక్ష్యాలు అని, స్వామివారి దగ్గర మాట ఇచ్చిన వారికి ఎలాంటి పాఠాలు నేర్పారో అందరూ చూశారన్నారు. ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని, మీరు ఆరోజు తిట్టినా, కొట్టినా కర్మ అనుసరించి,ఇవాళ మిమ్మల్నే తిడుతున్నారన్నారు. గతంలో చూసినపుడు వేంకటేశ్వరస్వామి కొంచెం తేడా ఉన్నాడని, ఇప్పుడు కళకళలాడుతున్నాడని చమత్కరించారు. ఇప్పుడంతా బాగుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలతో టిడిపి,బిజెపి, జనసేన పార్టీలు విజయం సాధించాయని, త్వరలో ఏర్పాటయ్యే చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, బిజెపి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బాగుంటుందని కితాబిచ్చారు. అద్భుతమైన ప్రగతి సాధిస్తుందని ,అందులో అనుమానమే లేదని అన్నారు. ఎవరూ తిట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు.
శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్న శివాజీ ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నచ్చినవారికే పార్టీ ఫండ్ ఇచ్చారు

## అందుకే కాంగ్రెస్ ఓటమి: సుంకర పద్మశ్రీ

విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ కాంగ్రెస్ నాయకత్వంపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ సంచలన ఆరోపణలను చేసారు.ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. గెలుపు సంగతి తర్వాత..ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో చెప్పుకోదగిన స్తాయిలో ఓట్లను కూడా రాబట్టలేకపోయింది. అయితే రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానంపై ఆరోపణలు మాత్రం వినిపిస్తున్నాయి. ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ సంచలన ఆరోపణలు చేశారు. ఏపీ కాంగ్రెస్ అధిష్టానం కార్యకర్తలను అన్యాయం చేసిందన్న ఆమె నచ్చిన వారికి ఎన్నికల్లో పార్టీ ఫండ్ ఇచ్చారు. ఎందుకు..వాళ్ల ఢిల్లీ వెళ్లి షర్మిల భజన చేస్తారనా..అని నిలదీశారు. కాంగ్రెస్ కోసం పని చేసిన కార్యకర్తలకు టికెట్లు ఇవ్వలేదు. మాణిక్కం ఠాకూర్,షర్మిల, సీడబ్ల్యూసీ మెంబర్లు ఇలా కాంగ్రెస్ పెద్దలకు మొరపెట్టుకున్నా వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకన, 2014 నుంచి కాంగ్రెస్ పార్టీని వాడుకుని పదవులు అనుభవించిన నాయకులు వెళ్లిపోయారని విమర్శించారు పద్మశ్రీ..కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా పనిచేశాం. సొంత డబ్బులు, అప్పులు చేసి మరీ పార్టీ కోసం పనిచేశామన్నారు. నేనే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయాలనుకున్నా నేను కేడర్ కి న్యాయం చేయలేకపాయాను అని ఆవేదన వ్యక్తం చేశారు సుంకర పద్మశ్రీ. పార్టీ ఇచ్చిన ఫండ్ దాచుకుని షర్మిల అభ్యర్థుల్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా పనిచేసిన షర్మిల నైతిక బాధ్యతగా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. షర్మిల ఇష్టం వచ్చినట్టు వ్యవహరించారు. కార్యకర్తలకు కనీసం అండగా నిలబడలేదు. కనీసం ఏ ఒక్క సీనియర్ నాయకులు మాట్లాడే పరిస్థితి లేదన్నారు. షర్మిల వ్యవహారంపై ఢిల్లీలో తేల్చుకుంటామని హెచ్చరించారు. కాగా, టిక్కెట్ల కేటాయింపు సమయంలోనూ సుంకర పద్మశ్రీ అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం విదితమే. విజయవాడ తూర్పు టిక్కెట్‌ను ఆమెకు ప్రకటించారు. కానీ తాను ఎంపీ టిక్కెట్‌ను అడిగానని తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం లేదని స్పష్టం చేయడం ఆమె ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు.

# దేశంలో కొత్తగా 14లక్షల కేన్సర్ కేసులు

## ఎడిఎంఇ ప్రిన్సిపాల్ జియంసి.డాక్టర్ విజయ్‌కుమార్



**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 2022లో భారతదేశంలో 14.1 లక్షల కొత్త కేన్సర్ కేసులు గుర్తించడం జరిగిందని 9.1 లక్షల మంది కేన్సర్ కారణంగా మరణించారని ఎడిఎంఇ ప్రిన్సిపాల్ జియంసి.డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. దేశంలో 38లక్షల మంది కేన్సర్‌తో బాధపడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2022లో 75,536 కొత్త కేన్సర్ కేసులు గుర్తించారని 40,307 మరణించారని తెలిపారు. భారతదేశంలో 75 ఏళ్లలోపు కేన్సర్ వచ్చే ప్రమాదం 10.6% మంది వుందని మరియు అదే వయస్సులో కేన్సర్‌తో మరణించే ప్రమాదం 7.2% మందికి కలదన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఈ ప్రమాదాలు వరుసగా 20% మరియు 9.6% రొమ్ము,నోటి మరియు గర్భాశయ కేన్సర్‌లు భారతదేశంలోని మొత్తం కేన్సర్ కేసులలో 34% ఉన్నాయన్నారు ఇవి నివారించగల కేన్సర్‌లు ముందస్తుగా గుర్తించడం ఈ కేన్సర్‌ల మనుగడ రేటును గణనీయంగా మెరుగుపరుస్తుంది. పెరుగుతున్న కేన్సర్ కేసులను ఎదుర్కోవడానికి చర్యలు చేపట్టార న్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎంపి.కృష్ణబాబు కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ మార్గదర్శకత్వంలో సమగ్ర కార్యచరణ ప్రణాళికను రూపొం దించారని తెలిపారు. రొమ్ము,నోటి గర్భశాయ కేన్సర్‌ల గుర్తింపుకోసం 30సంవత్సరాలు దాటిన అందరిని పరీక్షలు జరిపించాలని ప్రభుత్వం తలపెట్టిందన్నారు. కేన్సర్ కారకాలను గుర్తించడానికి ఏలూరు,పశ్చిమలో శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.

## ఆర్టీసి బస్సు కంటైనర్ లారీని ఢీకొనడంతో ఒకరు మృతి.. ఏడుగురికి గాయాలు

**కావలి రూరల్, (నెల్లూరు)జూన్ 7 ప్రభాతవార్త :** మార్కాపురం నుండి కావలి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కావలి రూరల్ మండలం రుద్రకోట జాతీయ రహదారిపై స్పెసీ హబ్ డాబా సమీపాన ముందు వెళ్తున్న కంటైనర్ లారీని ఢీకొనింది. ఈ ప్రమాదంలో తుంపాటి చెన్నయ్య(45) అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో ప్రయాణిస్తున్న ఏడు మందికి తీవ్ర గాయాలయ్యాయి.



## వైఎస్సార్సీ వారు రెచ్చగొట్టినా.. సంయమనం పాటించండి

**-టిడిపి నేతలు, కార్యకర్తలకు చంద్రబాబు పిలుపు**

**అమరావతి, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల అనంతరం అక్కడక్కడా జరుగుతున్న వైఎస్సార్సీ కవ్వింపుచర్యలు, దాడులపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆరా తీశారు. కొన్నిచోట్ల వైఎస్సార్సీ, టిడిపి శ్రేణుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, ఘర్షణల విషయంపై ఆయన పార్టీ నేతల ద్వారా సమాచారం తెప్పించుకున్నారు. వైఎస్సార్సీ కవ్వింపు చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ కేడర్‌కు చంద్రబాబు సూచించారు. నాయకులు సైతం అలర్ట్‌గా ఉండి, ఎలాంటి దాడులు, ప్రతిదాడులు జరగకుండా చూడాలని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలను ఆదేశించారు. ఈ విషయంలో పార్టీ కేడర్ పూర్తిసంయమనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వైఎస్సార్సీ కార్యకర్తలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా..పూర్తి సంయమనం పాటించాలని అన్నారు.

# కాపు జెసి నేతల ఆత్మీయ సమ్మేళనం!

**- కూటమి విజయానికి బీజం వేసిన పవన్ కల్యాణ్ - కాపులకు అండగా కూటమి ఉండాలి**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రికార్డు స్థాయిలో గెలుపొందిన కూటమి ప్రభుత్వానికి బీజం వేసింది జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అని కాపు జేపిసి నేతలు కొనియాడారు. కాపు సామాజిక వర్గీయులు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి అత్యధిక శాతం మంది ఓట్లు వేశారని అందువల్లే భారీ విజయం సాధించినట్లు రాష్ట్ర కాపు జేపీసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, నల్లా విష్ణులు అన్నారు. శుక్రవారం కాకినాడలోని శుభం కాపు కళ్యాణ మండపంలో రాష్ట్ర కాపు జేపీసీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన విలేఖరుల సమావేశంలో జేపిసి నేతలు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, నల్లా విష్ణు మాట్లాడుతూ అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో కాపు సామాజిక వర్గీయుల పాత్ర మరువలేనని, ఎన్డీయే కూటమి మెజారిటీ ఇచ్చి కూటమి అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. అలాగే ప్రతిపక్ష వైసీపీ తరుపున ఎన్నికైన పదకొండు మందిలో ఏ ఒక్క కాపు సామాజిక వర్గానికి చెందిన వారిని ఎమ్మెల్యేగా గెలవనీయకుండా అడ్డుకోవడం పట్ల తామంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. తామంతా రాష్ట్రంలో జేపిసి తరుపున సుమారు 45 నియోజకవర్గాలలో మహాకూటమి అభ్యర్థుల కోసం ప్రచారం చేశామని వాటిలో 44 స్థానాల్లో అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం కాపు సామాజిక వర్గానికి అండగా ఉండాలని కాపు కార్పొరేషన్, రిజర్వేషన్ వంటి అంశాలపై దృష్టిసారించాలని వారు కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీలతో పాటు ఎమ్మెల్యే , ఎంపీ సభ్యులందరికీ రాష్ట్ర కాపు జేపీసీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా కాపు జేపిసి నాయకులు బిఎన్ మూర్తి, శ్రీకాకుళం జిల్లా రొక్కం సూర్యప్రకాష్, ప్రకాశం జిల్లా సంజీవ్‌కుమార్, కాపు నాయకులు బిఎన్ మూర్తి, రొక్కం సూర్య ప్రకాష్, సంజీవ్ కుమార్, నల్లా పవన్, జానపాముల నాగబాబు, కాపు సద్భావన సంఘం సభ్యులు మాధవరపు పట్టాభి రామయ్య, గొల్లపల్లి లక్ష్మణరావు, రామదేవు సీతయ్యదొర, అడబాల సత్యనారాయణ, మాధవరపు తిరుమలరావు, సిద్ధు నూకరాజు, వెంకటేష్ నాయుడు, రంగ నాయకులు, కోన ఉమేష్, బిందాన సురేష్, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, తుమ్మలపల్లి వాసు, సురేష్ నాయుడు, ఏసు సోమేశ్వరరావు, చంటి బాబు, కోటేశ్వరరావుకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం: నారా లోకేష్

**- కేంద్రంలో టిడిపి మంత్రిపదవులు కోరుతోందనే ప్రచారంపై ఖండన**

**అమరావతి, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. తమకు మంత్రి పదవులు ముఖ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన జాతీయ మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ పదవుల కోసం ఎపుడూ సంప్రదింపులు జరపలేదని అనాననరు. రాష్ట్రానికి విడుదలకావాల్సిన నిధుల విషయంలో మాత్రం కచ్చితంగా కేంద్రంతో సంప్రదింపులు జరిపి తీరుతామని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రిగా మోడీ ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ఆ క్రమంలో లోక్‌సభ స్పీకర్ పదవితోపాటు కీలక మంత్రిత్వశాఖలు



టిడిపి పార్టీ కోరినట్టు జరుగుతున్న ప్రచారంపై అడిగిన ప్రశ్నకు లోకేష్ పైవిధంగా స్పందించారు. ఈమేరకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం రిజర్వేషన్లు కొనసాగిస్తామని తెలిపారు. వారికి రిజర్వేషన్ల కోసం 20 ఏళ్లుగా వారితోనే ఉన్నామని గుర్తుచేశారు. అయితే ముస్లింలకు రిజర్వేషన్లు,, వారిని బుజ్జగించటానికి చేపట్టిన అంశం కాదని, వారి సామాజిక న్యాయం కోసంచేపట్టినవి అని స్పష్టం చేశారు. మైనారిటీల తలసరి ఆదాయం తక్కువగా ఉందని, దీంతో వారు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారనేది వాస్తవం అని లోకేష్ తెలిపారు. ఆ క్రమంలోనే వారిని పేదరికం నుంచి బయటకు తీసుకురావటమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తమ పార్టీ ఉద్యోగాల కల్పనకు, అట్టడుగువర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని లోకేష్ స్పష్టం చేశారు.

# దుర్గమ్మ ఆలయం భక్తుల రద్దీ



క్యూలైన్లలో దర్శనానికి వేచివున్న భక్తు

**ఇంద్రకీలాద్రి, జూన్ 7, ప్రభాత'వార్త' :** దు[illegible] దర్శించుకోటానికి శుక్రవారం పెద్ద [illegible] భక్తులు వచ్చారు. ఈ సందర్భంగా [illegible] ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సు[illegible] దర్శనమయ్యేలా ఇఓ కెఎస్ రామారావు [illegible] తీసుకున్నారు.

**- భక్తి పారవశ్యంతో భక్తమార్కండేయ:** శు[illegible] దుర్గమ్మ ఆలయంలో కళా[illegible] భక్తమార్కండేయ హరికథాగానాన్ని కట్[illegible] నారాయణ భాగవతార్ శ్రావ్యంగా ఆ[illegible] భక్తజనాన్ని ఆకట్టుకున్నారు. ప్ర[illegible] మృదంగంతో సహకరించారు.

# నూతన ప్రభుత్వానికి సమతాదళ్ శుభాకాంక్షలు

**విజయవాడ, జూన్ 7, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి ఎస్ఎస్‌డి రాష్ట్రాధ్యక్షుడు పాలేటి మహేశ్వర రావు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియాస మావేశంలో ఆయనతో పాటు ఎస్ఎస్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు మాజీసైనికుడు మాట్లాడుతూ తెలుగుప్రజలు అందరూ గౌరవంగా చెప్పుకునేలా గొప్ప విజయాన్ని సాధించిన విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడుకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత 5ఏళ్ళ కాలంలో జగన్ ప్రభుత్వం ఎస్సిలపై పెట్టిన తప్పుడు కేసులు పెట్టిందని, వాటిపై విచారణ జరిపి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైసిపి నేతలు పాల్పడిన అక్రమ మైనింగ్‌లు, ఆర్థిక దోపిడీలపై, అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడుకు, పవన్ కళ్యాణ్‌లకు తమ సంపూర్ణసహకారం అందిస్తామన్నారు. అధికారంలోకి రాగానే ఎస్సి 27 పథకాలను తిరిగి కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యర్రం సుధీర్ కుమార్‌లతో పాటు సమతా సైనికులు పాల్గొన్నారు.


CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 19th June 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 05-06-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | NIDADAVOLU | KANAPATRUNI RAKESH | 7358972 | 1 | 143759.1 | 37.6 |
| 2 | NIDADAVOLU | DASARI RATHNA KUMARI | 7492058 | 1 | 88771.81 | 20.2 |
| 3 | NIDADAVOLU | DAIVALA SUBRAHMANYAM | 7507018 | 1 | 39788.28 | 8.3 |
| 4 | NIDADAVOLU | UTCHINTLA BALA DURGA AJAYA KUMAR | 7632989 | 1 | 22576.39 | 4.7 |
| 5 | NIDADAVOLU | MARISETTI DURGA BHAVANI | 7634102 | 1 | 88500.25 | 27.9 |
| 6 | NIDADAVOLU | DEVABHAKTUNI DINESH | 7674840 | 1 | 201670.06 | 43.7 |
| 7 | NIDADAVOLU | BHAVANA VENKATRAO | 7752806 | 1 | 10952.84 | 2.4 |
| 8 | NIDADAVOLU | PAPPULA SANJIVI | 7812845 | 1 | 53875.9 | 19 |
| 9 | NIDADAVOLU | PARVATHI LAKSHMI MUPPANABOINA | 7821101 | 1 | 764653.5 | 160.8 |
| 10 | ELURU | PAKALAPATI VENKATESH | 7320410 | 1 | 185464.17 | 39.7 |
| 11 | ELURU | KONDE VINAY KUMAR | 7328219 | 1 | 87815.04 | 19.2 |
| 12 | ELURU | POTHIREDDY RAMESH BABU | 7409210 | 1 | 68207.55 | 14.9 |
| 13 | ELURU | TELA SRIDEVI | 7410914 | 1 | 139385.13 | 30 |
| 14 | ELURU | KORADA SATISH | 7461924 | 1 | 29829.44 | 6.2 |
| 15 | ELURU | YELLAPU MEENA | 7481809 | 1 | 264563.34 | 55.5 |
| 16 | ELURU | MOHAMMAD SULTHANA BEGUM | 7518466 | 2 | 259559.7 | 65.3 |
| 17 | ELURU | CHAVAKULA RAVI | 7565032 | 1 | 328593.37 | 69.2 |
| 18 | ELURU | ELIKE RAJU | 7630480 | 1 | 104611.5 | 26.8 |
| 19 | ELURU | SAYILA PRASAD | 7648670 | 1 | 83879.9 | 18.1 |
| 20 | ELURU | ERUKULAPATI ARUNA | 7676706 | 1 | 669852.16 | 147.8 |
| 21 | ELURU | SAILA KOTESWARA RAO | 7693175 | 1 | 28499.39 | 6.3 |
| 22 | ELURU | BALE YOHANU | 7698962 | 1 | 176052.7 | 45 |
| 23 | ELURU | GANGINENI JNANA SAI SRI DURGA | 7734056 | 1 | 381529.02 | 97.7 |
| 24 | ELURU | MARADANI LAVANYA | 7815938 | 1 | 650996.44 | 135.5 |
| 25 | TADEPALLIGUDEM | DODDA SRINIVAS | 7430779 | 1 | 114851.04 | 27 |
| 26 | TADEPALLIGUDEM | KUNCHE NAGENDRABABU | 7527326 | 1 | 65138.66 | 13.6 |
| 27 | TADEPALLIGUDEM | MADDALA SATISH | 7532550 | 1 | 90937.1 | 23.3 |
| 28 | TADEPALLIGUDEM | SANJEEVI SAI | 7813628 | 2 | 286426.57 | 61 |
| 29 | TADEPALLIGUDEM | KONDEMPUDI RAMKUMAR | 7831832 | 1 | 75327.71 | 15.7 |
| 30 | AKIVIDU | MALLADI MOSHEN | 4737204 | 1 | 219216.25 | 45.8 |
| 31 | AKIVIDU | IRRINKI SATYANARAYANA | 7377731 | 1 | 310254.89 | 70 |
| 32 | AKIVIDU | INTI YESEBU YESEBU | 7379006 | 1 | 54941.94 | 11.5 |
| 33 | AKIVIDU | BALE CHINA ANTHARVEDHI | 7390026 | 1 | 107269.88 | 22.5 |
| 34 | AKIVIDU | DEVIREDDY PRASANNA ANJANEYA KUMAR | 7449960 | 1 | 254979.15 | 53 |
| 35 | AKIVIDU | KOLA SUDHARANI | 7581121 | 1 | 13924.66 | 2.9 |
| 36 | AKIVIDU | SALA VIMALA | 7628474 | 1 | 224042.94 | 48.9 |
| 37 | TANUKU | VADLURI VENKATA SATYA RAGHAVENDRA KUMAR | 7480671 | 1 | 60432.91 | 12.6 |
| 38 | TANUKU | RAMPALLI VENKATA SUBBA LAKSHMI | 7542337 | 1 | 2624349.52 | 501 |
| 39 | TANUKU | BONTHA MERCY | 7581614 | 1 | 67094.95 | 14 |
| 40 | TANUKU | CHIRAPA SRINIVAS | 7651327 | 1 | 925565.31 | 199 |
| 41 | TANUKU | PAMPANA SRINIVAS | 7658890 | 1 | 263654.59 | 52.5 |
| 42 | TANUKU | MAMGENA PALESWARA RAO | 7699844 | 1 | 140188.11 | 29.3 |
| 43 | TANUKU | KAKARLA PADMAVATHI | 7779429 | 1 | 39834.7 | 8.3 |
| 44 | TANUKU | SHEIK SATHAR BEEBI | 7783570 | 1 | 217822.68 | 45.3 |
| 45 | TANUKU | GUMMADI VIJAYA KUMAR | 7821103 | 1 | 29492.19 | 7.2 |
| 46 | TANUKU | ADDADA SRINIVASA RAJU | 7830738 | 1 | 389952.38 | 81.6 |
| 47 | TANUKU | ADDADA PADMA | 7830742 | 1 | 73507.89 | 15.3 |
| 48 | TANUKU | TANETI SATTI BABU | 7831067 | 1 | 20872.5 | 4.4 |
| 49 | DEVARAPALLI | MADICHARLA PRASADU | 7586508 | 1 | 126628.41 | 26.3 |
| 50 | DEVARAPALLI | KUREESETI ARUNAKUMARI | 7588991 | 3 | 322200.05 | 67.8 |
| 51 | DEVARAPALLI | KODAVALI PADMAVATHI | 7619838 | 1 | 112812.91 | 23.5 |
| 52 | DEVARAPALLI | KADALI JAGADEESH | 7658977 | 1 | 12540.66 | 2.9 |
| 53 | NARASAPUR | LAKKU VEERA VENKATA VARA PRASAD | 4746386 | 1 | 92809.07 | 19.3 |
| 54 | NARASAPUR | KANDIBOINA MOUNIKA PRIYA | 4754207 | 1 | 194394.01 | 40.5 |
| 55 | NARASAPUR | MYLABATHULA DAYANANDA RAJU | 7666009 | 1 | 352761.46 | 73.1 |
| 56 | NARASAPUR | BANDARU SHADRAK | 7738709 | 1 | 75545.96 | 15.7 |
| 57 | NARASAPUR | MOTUPALLI NAGA VENKATA PRASANNA GANESH | 7738939 | 2 | 1633051.04 | 339.3 |
| 58 | NARASAPUR | VALLABHU LAKSHMI | 7813481 | 4 | 756098.37 | 154.2 |
| 59 | NARASAPUR | PILLI MURTHY | 7823225 | 1 | 115804.66 | 24 |
| 60 | NARASAPUR | KURAGANTI DURGA DEVI | 7848824 | 1 | 1099903.5 | 268.4 |
| 61 | JUVVALAPALEM | ODUGU NAGARJUNA | 3828172 | 1 | 54442.32 | 11.5 |
| 62 | JUVVALAPALEM | VARIGETI JOSEPH RAJU | 4750603 | 1 | 36564.42 | 7.7 |
| 63 | JUVVALAPALEM | TIRIVEEDHI SUBBAIAH | 7817466 | 1 | 105641.38 | 22 |
| 64 | JUVVALAPALEM | SANAPATHI SIVA | 7829584 | 1 | 52323.24 | 11 |
| 65 | NARAYANAPURAM | MEDATHANI RAJESH | 7664959 | 1 | 52928.53 | 11 |
| 66 | NARAYANAPURAM | TANA ANJANEYULU | 7676241 | 1 | 20741.75 | 4.3 |
| 67 | NARAYANAPURAM | GADI SIVA KUMAR | 7782338 | 1 | 126852.96 | 26.3 |
| 68 | NARAYANAPURAM | VARA KALYAN | 7814828 | 1 | 13074.45 | 3.5 |
| 69 | NARAYANAPURAM | MEESALA CHINA RAMBABU | 7829803 | 1 | 48254.15 | 12.1 |
| 70 | VEERAVASARAM | THOLAPU VENKATA RAMA RAO | 4713966 | 1 | 138568.95 | 35.38 |
| 71 | VEERAVASARAM | BODAPATI SATYAVANI | 4730818 | 2 | 136892.54 | 28.68 |
| 72 | VEERAVASARAM | MALLLULA VENKATA RAMANA | 4734664 | 1 | 52281.54 | 11 |
| 73 | VEERAVASARAM | BANDARU NARASIMHA SWAMY | 7682946 | 1 | 257600.06 | 53.55 |
| 74 | VEERAVASARAM | ITTA SURIBABU | 7824812 | 1 | 117708.1 | 29.9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

WEST GODAVARI | 08June 2024


# 19 నుంచి 'మట్కా' షూటింగ్



మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ మేడిన్ పాన్ - ఇండియన్ మూవీ మట్కా. పలాస ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వంలో రజనీ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి వైర ఎంటర్ టైన్‌మెంట్స్ పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ఈ మూవీని హ్యూజ్ కాన్వాస్‌పై హైబడ్జెట్, టాప్ టెక్నికల్ వాల్యూస్‌తోరూపొందిస్తున్నారు. జూన్ 19 నుంచి మట్కా కొత్త షూడ్యూల్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో మ్యాసీవ్ సెట్ నిర్మిస్తున్నారు. వరుణ్‌తేజ్ 4డిఫరెంట్‌లలో కనిపించనున్న ఈచిత్రం మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు, యావత్ దేశాన్ని కదిలించిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా కథ డిఫరెంట్ టైమ్స్‌లో సెట్ చేయబడింది. త్వరలో మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లు మేకర్స్ తెలియజేస్తాయి. వరుణ్‌తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఓపెనింగ్ బ్రాకెట్ టీజర్ విడుదల చేయగా దానికి అద్భుతమైన స్పందన వచ్చింది. టీజర్ సినిమా ప్రిమైజ్‌ని అద్భుతంగా చూపింది. నవీన్‌చంద్ర, పి.రవిశంకర్ వంటి కొన్ని ముఖ్యమైన పాత్రలను పరిచయం చేసింది. ఈ చిత్రానికి ఎ కిషోర్‌కుమార్ సినిమాటోగ్రాఫర్, జివి ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ డైరెక్టర్, కార్తీకశ్రీనివాస్ ఆర్ఎడిటర్. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో వరుణ్‌తేజ్ సరసన నోరాఫతేహి, మీనాక్షి చౌదరి నటిస్తున్నారు.

# శర్వారి ప్రధాన పాత్రగా 'ముంజ్యా'లో బాహుబలి కనెక్షన్

శర్వారి ప్రధాన పాత్రలో నేష్ విజన్ బ్లాక్ బస్టర్ హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా 'ముంజ్యా' అనే చిత్రం రాబోతోంది. ఈ చిత్రంలో సత్యరాజ్ ప్రముఖ పాత్రను పోషించారు. ఇక బాహు బలితో కట్టప్పగా ఫేమస్ అయిన సత్యరాజ్‌తో పని చేసిన అనుభవం గురించి శర్వారి చెబుతూ ఎంతో ఎగ్జైట్ అయ్యారు. ఎస్ఎస్ రాజమౌళి అంటే నాకు ఎంతో ఇష్టం. ఆయన తీసిన బాహుబలికి వీరాభిమానిని. ఈ మూవీని ఎన్నోసార్లు చూశాను. ఇక ఈ చిత్రంలో కట్టప్పగా చేసిన సత్యరాజ్ గారితో స్క్రీన్‌షేర్ చేసుకోబోతోన్నానని తెలియడంతో ఎంతో సంతోషించాను. సెట్‌లో మొదటి రోజు నుండి సత్యరాజ్ అంకిత భావం, నైపుణ్యాన్ని చూసి ఆశ్చర్యపోయాను. ఆయన్నుంచి చాలా నేర్చుకున్నాను. సత్యరాజ్ సర్‌ని సెట్‌లో చూడడంతో ప్రతిరోజు యాక్టింగ్ వర్క్‌షాప్‌కు హాజరైనట్లుగా ఉంది. అతని బహుముఖ ప్రజ్ఞ, సహనం పరిపూర్ణ ప్రతిభ అన్నింటినీ మించిపోయింది. అది కామిక్ సీన్ అయినా లేదా ఇంటెన్స్ మూవెంట్ అయినా, సత్యరాజ్ సర్ ఎంతో సెటిల్డ్‌గా ప్రతి సన్నివేశానికి జీవం పోశారు. ఆయనతో కలిసి మళ్లీ పని చేయాలని ఉంది. అలాంటి అవకాశం మళ్లీ వస్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు. దినేష్ విజన్ సమర్పణలో, ఆదిత్యసర్పోత్దార్ దర్శకత్వం వహించిన ముంజ్యా చిత్రాన్ని దినేష్‌విజన్, అమర్‌కౌశిక్ నిర్మించారు. 2024 జూన్ 7న ఈ చిత్రం థియేటర్లలోకి రాబోతోంది.



# 10న 'కల్కి 2898 ఎడి' ట్రైలర్



ది వెయిట్ ఈజ్ ఫైనల్లీ ఓవర్! అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె అండ్ దిశాపటానీ నటించిన సైన్స్ ఫిక్షన్ మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 ఎడి' ట్రైలర్ 10 జూన్ 2024న రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్‌లో బిఅండ్‌బి బుజ్జి ప్రిల్యూడ్ విడుదల తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఈ ఫ్యూచ రిస్టిక్ ఎక్స్‌ట్రావగంజ్ ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'ఏ న్యూ వరల్డ్ అవైట్స్ కల్కి 2898 ఎడి ట్రైలర్ ఆన్ జూన్ 10 ట్రైలర్ రిలీజ్ డేట్‌ని కొత్త పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. పోస్టర్‌లో మనం భైరవను చూడవచ్చు. ప్రభాస్ పర్వతశిఖరంపై నిలబడి ఆకాశంవైపు చూస్తూ కనిపించిన పోస్టర్ అదిరి పోయింది. పోస్టర్‌పైరాసిన 'ఎవ్రీథింగ్ ఈస్ అబౌట్ టు ఛేంజ్' క్యాప్షన్ మరింత క్యూరియా సిటీని పెంచింది. విజనరీ ఫిల్మ్ మేకర్‌నాగ్ అశ్విన్ దర్శకత్వంలో విజువల్ వండర్‌గా రూపొందిన 'కల్కి2898 ఎడి' ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ సహా నటిస్తున్నారు.

# 'సత్యభామ' లో కొత్త కాజల్‌ను చూస్తారు

'గూఢచారి', 'మేజర్' చిత్రాలతో ప్రతిభగల దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు శశికిరణ్ తిక్క. ఆయన ప్రెజెంటర్, స్క్రీన్ ప్లే రైటర్‌గా వర్క్ చేసిన మూవీ 'సత్యభామ'. 'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా అవురమ్‌ఆర్ట్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మించింది. శ్రీనివాసరావు తక్కలపల్లి, బాబీ తిక్క ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరించారు. 'సత్యభామ' సినిమాకు సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. రేపు ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న నేపథ్యంలో మూవీ హైలెట్స్ తెలిపారు. చిత్ర సమర్పకులు, స్క్రీన్ ప్లే రైటర్ శశికిరణ్ తిక్క. 'సత్యభామ' సినిమా ప్రీమియర్స్ వేశాం. చూసిన వాళ్ల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. యూకేలో ఉండే మా మిత్రులు రమేష్, ప్రశాంత్ చెప్పిన కథతో ఈ సినిమా జరుగుతోంది. అది పూర్తయ్యాక సెట్స్ మీదకు తీసుకెళ్లాలని అనుకున్నాం. కాజల్‌కి 'సత్యభామ' కథ చెప్తే ఆమెకు వెంటనే నచ్చింది. అలా ప్రాజెక్ట్ బిగిన్ అయ్యింది. నాకు దర్శకుడిగా చేయాల్సిన ప్రాజెక్ట్స్ ఉన్నాయి. నా స్క్రిప్ట్స్ ప్రిపేర్ చేసుకుంటున్నాను. అందుకే 'సత్యభామ' సినిమాకు దర్శకత్వం వహించాలేదు. పైగా మా అవురమ్ ఆర్ట్‌పై మరిన్ని మూవీస్ చేయాలనుకున్నాం. కాను ప్రొడ్యూసర్‌గా అనుభవం రావాలి. డైరెక్షన్ ప్రొడక్షన్‌తో పాటు ఎడిటింగ్ కూడా చేయాలని ఉంది. మూవీ ప్రెజెంటర్‌గా సినిమా మేకింగ్‌లో మరో కోణాన్ని చూశాను. దర్శకుడిగా నేను ప్రొడక్షన్ కాస్ట్‌ను చెప్పినంతలో చేస్తాననే పేరుంది. ఇప్పుడు 'సత్యభామ' నిర్మాతగా అనుభవాలు ఎలా ఉంటాయో తెలిసింది. ఓవరాల్ ప్రొడక్షన్స్ సైడ్ చాలా విషయాలు నేర్చేకున్నాను. సినిమా మేకింగ్‌ను వైడ్ యాంగిల్ నుంచి తెలుసుకున్నా. దర్శకత్వం అమ్మలాంటి పని అయితే నిర్మాతగా ఉండటం నాన్న లాంటి బాధ్యత. ఆమె అలసిపోయి ఉండటం ఎప్పుడూ చూడలేదు. షూటింగ్ టైమ్‌లో ఆమె ఎనర్జీ మా అందరికీ ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చేది. ఈ సినిమాలో కాజల్‌చేసిన యాక్షన్ సీక్వెన్సులు చాలా స్పెషల్. అవి ప్రేక్షకులు అలరిస్తాయి. ముఖ్యంగా ఎమోషన్ ఈ మూవీలో ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది. ఎన్నో పోలీస్ స్టోరీస్ వచ్చినా ఎమోషనల్‌గా 'సత్యభామ' స్పెషల్‌గా ఉంటుంది. ఈ రోజు ఆడియెన్స్‌కు తగినట్లు ఫ్రెష్ స్టోరీ టెల్లింగ్‌తో ఉండబోతోంది. దర్శకుడు సుమన్ చిక్కాల, నేను, శ్రీచరణ్ పాకాల మేమంతా ఫ్రెండ్స్. కలిసే మూవీస్ చేస్తూంటాం. 'సత్యభామ' సినిమాకు కూడా అలాగే టీమ్ వర్క్ చేశాం. దర్శకుడిగా సుమన్ వర్క్ ఆకట్టుకుంటుంది. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా మా మూవీ ఉంటుంది. అయితే రెగ్యులర్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్‌లా కేవలం కేసును క్లూలలతో పట్టుకోవడం కాకుండా కథలో ఎమోషన్ బాగా వర్కవుట్ అయింది. ఫస్ట్ మేము రిలీజ్‌చేసిన సత్యభామ గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి నుంచి సీన్స్‌లో కొన్ని ఛేంజేస్ చేశాం. హీరోయిక్ మూవ్‌మెంట్స్ ఈ సినిమాలో ఉంటాయి. అయితే అవి కావాలని పెట్టినట్లు కాకుండా సహజంగా కథ జర్నీలో భాగంగా వస్తుంటాయి. కాజల్ అరవై సినిమాల్లో నటించింది. సత్యభామలో కొత్తకాజల్‌ను ప్రేక్షకులు చూస్తారు. 'సత్యభామ' మూవీలో కాజల్ కాకుండా నవీన్‌చంద్ర, ప్రకాష్ రాజ్, నాగినీడు, హర్షవర్ధన్, రవివర్మ ఇలా మంచి కాస్టింగ్‌కీ రోల్స్ చేశారు. వీళ్లకాకుండా కొందరు కొత్తవాళ్ల నటించారు. వాళ్లకు ఈ సినిమా రిలీజ్ అయ్యాక మంచి పేరొస్తుంది. ఈ సినిమా టీమ్ చాలా హార్డ్‌వర్క్ అని చెప్పాలి. మేమంతా కలిసే పని చేస్తూ వచ్చామన్నారు.



\- మూవీ ప్రెజెంటర్, స్క్రీన్‌ప్లేరైటర్ శశికిరణ్ తిక్క

# 'బర్త్‌డే బాయ్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

ఇప్పుడు రొటిన్ కథలకు కాలం చెల్లింది. అందుకే ఇప్పుడు కొత్త వాళ్ల కొతనత కంటెంట్‌తో వైవిధ్యమైన అప్రోచ్‌తో సినిమాలు తీస్తూ కంటెంట్ ఈజ్ కింగ్ అని నిరూపిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అదే కోవలో మరో విభిన్నమైన ఎంటర్‌టైనర్ రాబోతోంది. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్య పాత్రల్లో నటిస్తున్న చిత్రం ది బర్త్ డే బాయ్. బొమ్మ బొరుసా పతాకంపై నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను శుక్రవారం విడుదల చేశారు. మేకర్స్ ఇద్దరూ ఫ్రెండ్స్ మాట్లాడుకుంటున్న ఫన్ని సంభాషణతో ఈ టైటిల్ గ్లింప్స్ ప్రారంభమై చిత్రంలో పాత్రలను పరిచయం చేస్తూ ఓపెన్ అవుతుంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియ చేస్తూ ఇదొక కామోడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ఎంఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిం చాం. ఈ సినిమా సహజత్వం కోసం సింక్ సౌండ్ వాడాం. కంటెంట్‌తో పాటు మంచి టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం వుండబోతుంది. ఒకమంచి క్వాలిటీ సినిమాను తెలుగు ప్రేక్షకులకుఅందించడానికి ప్రయత్నించాం. తప్పకుండా చిత్రం అందరికీ నచ్చుతుందనే నమ్మకం.





# 'మనమే' బ్యూటీఫుల్ ఎంటర్‌టైనర్

'మనమే' ఫ్యామిలీస్ అందరినీ ఎంటర్‌టైనర్ చేస్తుంది. ఇందులో డౌట్‌లేదు. డైరెక్టర్ మారుతి 'మనమే' సినిమా నాకు పెద్ద డ్రీం. ఆడియన్స్ గ్రేట్ ఎక్స్‌పీరి యన్స్, ఎనర్జీని ఫీల్‌అవుతారు.

మూవీ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య ఛార్మింగ్‌స్టార్ శర్వా తన ల్యాండ్ మార్క్ 35వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్‌ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్‌బజ్‌ని క్రియేట్ చేశాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ శర్వాకు 'ఛార్మింగ్ స్టార్ 'టైటిల్ ఇచ్చారు. ఈ మేరకు రూపొందిన స్పెషల్ మీడియాను ఈవెంట్‌లో ప్రజెంట్ చేశారు. ఈ వేడుకలో స్టార్ డైరెక్టర్స్ మారుతి, శివ నిర్వాణ, సాయిరాజేష్, కిషోర్ తిరుమల అతిథులుగా పాల్గొన్నారు. ఛార్మింగ్ స్టార్ శర్వా మాట్లాడుతూ, స్వామి శరణం. అందరికీ నమస్కారం. ఇకనుంచి అన్ని మంచి రోజులే శ్రీరామ్ మనమే కథ ఎప్పుడో చెప్పారు. యాక్చువల్లీ నేను వేరే కథ చేయాలి. అయితే వరుసగా సీరియస్ సినిమాలు చేసేస్తున్నానని నాకే అనిపించింది. అందరూ కనబడినపుడు మహానుభావుడు ఎక్స్‌ప్రెస్ రాజా, రన్‌రాజా రన్ లాంటి ఎంటర్‌టైనర్స్ చేయమని కోరేవారు. నాకు ఎప్పుడూ కొత్తగా చేయాలనే వుంటుంది. కథల్లో క్యారెక్టరైజేషన్ కొత్తగా వుంటుంది. మనమేలో అలాంటి కొత్త క్యారెక్టరైజేషన్ వుంది. మంచి కథ చేయాలి, ఎంటర్‌టైనింగ్‌గా వుండాలని అనుకున్నాం. అన్నీ సినిమాలు కాదని ఈ సినిమాని ఎంచుకోవడానికి కారణం ఒక బ్యూటీఫుల్ పాయింట్ టైం గురించి. మనిషికి ఇవ్వగలిగే ఓ మంచి గిఫ్ట్ టైం. ఆ సినిమా శ్రీరామ్‌ఆదిత్య ఈపాయింట్ చక్కగా చెప్పారు. ఈ సినిమా ఖచ్చితంగా బ్లాక్‌బస్టర్ అయ్యి తీరుతుంది. ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం. మనసెలబ్రేషన్స్ స్టార్ట్ చేశాం. ఇది కంటిన్యూ చేస్తూ.. మనమే గ్రేట్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌గా అలరిస్తుంది. ఈ సినిమా అద్భుతంగా వచ్చింది. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, శర్వా డార్లింగ్ నిన్న గెలిచింది. ఫ్యామిలీ అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుందడంలో డౌట్ లేదు. కృతి ఈ సినిమా ప్రొడ్యూసర్ బాధ్యత తీసుకుని గొప్పగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం ఆనందంగా ఉంది. ఈ సినిమా అందరికీ చాలా పెద్ద ఫిల్మ్ అవుతుంది. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కృతి మాట్లాడుతూ,మనమే నా ఫస్ట్ ప్రాజెక్ట్. ఈ సినిమా చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. డైరెక్టర్ శ్రీరామ్‌ఆదిత్య మాట్లాడుతూ.. మనమే సినిమా నాకు పెద్ద డ్రీం. ఆ డ్రీంని ఆచీవ్ చేయడానికి సపోర్ట్ చేసిన రైటింగ్ టీమ్, లిరిక్ రైటర్స్, నా డైరెక్షన్ డిపార్ట్మంట్, ప్రొడక్షన్ టీం అందరికీ థ్యాంక్స్. ఇది చాలా స్పెషల్ ఫిల్మ్. టీం అందరికీ థ్యాంక్స్. హీరోయన్ కృతిశెట్టి మాట్లాడుతూ, శర్వాతో సినిమా చేస్తున్నానని మా ఫ్రెండ్స్‌కి చెబితే ఫుల్ ఫ్యామిలీతో వెళ్లి చూస్తామన్నారు. ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తోపాటు యూత్ కూడా శర్వాతోకనెక్ట్ అవుతారు. పేరేంట్స్‌తో వచ్చి చూడండి. చాలా ఫీల్‌గుడ్ సినిమా ఇది. శర్వాగారు అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ప్రొడ్యూసర్ వివేక్ కూచిబొట్ల మాట్లాడుతూ, మనమే చాలా మంచి సినిమా శర్వా, కృతి, సీరత్, అయేషా అందరూ బాగా చేశారు. అందరికీ థ్యాంక్స్. ఈ సినిమా చాలా పెద్ద హిట్ అవుతుంది అన్నారు.





పాయల్ రాజ్‌పుత్ నయా లుక్

# 'యేవమ్' ట్రైలర్ సూపర్

హీరోయిన్ చాందిని చౌదరి, వశిష్టసింహా, భరత్‌రాజ్, ఆషురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతలూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్‌గోపరాజు నిర్మాతలు. ఈ సినిమా ట్రైలర్‌ని డైనమిక్ అనిల్ రావిపూడి రిలీజ్ చేసారు. ఈ సందర్భంగా..చాందినిచౌదరి మాట్లాడుతూ, ముందుగా మీడియాకి థ్యాంక్స్, ట్రైలర్ చూపించగానే డైరెక్టర్ అనిల్‌రావిపూడి చాలా ఎక్సైట్ అయ్యి లాంచ్ చేసినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. 'యేవమ్' అనేది మంచి క్రైమ్ థ్రిల్లర్ సినిమా. జూన్ 14న రిలీజ్ అవుతుంది. నేను మొదటిసారి పోలీస్ ఆఫీసర్ రోల్ చేస్తున్నాను. సైకలాజికల్ ఎమోషన్స్ చాలా ఉంటాయి. ఏ సినిమా అయినా ప్రేక్షకులు చూస్తున్నప్పుడు కొన్ని కొన్ని పాయింట్స్ ప్రీడిక్ట్ చేస్తారు. కానీ ఈ సినిమా వాళ్ల ఏం అనుకున్నా దానికి భిన్నంగా అవుతుంది. అవన్నీ ప్రేక్షకులకి చాలా హై ఇస్తాయి. కథ వికారాబాద్‌లో జరుగుతుంది. తెలంగాణ కల్చర్‌కి సంబంధించిన ఎలిమెంట్స్ కూడా ఉంటాయి. డైరెక్టర్ ప్రకాష్ దంతూలూరి మాట్లాడుతూ, ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించి క్యారెక్టర్ పోస్టర్స్‌ని రిలీజ్ చేశాం. ప్రతి క్యారెక్టర్‌కి ఒక్కో ట్యాగ్‌లైన్ క్యారెక్టర్‌కి సరిపడా ఇచ్చాం. ఈ 4 విభిన్నమైన క్యారెక్టర్స్, వారి వ్యక్తిత్వాలు ఒక అనుకోని పరిస్థితిలో కలుసుకుని అక్కడ నుండి ప్రయాణం మొదలు పెడితే ఎమవుతుంది అనే థ్రిల్లింగ్ పాయింట్‌తో నడిచే కథ. నరేషన్ చాలా యునిక్‌గా ఉంటుంది. చాలా మంది అడిగారు. ఈ కథ పేరు 'యేవమ్' అంటే ఏంటి? ఇది తెలుగా? హిందా? సంస్కృతమా అని. 'యేవమ్' అంటే ఇది 'ఇలా జరిగింది' అని. ఈ నాలుగు క్యారెక్టర్స్ జర్నీలో కొన్ని టర్నింగ్ పాయింట్స్ ఉంటాయి. ఏది మంచి ఏదో చెడు? ఎవరు మంచి ఎవరు చెడ్డ? అనే నోటుని మేము ప్రేక్షకులకే క్లైమాక్స్ అప్పుడు వదిలేస్తున్నాం. జూన్ 14న రిలీజ్ అవుతుంది. హీరో భరత్‌రాజ్ మాట్లాడుతూ, నేను అభిరామ్ అనే పాత్ర పోషించాను. మా ట్రైలర్ లాంచ్ చేసిన అనిల్ రావిపూడి చాలా థ్యాంక్స్. మాది థ్రిల్లర్ కాబట్టి ఏ చిన్న విషయం బయిటికి చెప్పినా కూడా కథ తెలిసే ఛాన్స్ ఉంది. అందుకని నేను ఏం చెప్పలేను ఇప్పుడు కాని చాలా ఈ థ్రిల్లర్‌లో చాలా హై వస్తుంది. ఇంటెలిజెంట్‌గా ఉంటుంది. మా రొలెస్‌తో మీరు తెలియకుండా ఇంటరాక్ట్ అవుతారు అని అన్నారు.



# అందరి నమ్మకాన్ని నిలబెట్టిన 'భజే వాయువేగం'

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా 'భజే వాయు వేగం' ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్‌టైసన్ కీలకపాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి, ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్‌కుమార్ రాజు.పి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. రీసెంట్‌గా వరల్డ్ వైడ్‌గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చిన 'భజే వాయు వేగం' సినిమా అన్నిచోట్ల నుంచి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని సక్సెస్ ఫుల్‌గా రన్‌అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం హైదరా బాద్‌లో థ్యాంక్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైలాగ్ రైటర్ మధుశ్రీనివాస్ మాట్లాడు తూ, 'భజే వాయువేగం' సినిమాకు మంచి సక్సెస్ అందించిన ప్రేక్షకులకు థ్యాంక్స్. మంచి సినిమా తనను తానే నిలబెట్టు కుంటుంది. తనను తానే ప్రూఫ్ చేసుకుంటుందనేందుకే ఈ సినిమా ఫలి తమే నిదర్శనం. టీమ్ అందరికీ కంగ్రాట్స్ అన్నారు. బీజేఎం అందించిన కపిల్‌కుమార్ మాట్లాడుతూ, 'భజే వాయువేగం' సినిమా మీ టీమ్ అందరికీ ఎన్నో మంచి ఎక్స్‌పీరియన్స్‌లు మిగిల్చింది. భజేవాయువేగం మ్యూజిక్‌కు మంచి పేరు రావడం హ్యాపీగా ఉంది అన్నారు. ఎడిటర్ సత్యజి మాట్లాడుతూ, నేను, డైరెక్టర్ ప్రశాంత్ ఫ్రెండ్స్. యూవీలో రన్‌రాజా రన్ నుంచి వర్క్‌చేస్తున్నాం. 'భజే వాయువేగం'తో డైరెక్టర్ ప్రశాంత్ హిట్ రావడం నాకుఎంతో ఆనందాన్నిచ్చింది. మా అందరికీ సపోర్ట్ ఇచ్చిన యూవీ సంస్థకు థ్యాంక్స్ చెబుతున్నామన్నారు. యాక్టర్ రాహుల్ టైసన్ మాట్లాడుతూ, 'భజే వాయు వేగం' సినిమాకు విజయాన్ని అందించినప్రేక్షకులకు థ్యాంక్స్. నాకే ఇలాంటి మంచి మూవీలో అవకాశం ఇచ్చిన యూవీ సంస్థకు థ్యాంక్స్. భజేవాయువేగం సినిమా టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా అన్నారు. దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ, 'భజేవాయువేగం' మంచి సినిమా కాబట్టే ప్రేక్షకులు తమ మౌత్‌టాక్‌తో అందరికీ తెలియజేసేలా చేశారు.



# లోక్‌సభ ఎంపిల వేతనం, అలవెన్స్‌లు



**న్యూఢిల్లీ, జూన్ 7:** లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాయి. మరో రెండురోజుల్లో కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరబోతోంది. ఈ ఎన్నికల్లో ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎన్‌డిఎ కూటమికి 292 సీట్లు రాగా, ఇండియా కూటమికి 232 సీట్లు వచ్చాయి. ఇక కొత్తగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇక వారికి ఢిల్లీలో కేంద్రం అన్నిరకాల సదుపాయాలనూ కల్పిస్తుంది. ప్రతి ఎంపి నెలకు రూ. లక్ష జీతం, వసతి, ఉచిత విదేశీ ప్రయాణాలు.. సహా ఇతర అలవెన్సెస్‌లు పొందుతారు. ఈ నేపథ్యంలో ఎంపిల జీతాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రతి ఎంపి నెలకు రూ. లక్ష జీతం అందు కుంటారు. నియోజకవర్గ అలవెన్సెస్ కింద నెలకు రూ. 70వేలు, ఆఫీస్ ఖర్చుల కింద నెలకు మరో 60వేలు కూడా ప్రతి ఎంపికి చెల్లిస్తారు. ఇందులో స్టేషనరీ, టెలికమ్యూనికేషన్ సిబ్బంది జీతాలు మొదలైనవి ఉంటాయి. ఇవే కాకుండా.. పార్లమెంటరీ సెషన్‌ల సమయంలో ఎంపిలకు రోజుకు రూ. 2వేలు అదనంగా చెల్లిస్తారు. యేడాదిలో 34సార్లు ఎంపితోపాటు ఆయన భార్యకు ఉచిత విమాన ప్రయాణం కల్పిస్తారు. అధికారిక, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉచిత ఫస్ట్‌క్లాస్ రైలు ప్రయాణం కూడా చేయొచ్చు. ఇక రోడ్డు రవాణా అయితే, కిలోమీటరుకు రూ. 16 చొప్పున చెల్లిస్తారు. ఎంపిలకు ఐదేళ్ల పదవీకాలంలో కేంద్రప్రభుత్వం అద్దెరహిత వసతి కల్పిస్తుంది. సీనియారిటీని బట్టి బంగ్లాలు, ఫ్లాట్లు, హాస్టల్ గదుల్లో ఫ్రీగా ఉండే వెసులుబాటు ఉంటుంది. అధికారిక వసతి వద్దకున్న వారు నెలకు రూ. 2,00,000 గృహ భత్యాన్ని క్లెయిమ్ చేసుకునే వీలుంటుంది. ఎంపిలు, వారి కుటుంబసభ్యులు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సిజిహెచ్‌ఎస్) కింద ఆరోగ్య సేవలు ఉచితంగా పొందవచ్చు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు, ఈ పథకం కింద వచ్చే ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ వైద్య సేవలను ఉచి తంగా పొందొచ్చు. పదవి కోల్పోయిన తర్వాత మాజీ ఎంపిలకు ఒక్కొక్కరికి నెలకు రూ.25వేల పింఛన్ వస్తుంది. ప్రతియేడాది నెలకు రూ.2,000 ఇంక్రిమెంట్ కూడా పొందుతారు. మూడు టెలిఫోన్లను ఉపయోగించుకోవచ్చు. వాటిని తనకు ఇష్టమైనచోట యేడాదిలో ఎంపిలకు 1,50,000 టెలిఫోన్ కాల్స్ ఫ్రీ.వారు తమ నివాసాలు, కార్యాలయాల్లో ఉచిత హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్‌లనుకూడా పొందుతారు. యేటా 50,000 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్, 4,000 కిలోలీటర్ల వరకు ఉచిత నీరు అందిస్తారు.



## క్షమాపణలు కోరిన బ్రిటన్ ప్రధాని రిషి సునాక్

### డి డే సంబరాల నుంచి అర్ధాంతరంగా వెనుదిరిగినందుకు..

**లండన్, జూన్ 7:** బ్రిటన్ ప్రధాని రిషిసునాక్ క్షమాపణలు కోరారు. డి డే సంబరాల నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయినందుకు సారీ చెప్పారు. తప్పు జరిగినట్లు ఆయన అంగీకరించారు. ఫ్రాన్స్‌లోని నార్మాండీలో జరుగుతున్న డి డే సెలబ్రేషన్‌లో పాల్గొనేందుకు వెళ్లిన రిషి సునాక్.. అకస్మాత్తుగా ఆ కార్యక్రమంలో పాల్గొనకుండానే మళ్లీ స్వదేశానికి పయనం అయ్యారు. అయితే ఓ టివికి ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయనపై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రిషి సునాక్ క్షమాపణలు కోరారు. ప్రతి ఇంటి నుంచి సుమారు రెండు వేల పౌండ్ల పన్ను వసూలు చేయనున్నట్లు ఇటీవల రిషి సునాక్ పేర్కొన్న నేపథ్యంలో విపక్షాల నుంచి ఆయన తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొంటున్నారు. అయితే తాను ఆ అంశంపై అబద్ధం చెప్పలే దంటున్నారు. బ్రిటన్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

# రష్యా నదిలో మునిగి నలుగురు భారతీయ వైద్య విద్యార్థులు మృతి



**మాస్కో, జూన్ 7:** రష్యాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ ప్రాంతంలోని ఓ నదిలో నలుగురు భారతీయ వైద్య విద్యార్థులు కొట్టుకుపోయారు. వీరిలో ఒకరి మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది వెలికితీయగా మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని యరోస్లావ్ ది వైస్ నోవోగొరోడ్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్న కొందరు భారతీయ విద్యార్థులు ఈ నెల 5న తమకు సమీపంలోని వోల్ఖోవ్ నది ఒడ్డున వాకింగ్‌కు వెళ్లారు. వారు నడుస్తుండగా ఓ విద్యార్థిని ప్రమాదశాత్తూ నీటిలోకి జారిపడింది. ఆమెను కాపాడేందుకు నలుగురు విద్యార్థులు నదిలోకి దిగారు. ఈ ప్రయత్నంలో ముగ్గురు కొట్టుకుపోగా ఓ అమ్మాయిని స్థానికులు కాపాడారు. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, రెస్క్యూ సిబ్బంది తక్షణమే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇందులో ఓ విద్యార్థి మృతదేహాన్ని గుర్తించగా.. మిగతా మృతదేహాల కోసం గాలిస్తున్నారు. మృతులను హర్షల్ అనంత్‌రావు, జీషన్ పింజారీ, జియా పింజారీ, మాలిక్ మహమ్మద్ యాకూబ్‌గా గుర్తించారు. వీరిలో జీషన్, జియా, హర్షల్‌ది మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లా. ఆ జిల్లా కలెక్టర్ ఆయుష్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల మృతిని ధ్రువీకరించారు. వారి మృతదేహాలను భారత్‌కు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంపై సెయింట్‌పీటర్స్‌బర్గ్‌లోని భారత దౌత్యకార్యాలయం స్పందించింది. ఇది దురదృష్టకర ఘటన అని, బాధిత కుటుంబాలకు అన్నివిధాలా సాయమందిస్తామని తెలిపింది.

# పరువు నష్టం కేసులో రాహుల్‌కు బెయిల్



**బెంగళూరు, జూన్ 7:** కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి పరువునష్టంకేసులో శుక్రవారం కర్ణాటక కోర్టు బెయిల్ మంజూరుచేసింది. ఈనెల ఒకటవ తేదీ 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌ఎదుట హాజరుకావాలనిమేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీచేయడంతో శుక్రవారం రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. అంతకుముందు ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికెశివకుమార్‌లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈకేసులోప్రధానంగా కర్ణాటక ప్రదేశ కాంగ్రెస్ కమిటీ విడుదలచేసిన అవినీతి రేట్‌కార్డ్ ప్రకటనలపై బిజెపి తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వశాఖల్లో వివిధపోస్టులు భర్తీ, బదలీలకు సంబంధించి స్పష్టమేన రేట్లు, కమిషన్లు బిజెపి ప్రభుత్వం నిర్ణయించిందని కెపిసిసి ఆరోపించింది. ఈప్రకటనలపై బిజెపి స్పందించి అవాస్తవమని కొట్టివేసింది. ఇదంతా ఊహాజనితమేనని కాంగ్రెస్‌పై ధ్వజమెత్తింది. డబుల్ ఇంజన్ సర్కార్ అన్న తమ నినాదాన్ని వక్రీకరించి ట్రబుల్ ఇంజన్ సర్కార్‌గా ప్రచారం చేసారని, బిజెపి ప్రతిష్టను దిగజార్చేవిధంగా కాంగ్రెస్ ప్రకటనలు ఇచ్చిందన్నారు. జూన్ ఒకటవ తేదీ కోర్టు గాంధీ దాఖలుచేసిన దరఖాస్తును పరిశీలించి ఆయన వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. దీనితో రాహుల్ ఏడో తేదీ ఇతర నేతలందరితో కలిసి వచ్చి న్యాయమూర్తిఎదుట హాజరయ్యారు. గత ఏడాది జూన్ నెలలో బిజెపి ఫిర్యాదు దాఖలుచేస్తూ బిజెపిప్రతిష్టను వక్రీకరించేవిధంగా 2023 మే ఐదో తేదీ ప్రకటనలు ప్రధాన దినపత్రికల్లో ఇచ్చారని, అవినీతి రేట్‌కార్డ్ శీర్షికన బిజెపిబసవరాజ్‌బొమ్మై ప్రభుత్వాన్ని 40శాతం కమిషన్ సర్కారుగా ప్రచారంచేసి పార్టీని అప్రతిష్టపాలు చేసారని బిజెపి పరువు నష్టంకేసు దాఖలు చేసింది.


# బెంగళూరు విమానాశ్రయంలో 9 కిలోల బంగారం స్వాధీనం

**బెంగళూరు, జూన్7:** బెంగళూరులోని విమానాశ్రయాల్లో రెండు వేర్వేరు ఘటనల్లో కస్టమ్స్ అధికారులు 9 కిలోల బంగారాన్ని పట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 6.29 కోట్ల విలువైన 9 కిలోల బంగారాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ స్వాధీనం చేసుకున్నట్లుగా అధికారులు వెల్లడించారు.



బ్యాంకాక్ నుంచి బెంగళూరు వస్తున్న విమానంలో అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్నట్లుగా అధికారులకు సమాచారం అందింది. దీంతో వారు అప్రమత్తమై బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన థాయ్ ఎయిర్‌వేస్ విమానంలో తనిఖీలు నిర్వహించారు. విమానంలోని ఓ మూలలో దాచిన ఓ హ్యాండ్ బ్యాగ్‌లో రూ.4.77 కోట్ల విలువైన 6.834 కిలోల బంగారు బిస్కెట్లను డిఆర్‌ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్ లోపల ఉన్న ఆధారాల ద్వారా దానిని విమానంలో వదిలివేసిన ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్నారు. ఈ విచారణలో భాగంగా బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లుగా వారు అంగీకరించారన్నారు. మరో ఘటనలో బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దుబాయ్ నుంచి వచ్చిన ఎమిరేట్స్ విమానంలో రూ.1.52కోట్ల విలువైన 2.18కిలోల బంగారాన్ని డిఆర్‌ఐఅధికారులు స్వాధీనంచేసు కున్నారు. దీనిని విమానంముందు భాగంలోని లావెటరీలోదాచి తరలిస్తున్నారని అధికారులు తెలిపారు.

# కంగనను కొట్టిన కానిస్టేబుల్ సస్పెన్షన్



## అరెస్టు చేసిన పోలీసులు

### రైతులను కించపరిచిందనే కొట్టా..

**న్యూఢిల్లీ, జూన్ 7:** బాలివుడ్‌నటి ఎంపి కంగనా రనౌత్‌ను ఎయిర్‌పోర్టులో చాచి లెంపకాయ కొట్టిన సిఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్ కుల్వీందర్‌కౌర్‌ను అధికారులు సస్పెండ్‌చేసారు. అంతేకాకుండా ఆమెను అరెస్టు చేసారు. ఈసందర్భంగా ఆమె తన సోషల్‌మీడియా ఖాతాలో చేసిన పోస్టు వైరల్ అయింది. ఈ ఉద్యోగం పోతుందని తాను భయపడటంలేదని, ఇలాంటి ఉద్యోగాలు వేలు వచ్చినా తనతల్లి గౌరవం కోసం తాను వదిలేస్తానని చెప్పింది. ఢిల్లీ విమానం కోసం వేచి ఉన్న సమయంలోనే ఛండీఘర్ ఎయిర్‌పోర్టులో ఆమెను చెంపదెబ్బకొట్టింది. రైతులను అగౌరవపరిచేవిధంగా మాట్లాడారని ఈ నిరసనలో తన తల్లికూడా పాల్గొందని అందుకే కొట్టానని ధైరనయంగా చెప్పింది. శుక్రవారం ఆమెపై కేసు నమోదు చేసి అరెస్టు చేసారు. రైతుల నిరసనలో కంగనా కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిందని, రైతులు వందరూపాయలు తీసుకుని నిరసనలో కూర్చున్నారని వ్యాఖ్యానించిందని, తన తల్లి కూడా ఈ నిరసనలో కూర్చుందని కంగనా ఇపుడు తన తల్లికూడా వందరూపాయలు తీసుకున్న రైతుగా మారుతుందా అని ప్రశ్నించింది. ఎయిర్‌పోర్టులో చెక్‌ఇన్ కౌంటర్‌వద్దకు వెళుతున్న సందర్భంగానే కౌర్, కంగనాలమధ్య వాగ్వాదం పెరిగింది. అయితే విడియలో కంగనా ఆమెను కొట్టినట్లు రికార్డు కాలేదు. ముందు శాంతంగానే ఉన్నా రనౌత్ తర్వాత పంజాబ్‌లో ఉగ్రవాదం పెరుగుతున్నదని విమర్శలు చేసారు. చెక్‌ఇన్ కౌంటర్‌వద్ద ఈకానిస్టేబుల్ తనకోసం వేచి ఉండి తాను అప్రాంతం నుంచి వెళుతుండగా తనను కొట్టిందని కంగనా చెప్పింది. తాను రైతులకు మద్దతిస్తానని, నేను క్షేమంగానే ఉన్నానని అయితే పంజాబ్‌లో ఉగ్రవాదం పెరుగుతున్నదనే ఆందోళనగా ఉందని, ఈ ముప్పును మనం ఎలా ఎదుర్కొనగలమని ప్రశ్నిస్తూ ఆమె తన సందేశం వెలువరించింది.

# పరువు నష్టం కేసులో దోషిగా మేధాపాట్కర్..

## తీర్పును జులై1కి రిజర్వ్ చేసిన ఢిల్లీ కోర్టు




**న్యూఢిల్లీ, జూన్7:** పరువు నష్టం కేసులో దోషిగా తేలిన నర్మదా బచావో ఆందోళన్ ఉద్యమకారిణి మేధాపాట్కర్ కేసులో తీర్పును ఢిల్లీలోని సాకేత్ కోర్టు జులై1కి రిజర్వ్ చేసింది. ఈ కేసులో జులై 1న తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపింది. ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ వికె సక్సేనా మేధాపాట్కర్‌పై పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో మేధాపాట్కర్‌ను దోషిగా తేలుస్తూ మే 24న సంచలన తీర్పు వెలువరించింది. అయితే శిక్షపై మే 30వరకు వాదనలు విన్నది. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయస్థానం శిక్ష ఖరారును మాత్రం జులై 1కి రిజర్వ్ చేసింది. కాగా పాట్కర్, సక్సేనా మధ్య 2000 సంవత్సరం నుంచి చట్టసంబంధ పోరాటం కొనసాగుతూ వస్తున్నది. నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా, తనకు వ్యతిరేకంగా వికె సక్సేనా ప్రచార ప్రకటనలు ఇచ్చారని 2000 సంవత్సరంలో మేధాపాట్కర్ దావా వేయడంతో వారి మధ్య వివాదం మొదలైంది. సక్సేనా అప్పుడు అహ్మదాబాద్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్‌కు అధిపతిగా ఉన్నారు. మేధాపాట్కర్ దావా నేపథ్యంలో వికె సక్సేనా ఆమెపై రెండు దావాలు వేశారు. మేధాపాట్కర్ తన గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు చేశారని ఒక దావా, టివి ఛానెల్‌లో తన పరువుకు నష్టం కలిగించే ప్రకటన ఇచ్చారని మరో దావా వేశారు. ఈ నేపథ్యంలో పరువు నష్టం కేసులో మేధాపాట్కర్‌ను ఢిల్లీలోని సాకేత్ కోర్టు ఈ నెల 24న దోషిగా ప్రకటించింది. ఇవాళ శిక్షను జులై 1కి రిజర్వ్ చేసింది.

# ఆనాడు రాజీవ్ వద్దన్నట్లే.. ఈ సారి మోడీ వదులుకోవాలి: కాంగ్రెస్ నేత సచిన్ పైలట్



**న్యూఢిల్లీ, జూన్ 7:** ఈ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని ప్రజలు తిరస్కరించినట్లు సూచిస్తున్నాయని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ అన్నారు. అందుకే నరేంద్రమోడీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నించకూడదని వ్యాఖ్యానించారు. ఈ ఫలితాల విషయంలో బిజెపి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సుమారు 200 సీట్లు వచ్చాయి. అప్పుడు రాజీవ్ గాంధీని ప్రభుత్వం ఏర్పాటు చేయమని కోరితే ప్రజల తీర్పు తనకు అనుకూలంగా రాలేదని తిరస్కరించారు. దాంతో అప్పుడు తర్వాత స్థానంలో ఉన్న పెద్ద పార్టీకి పిలుపువచ్చింది అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత ఎన్నికల ఫలితాలు బిజెపి, ఎన్డీయేకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 197 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మెజారిటీ మాత్రం రాలేదు. జనతాదళ్ 143 స్థానాలు దక్కించుకుంది. అప్పుడు విపిసింగ్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక ఈ ఎన్నికల విషయానికి వస్తే 293 సీట్లతో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మెజారిటీని దక్కించుకుంది. ఈ కూటమి ప్రధాన పార్టీ బిజెపికి 240 సీట్లు వచ్చాయి. గత రెండుసార్లు కమలం పార్టీ సొంతంగా మ్యాజిక్ ఫిగర్ దాటగా ఈసారి మాత్రం ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయింది. దీని తర్వాత స్థానంలో కాంగ్రెస్ ఉన్న సంగతి తెలిసిందే.

# అంతరిక్ష కేంద్రంలో సునీత డ్యాన్స్..



**వాషింగ్టన్, జూన్7:** భారత సంతతి వ్యోమగామి సునీతావిలియమ్స్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం చేరుకున్నారు. ఆమెతోపాటు మరో వ్యోమగామి బుచ్‌విల్ మోర్‌లు సైతం ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక విజయవంతంగా ఐఎస్ఎస్‌కు అనుసంధానమైంది. ఈ సందర్భంగా వ్యోమగాములకు అక్కడ ఘన స్వాగతం లభించింది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం గంటకొట్టి వారిని ఆహ్వానించారు. ఐఎస్ఎస్‌కు చేరుకున్న సునీత డ్యాన్స్ చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న మరో ఏడుగురు వ్యోమగాములను ఆలింగం చేసుకుని తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఐఎస్ఎస్‌లో భారరహిత స్థితి ఉంటుందనే విషయం తెలిసిందే. ఆ పరిస్థితుల్లో సునీత చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంటోంది. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐఎస్ఎస్‌లో ఉన్న వారంతా తన కుటుంబ సభ్యుల్లాంటి వారని పేర్కొన్నారు. వారిని కలిసిన సందర్భంగా తాను ఆ విధంగా వేడుక చేసుకున్నానని తెలిపారు. బోయింగ్ సంస్థ రూపొందించిన స్టార్‌లైనర్‌కు ఇది తొలి మానవసహిత యాత్ర. అంతకుముందు హీలియం లీకేజీ కారణంగా వ్యోమనౌకలోని గైడెన్స్, కంట్రోల్ థ్రస్టర్లలో ఇబ్బందులు తలెత్తాయి. ఫలితంగా గంట ఆలస్యమైనప్పటికీ, ఐఎస్ఎస్‌తో అనుసంధానం కాగలిగింది. ఐఎస్ఎస్‌కు చేరే క్రమంలో వ్యోమనౌకలోని నియంత్రణ వ్యవస్థలను సునీత, విల్‌మోర్‌లు కొద్దిసేపు పరీక్షించారు. మార్గమధ్యంలోనే ఈ క్యాప్సూల్‌ను హీలియం లీకేజి సమస్య వేధించింది. అయితే దీనివల్ల వ్యోమగాములకు ఎలాంటి ఇబ్బంది లేదని బోయింగ్ ప్రతినిధి తెలిపారు. వ్యోమనౌకలో పుష్కలంగా హీలియం నిల్వలు ఉన్నాయని చెప్పారు. భారతసంతతికి చెందిన సునీతా విలియమ్స్‌కు ఇది మూడో రోదసి యాత్ర. గతంలో ఆమె 2006, 2012 లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజులపాటు అంతరిక్షంలో గడిపారు. ఆమె ఒక మారథాన్ రన్నర్. ఐఎస్ఎస్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. మునుపటి అంతరిక్ష యాత్రలో ఆమె భగవద్గీతను వెంట తీసుకెళ్లారు. ఈసారి గణేషుడి విగ్రహాన్ని తీసుకెళుతున్నట్లు వెల్లడించారు.

# మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జూన్ 7 :** నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ పార్టీల పార్లమెంటరీ నాయకుడిగా ఎన్నికైన ప్రధాని మోడీ.. భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు. ఢిల్లీలోని రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి వెళ్లిన ప్రధాని ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చారు. అనంతరం కోవింద్ కూడా ప్రధానికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి రామ్‌నాథ్ కోవింద్ మిఠాయి తినిపించారు. ఆ తర్వాత రామ్‌నాథ్ కోవింద్ కుటుంబ సభ్యులతో ప్రధాని కాసేపు ముచ్చటించారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరారు. పార్లమెంట్ హాల్‌నుంచి బయలుదేరగానే ప్రధాని నేరుగా బీజేపీ కురువృద్ధుడు ఎల్కే అద్వానీ నివాసానికి వెళ్లారు. అక్కడ అద్వానీ ఆశీర్వాదాలు తీసుకుని మరో సీనియర్ నేత మరళీమనోహర్ జోషి నివాసానికి వెళ్లారు. మరళీ మనోహర్ దగ్గర ఆశీర్వాదాలు తీసుకుని భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి వెళ్లారు. అక్కడ ఆయనతో కాసేపే ముచ్చటించి అక్కడి నుంచి బయలుదేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ చీఫ్ నితీశ్‌కుమార్ మోడీకి తమ మద్దతు ప్రకటించారు.

# ప్రధాని మోడీకి సంకీర్ణాన్ని నడిపే లక్షణాలు లేవు : గొగోయ్




**గువాహటి, జూన్ 7:** ప్రధాని నరేంద్ర మోడీ సంకీర్ణ సర్కారు నడిపే లక్షణాలు లేవని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గౌరవ్ గొగోయ్ అన్నారు. ఆయన వచ్చేఐదేళ్ల కాలంలో పూర్తికాలం ప్రధానిగా కొనసాగడం సందేహాస్పదమే అని గొగోయ్ వ్యాఖ్యానించారు. సంకీర్ణ సర్కారు నడి పించడం అంతసులువు కాదని అభిప్రాయ పడ్డారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని పూర్తికాలం నడపాలంటే విశాల హృదయం ఉండాలని ఎదుటి వారి అభిప్రాయలను ఓర్పుగా వినే మనసు ఉండాలని, అదరినీ కలుపుపోయే మనస్తత్వం ఉండాలని మోడీలో ఈ లక్షణాలేవి లేవని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ సుదీర్ఘకాలం ఉత్తర ప్రదేశ్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వారణాసిలో మోడీ కంటే డబుల్ మెజార్టి వచ్చిందని వ్యాఖ్యా నించారు. ఈసారి బీజేపీ స్పష్టమైనమెజార్టీ రాలేదని గౌరవ్‌గురు చేశారు. ఇప్పుడు మిత్రపక్షాల అండతో ప్రభుత్వం నడపాల్సి ఉంటుంది, ఐదేళ్లు నడపడంపూ తనకు అనుమానంగా ఉందని గొగోయ్ చెప్పారు.

# తమకు పెళ్లి చేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన బాలికలు

**లక్నో, జూన్ 7:** తమకు పెళ్లిచేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఇద్దరు బాలికలను చూసిన పోలీసులు నోరెళ్లబెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో జరిగిందీ ఘటన. 14,15 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలికలు బుధవారంచేతిలో చెయ్యేసుకుని పోలీస్‌స్టేషన్‌కువెళ్లారు. విషయం ఏమిటని పోలీసులుప్రశ్నించగా వారు చెప్పింది విని నిర్ఘాంతపోయారు. తామిద్దరం ప్రేమించుకున్నామని ఒకరిని విడిచి మరకొరం జీవించలేమని దయచేసి తమకు పెళ్లిచేసి జీవితాంతం కలిసి ఉండేలా చూడాలని అభ్యర్థించారు. వారి అభ్యర్థనకు షాక్ అయిన పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చే ప్రయత్నం చేసారు. అది సరికాదని మీరింకా బాలికలేనని సమాజం హర్షించదని నచ్చచెప్పే ప్రయత్నంచేసారు. అయినా వారు వినిపించుకోలేదు సరికదా కాదంటే ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించే ప్రయత్నంచేసారు. చివరికి ఇలా కాదని వారి తల్లితండ్రులను పిలిపించిన పోలీసులు వారి సమక్షంలో మరో రెండుగంటలు కౌన్సెలింగ్ ఇచ్చి బాలికలను ఒప్పించి పంపించడంతో కథ సుఖాంతమైంది.

# కాంగ్రెస్‌కు రెబల్ అభ్యర్థి మద్దతు..వందకు చేరిన సీట్ల సంఖ్య



**ముంబై, జూన్7 :** కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి మద్దతిచ్చారు. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో 99 సీట్లు గెలిచిన కాంగ్రెష్ బలం 100 చేరింది. మహారాష్ట్ర మాజీ సీఎం కాంగ్రెస్ వసంతదాదా పాటిల్ మనవడు, విశాల్‌పాటిల్ లోక్‌సభ ఎన్నికల్లో సాంగ్లీస్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. బీజేపీ అభ్యర్థి సంజయ్‌కాక పాటిల్‌పై విజయం సాధించారు. కాగా, ప్రతిపక్షాల కూటమి మహారాష్ట్ర వికాస్ అఘాడి మధ్యసీట్ల భాగస్వామ్య ఒప్పందంలో శివసేనకి సాంగ్లీ పార్లమెంటరీ స్థానాన్ని కేటాయించారు. దీంతో కాంగ్రెస్ చెందిన విశాల్ పాటిల్ తసాంగ్లీ పార్లమెంటరీ స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో విశాల్ పాటియా విజయానికి కాంగ్రెస్ అంతర్గతంగా మద్దతిచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా గెలిచిన ఆయన పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా పార్టీకి విశాల్ పాటిల్‌ను మద్దతు స్వాగతించారు. ఈ మేరక ఎక్స్‌లో ట్వీట్ చేశారు. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌బలం 100కు చేరినట్లయ్యింది.

# బాలీవుడ్ మౌనంపై కంగన రనౌత్ ఆగ్రహం




**న్యూఢిల్లీ, జూన్ 7 :** చండీగఢ్ ఎయిర్‌పోర్ట్ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌ని కానిస్టేబుల్ చెంపదెబ్బ కొట్టిన ఘటనలో బాలీవుడ్ మౌనంపై కంగన స్పందించింది. శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసి అనంతరం ఆ పోస్ట్‌ను ఆమె తొలగించింది. ఈ ఘటనపై మీరు వేడుక చేసుకొంటూ ఉండవచ్చు. లేదా నిశ్శబ్ధంగా ఉండవచ్చు. రేపు మీ దేశంలో లేదా ప్రపంచంలో మరో చోట మీరు వెళ్తున్నప్పుడు ఇజ్రాయెల్‌కు చెందిన వారు కానీ పాలస్తీనాకు చెందిన వారు కానీ మీ పనో మీ పిల్లలపైనో దాడి చేస్తే నేను మౌనంగా వుండను. మీ హక్కుల కోసం పోరాడుతాను. అది మీరు చూస్తారని కంగనా రనౌత్ పేర్కొన్నారు. గతంలో పంజాబ్ రైతులు.. ఢిల్లీ సరిహద్దుల వద్ద ఆందోళన చేపట్టారు. ఆ క్రమంలో వారి ఆందోళనపై కంగనా రనౌత్ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే కానిస్టేబుల్ కుల్వీందర్ కౌర్.. ఆమెపై దాడి చేసిందని ఓ చర్చ అయితే జరుగుతుంది. మరోవైపు ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధం నేపథ్యంలో బాలీవుడ్‌లోని పలువురు హీరోయిన్లు ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగా కంగనా రనౌత్ ఇన్‌స్టా వేదికగా అలా స్పందించారనే ఓ చర్చ సైతం సాగుతుంది.

## యుపి బిజెపి చీఫ్ రాజీనామా



**లక్నో, జూన్ 7:** యుపి బిజెపి చీఫ్ చౌదరి భూపేంద్రసింగ్ తన రాష్ట్ర అధ్యక్షపదవికి రాజీనామాచేసారు. ముందురోజే ఆయన తన రాజీనామాలేఖను పార్టీ జాతీయ అధ్యక్షుడికి పంపించినట్లు తెలిపారు. పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పనితీరు పడిపోయినందుకుగాను నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాచేసారని చెపుతున్నారు. అయితే పార్టీపరంగా ఎలాంటి అధికారిక ధృవీకరణ మాత్రం రాలేదు. కాషాయ పార్టీ 80 మంది సభ్యులున్న యుపిలో కేవలం 33 సీట్లుమాత్రమే సాధించింది. 36 స్థా నాలు సమాజ్‌వాది పార్టీ సాధించగా ఆరుస్థానా ల్లో కాంగ్రెస్, రెండుస్థా నాల్లో ఆర్‌ఎల్‌డి, ఒకస్థానం ఆజాద్ సమాజ్‌పార్టీ గెలుచుకున్నాయి. మరోక స్థానం అప్నాదల్ గెలుచుకుంది. యుపిలో అతితక్కువ స్థానాల్లో బిజెపి గెలవడం, పార్టీపరంగా కొంతనష్టం జరి గిందని, పార్టీ పనితీరు బాధ్యతవహిస్తూ రాజీ నామా చేస్తున్నట్లు భూపేందర్‌సింగ్ స్పష్టం చేసారు.

# ప్రధాని ప్రమాణ స్వీకారానికి మాల్దీవుల అధ్యక్షుడు రాక



**మాలే, జూన్ 7:** ప్రధానిగా నరేంద్రమోడీ మూడో సారి ప్రమాణస్వీకారానికి మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం జరిగే ప్రమాణస్వీకారానికి మొయిజ్జుతోపాటు పొరుగుదేశాలుగా ఉన్న బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్; మారిషస్, సీషెల్స్ దేశాల అధినేతలు కూడా హాజరవుతున్నారు. భారత్ విదేశాంగ విధానంలో పొరుగుదేశాలతో బంధంఫస్ట్ అన్న పాలసీ ఆధారంగా ఈ దేశాధినేతలను ప్రమాణస్వీకారానికి ఆహ్వానించినట్లు తెలుస్తోంది. చైనా అనుకూల వాదంతో ఉన్న మొయిజ్జు అధ్యక్షుడుగా బాధ్యతలుచేపట్టిన తర్వాత మొట్టమొదటి అధికారిక పర్యటనగా వస్తున్నారు. తనకు ముందుపని చేసిన అధ్యక్షుల తరహాలో కాకుండా మొయిజ్జు ముందు మొదటిగా తుర్కియేకు వెళ్లారు. ఆతర్వాత జనవరిలో చైనాకువెళ్లారు. అయితే మొయిజ్జు రాకపై మాల్దీవుల అధ్యక్షభవనం నుంచి ఎలాంటివర్త మానంలేదు. అంతకుముందే మొయిజ్జు ప్రధాని మోడీని అభినందిస్తూ ద్వైపాక్షిక బంధాలను మరింత ముందుకు తీసుకెళతామని, భారత్‌తో కలిసి పనిచేస్తామని ప్రకటించారు.

# భారత్ ప్లేయర్లే టీమిండియా ప్రత్యర్థులు

## ఇతర దేశాల జట్లకు ప్రాతినిధ్యం

## టి20 వరల్డ్ కప్‌లో విచిత్ర పరిస్థితి



**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఐసిసి టీ 20 ప్రపంచ కప్-2024, ఎడిషన్ 9లో టీమిండియా విచిత్ర పరిస్థితులను ఎదుర్కొంటోంది. భారత్‌లో పుట్టిన ప్లేయర్లతోనే ఇప్పుడు టీ 20 ప్రపంచకప్ టోర్నీల్లో టీమిండియా ఢీ కొడుతోంది. భారత్‌లో పుట్టి ఇతర దేశాల జట్ల తరపున వరల్డ్ కప్ టోర్నీలో ఆడుతున్న వారే ఈ టోర్నీలో రోహిత్ సేన ప్రత్యర్థులుగా ఉన్నారు. అటువంటి వారిలో నిసర్గ్ కీర్తన్‌కుమార్ పటేల్ ఒకడు. అహ్మదాబాద్‌లో పుట్టిన నిసర్గ 2018 నుండి అమెరికా తరపున ఆడుతున్నాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, రైట్ హ్యాండెడ్ బ్యాటర్ అయిన అతడు అమెరికా జట్టు నుండి 41 వన్డేలు, 21 టీ 20లు ఆడాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐసిసి టీ 20 వరల్డ్ కప్‌లో అమెరికా జట్టులో ముఖ్యమైన ప్లేయర్‌గా ఉన్నాడు. అలాగే అమెరికా జట్టు కెప్టెన్ మోనాంక్ పటేల్ కూడా భారత దేశానికి చెందిన వ్యక్తే కావడం విశేషం. గుజరాత్‌కు చెందిన అతడు వికెట్ కీపర్ కూడా. ఇప్పటి వరకూ 23 టీ 20లు ఆడిన పటేల్ 457 పరుగులు చేశాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి.

ఇక ముంబాయిలో పుట్టిన సౌరభ్ నేత్రావల్కర్ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. 32 ఏళ్ల సౌరభ్ 2010 అండ్-19 వరల్డ్ కప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, సందీప్‌శర్మతో కలిసిఆడాడు. ముంబయి తరపున దేశవాళీ క్రికెట్‌లోకూడా ఆడినా టీమిండియాలో అవకాశాలు రాకపోవడం వల్ల యుఎస్‌కు వెళ్లి అక్కడ ఇంజినీరింగ్ చదువు కున్నాడు. అక్కడ క్రికెటింగ్ కెరీర్ బాగుండటంతో అమెరికా టీమ్‌లో సీనియర్లతో కలిసి ఆడుతున్నాడు.

కాగా టీ20 ప్రపంచ కప్ 2004తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి కెనడా టీమ్ ఎంట్రీ అయ్యింది. ఈ కెనడియన్ జట్టులో ఉన్న కొద్ది మంది క్రికెటర్లలో నవనీత్ ధాలీవర్ ఒకడు. చండీగఢ్‌లో పుట్టిన నవనీత్ మిడిలార్డర్ బ్యాటర్, రైట్ ఆర్మ్ మీడియం పేసర్. టీ20 వరల్డ్ కప్ 2024లో తొలి మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోదిగి 61 పరుగులతో రాణించాడు. అమెరికాతో పాటు, ఉగాండ కూడా ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్‌లో అరంగ్రేటం చేసింది. అందులో కూడా ఇతర దేశాల ప్లేయర్లను చేర్చుకుంది. ఉగాండ టీమ్‌లో దినేశ్ నక్రానీకూడా గుజరాత్‌కు చెందిన ఆటగాడు. ఇతడు చెతేశ్వర్ పూజారాతో దేశీవాలీ క్రికెట్ కూడా ఆడిన వారిలో ఉన్నాడు.



## టీ 20లో స్కాట్లాండ్ తొలి విజయం

### 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసిన నమీబియా

**న్యూఢిల్లీ:** ఐసిసి టి 20 వరల్డ్ కప్-2024లో స్కాట్లాండ్ తొలి విజయారంభం చేసింది. ఈ మెగా టోర్నీలో భాగంగా బార్బోడస్ వేదికగా శుక్రవారం నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో 157 పరుగులు చేసి స్కాట్లాండ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. నమీబియా బ్యాటర్లలో కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ 31 బంతుల్లో 52 పరుగులు, 5 ఫక్షర్లు, 2 సిక్సులతో ఆఫ్ సెంచరీ చేశాడు. జెనీ గ్రీన్ 27 బంతుల్లో 28 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్స్, నికో డావిన్ 12 బంతుల్లో 20 పరుగులు, 4 ఫోర్లతో రాణించారు. స్కాంట్లాండ్ బౌలర్లలో నబ్రాడ్ వీల్ 3 వికెట్లు పడగొట్టగా, బ్రాడ్లే కుర్రీ 2 వికెట్లు, చరిస్ సోలే, చరిస్ గ్రీవ్స్, మిచెల్ లీస్క్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్కాట్లాండ్ కెప్టెన్ రిచెల్ బెర్రింగ్‌టన్ 35 బంతుల్లో 47 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో ఆఖరి వరకూ క్రీజులో నిలబడి మ్యాచ్‌ను విజయ తీరాలకు తీసుకెళ్లాడు. అతడితో పాటు, ఆల్ రౌండర్ మైఖేల్ లీస్క్ 17 బంతుల్లో 35 పరుగులు, 4 సిక్స్‌లు బాదాడు. వీరితో పాటు జార్జ్ మున్సీ 15 బంతుల్లో 7 పరుగులు, మిచెల్ జాన్స్ 20 బంతుల్లో 26 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, బ్రాండన్ మిక్‌ముల్లెన్ 17 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లు, మాత్సువ్ క్రాస్ 3 పరుగులు, చరిస్ గ్రీవ్స్ 4 పరుగులతో నాటౌట్‌గా నమీబియాను ఓడించారు.

## దేశవాళీ సీజన్-2024-25

## షెడ్యూల్ విడుదల

### సెప్టెంబరు నుండి ఏప్రిల్ వరకూ జరగనున్న మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** దేశవాళీ సీజనుకు సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ సీజను సెప్టెంబరు నెల 5వ తేదీతో ప్రారంభయ్యే దులీప్ ట్రోఫీతో మొదలై 2025 ఏప్రిల్ 1న జరిగే సీనియర్ మహిళల ఛాలెంజర్ ట్రోఫీతో ముగుస్తుంది. ఈ మేరకు వీటికి సంబంధించి శుక్రవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ మధ్యలో సీనియర్ పురుషులు, మహిళలకు సంబంధించిన పలు మల్టీ ఫార్మాట్ ట్రోఫీలతో పాటు, పలు జూనియర్ స్థాయి టోర్నీలు జరగనున్నాయి. దేశవాళీ క్రికెట్‌లో ప్రముఖ టోర్నీలైన రంజీ ట్రోఫీ ఈ ఏడాది అక్టోబరు 11న మొదలై, వచ్చే ఏడాది మార్చి 2తో ముగుస్తుంది. అలాగే ఈ రంజీ ట్రోఫీకి ముందుకు దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, రంజీ ట్రోఫీ మధ్యలోనే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ జరగనున్నాయి.

## హై ఓల్టేజ్ మ్యాచ్‌లో ఆ నలుగురికి నో ఛాన్స్



### బెంచ్‌కే పరిమితం చేసే అవకాశాలు

### టీ 20 వరల్డ్ కప్‌లో పాక్‌తో ఢీకి రోహిత్ పకడ్బందీ ప్లాన్

**న్యూఢిల్లీ:** ఐసిసి టీ 20 వరల్డ్ కప్-2024 ఛాంపియన్‌పై కన్నేసిన టీమిండియా ఈ సారి ఎలాగైన సాధించి తీరానే కసితో ఉంది. దీనికి తగినట్లుగా చిరకాల ప్రత్యర్థులైన భారత్, పాకిస్థాన్‌లు ఒకే గ్రూపులో ఉండటంతో రోహిత్‌కు పక్కలో బల్లెంలా తయారైంది. ఈ నేపథ్యంలో టీమిండియా సారధి రోహిత్ శర్మ పగడ్బందీ ప్లాన్‌తో ముందుకు వెళుతున్నాడు. దీంతో ఇప్పటికే ప్రపంచ కప్‌లో భారత్ శుభారంభం చేసింది. ఐర్లాండ్‌తో న్యూయార్క్‌లోని నసావూ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రోహిత్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. రోహిత్, విరాట్ కోహ్లీ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అయితే ప్లేయింగ్ 11లో యశస్వి జైస్వాల్, సంజు శాంసన్‌లకు చోటు దక్క లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తర్వాతి మ్యాచ్‌లో కూడా ఇదే తరహా ప్లే 11 ఉండేలా రోహత్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎందుకంటే భారత్ తదుపరి రెండు మ్యాచ్‌లూ నసావూ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోనే జరగనున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని టీమిండియా సారధి రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ 11 మంది ఆటగాళ్లను జాగ్రత్తగా ఎంపిక చేయడం జరిగింది. భారత్ ప్లేయింగ్ లెవన్ ఆల్ రౌండర్లతో నిండినట్లు జాగ్రత్తలు తీసుకున్నారు. కఠిన సమయాల్లో నూ బౌలింగ్, బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఈ ఆటగాళ్లకు ఉంది. అయితే యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్ ఇద్దరూ బౌలింగ్ చేయడం లేదు. అందుకే వీరిని ప్లేయింగ్ ఎలెవన్ నుండి పక్కన పెట్టినట్లు తెలుస్తోంది బ్యాటింగ్ భారం మొత్తం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సూర్యకుమార్ భుజాలపై ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక శివమ్ దూబే, హార్ధిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్ల పాత్రలో విధ్వంశాలను సృష్టించి, ప్రత్యర్థులకు చెమటలు పట్టించే వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ కీలకం కానున్నారు. వీరినే తదుపరి మ్యాచ్‌ల్లోనూ కొనసాగించాలని రోహిత్ శర్మ నిర్ణయించుకున్నట్లు సమాచారం.

## ఇండోనేసియా ఓపెన్

## ఫైనల్లోకి లక్ష్యసేన్



**న్యూఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్ సూపర్-1000 టోర్నీలో భారత్ స్టార్ షట్లర్ లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. జకర్తాలో జరిగిన మెన్స్ సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-9, 21-15తో జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటోపై గెలిచాడు. 45 నిముషాల మ్యాచ్‌లో ఇండియన్ ప్లేయర్ స్మాష్‌లు, ర్యాలీస్‌లో ఆకట్టుకున్నాడు. మరో మ్యాచ్‌లో ప్రియాన్షు రజావత్ 21-10, 21-17తో థాయ్‌లాండ్‌కు చెందిన కున్లావట్ విదిత్ సరన్‌పై గెలిచాడు. విమెన్స్ డబుల్స్‌లో ట్రీసా జోలీ-గాయత్రీ గోపీచంద్ 21-19, 19-21, 19-21తో జపాన్‌కు చెందిన మయు మట్సుమోటో-వాకనా నగహర చేతిలో, తనీషా క్రాస్టో-అశ్విని పొనప్ప 13-21, 21-19, 13-21తో చైనీస్ తైపీకి చెందిన బీక్ హన-లీ సోహి చేతిలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమితరెడ్డి-సిక్కిరెడ్డి 9-21, 11-21తో చైనాకు చెందిన జెంగ్ సీ వీ-హుయాంగ్ యు క్వియాంగ్ చేతిలో ఓడారు.

## రెపోరేట్లు యధాతథం..


**ముంబై, జూన్ 7:** మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్ ముగింపు నేపథ్యంలో వడ్డీ రేట్లపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కీలక ప్రకటన చేశారు. కీలక వడ్డీరేట్లను యధాతథంగా ఉంచుతున్నట్లు శుక్రవారం వెల్లడించారు. మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్‌లో ఆరుగురు సభ్యులు ఉంటారు. ఈ సారి కూడా వడ్డీరేట్లను యధాతథంగా ఉంచాలని ఆరుగురులో నలుగురు ఓటువేశారని ఆర్‌బిఐ గవర్నర్ స్పష్టం చేశారు. ఫలితంగా వరుసగా 8వసారి రెపో రేటును 6.5శాతంగా ఉంచింది ఆర్‌బిఐ. 2023ఏప్రిల్ నుంచి రెపోరేటును ఆర్‌బిఐ యధాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. రెపో రేటు తగ్గితే ఆర్‌బిఐకి బ్యాంకులు ఇచ్చే వడ్డీ కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీరేట్లు దిగొస్తాయి. ఇక రెపో రేట్లు మారకపోవడంతో ప్రస్తుతం దేశంలో ఉన్న వివిధ లోన్లపై వడ్డీ రేట్లు కూడా పెద్దగా మారే అవకాశం లేదు. ద్రవ్యోల్బణం, వృద్ధిమధ్య మంచి సమతుల్యత కొన సాగుతోందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని 4శాతం వద్ద ఉంచడానికి ఆర్‌బిఐ కట్టుబటి ఉందని పేర్కొన్నారు. అయితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. నైరుతి రుతుపవనాలు ఖరీఫ్ సీజన్‌లో పంటల ఉత్పత్తిని పెంచుతాయని ఆశిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 4.9 శాతం, రెండోత్రైమాసికంలో 3.8శాతం, మూడోత్రైమాసికంలో 4.6శాతం, నాలుగో త్రైమాసికంలో 4.5శాతం ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. అనుకున్నట్లుగా సకాలంలో మంచి వర్షాలు పడితే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.5శాతం ఉండొచ్చు. ఒకవేళ ఇలా జరగకపోతే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ఆర్‌బిఐ గవర్నర్ పేర్కొన్నారు.



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రిటైల్ ద్రవ్యోల్బణంలో కొంత మేరకు దిద్దుబాటు జరగవచ్చని శక్తికాంత దాస్ అన్నారు. ప్రపంచ రెమిటెన్స్‌ల్లో 15.2శాతంవాటాతో ఇండియా అతిపెద్ద రిసీవింగ్ దేశంగా కొనసాగుతోందని శక్తికాంత దాస్ తెలిపారు. ఇండియన్ రూపాయి సాపేక్ష స్థిరత్వంతో కొనసాగుతోంది. ఇది మన దేశ బలమైన, స్థితిస్థాపక ఆర్థిక మూలాలకు నిదర్శనంగా ఉందని శక్తికాంత దాస్ అన్నారు. ఎఫ్‌వై 2024 వార్షిక ఆర్థిక ఫలితాలు మన దేశ బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా, స్థితిస్థాపకంగా ఉన్నాయని సూచిస్తున్నాయని ఆర్‌బిఐ పేర్కొంది. 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అత్యవసర రిస్క్ బఫర్ 0.5 శాతం పెంచడం వల్ల ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్ మరింత మెరుగుపడుతుందని శక్తికాంత దాస్ అన్నారు. 2024 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం నాటికి కరెంట్ ఖాతా లోటును మోడరేట్ అవుతుందని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు బలంగా ఉన్నాయి.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1,618 పాయింట్లు పెరిగి 76,693 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 468 పాయింట్లు పెరిగి 23,290 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో 5 శాతానికిపైగా పెరగ్గా, టెక్ మహీంద్రా 4శాతం, ఇన్ఫోసిస్ 3శాతం చొప్పున పెరిగాయి. బిఎస్ఇ ఇండెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టిపిసి, టైటాన్ కంపెనీ, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా, రిలయన్స్ ఇండస్ట్రీస్ హెచ్‌సిఎల్ టెక్, ఎస్‌బిఎన్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అన్ని రంగాల సూచీలు ఆటో, ఐటి, పవర్, టెలికం, మెటల్ 2-3శాతం చొప్పున వృద్ధి చెందాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2శాతం పెరిగింది. నిఫ్టీ 50లో ఎస్‌బిఐ లైఫ్, టాటా కన్స్యూమర్ నష్టపోగా, మిగతా స్టాక్‌లన్నీ లాభాల్లో ముగిసాయి.



ముత్తూట్ మైక్రోఫిన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో వ్యూహాత్మక సహ రుణ భాగస్వామ్యం కాబోతున్నట్లు తెలిపింది. ఈ సహకారంతో ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ తన ఆర్థిక సేవలను భారతదేశంలోని గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోని మహిళా పారిశ్రామికవేత్తలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఇకపై రూ.3కోట్ల వరకు రిటైల్ డిపాజిట్లే!

**ముంబై, జూన్ 7:** బల్క్ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిర్వచనాన్ని సవరించాలని 'రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా' ప్రతిపాదించింది. రూ.3 కోట్లు ఆపై చేసే మొత్తాన్ని ఈ పరిధిలోకి తీసుకు రానున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలకు త్వరలోనే జారీ చేస్తామని గవర్నర్ శక్తికాంతదాస్ శుక్రవారం ప్రకటించారు. ప్రస్తుతం రూ.రెండు కోట్లు ఆపైన చేసే మొత్తాన్ని బల్క్ డిపాజిట్‌గా పరిగణిస్తున్నారు. ఇకపై రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను కూడా రిటైల్ ఎఫ్‌డిగానే లెక్కలోకి తీసుకుంటారు. సాధారణంగా బ్యాంకులు రిటైల్‌తో పోలిస్తే బల్క్ ఎఫ్‌డిలపై తక్కువ వడ్డీ రేటును ఆఫర్ చేస్తుంటాయి. తాజా నిర్ణయం ఎఫ్‌డిల్లో ఇన్వెస్ట్ చేసే వారికి గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. గతంతో పోలిస్తే రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ లభించనుంది. కొన్ని బ్యాంకులు కాలవ్యవధిని బట్టి బల్క్ డిపాజిట్లపై కూడా ఆకర్షణీ యమైన వడ్డీరేటును అందిస్తున్నాయి. కొత్త మార్పు షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులకు వర్తించనున్నాయి. మరోవైపు 'రీజినల్ రూరల్ బ్యాంకుల' విషయంలో రిటైల్ డిపాజిట్ల పరిమితి రూ.కోటికి పెంచారు. ఆర్‌ఆర్‌బిల్లో రూ.కోటి,ఆపై మొత్తాన్ని బల్క్‌ఎఫ్‌డిగా పరిగణిస్తారు.




# వాణిజ్యం

## యుపిఐ లైట్ బ్యాలెన్స్ ఇక ఆటో లోడ్..ఫాస్టాగ్‌కూ వర్తింపు

**ముంబై, జూన్ 7:** చిన్న మొత్తాల్లో చేసే డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరో కీలక నిర్ణయం తీసుకుంది. యుపిఐ లైట్‌లో ఆటోమేటిక్‌గా సొమ్ములు లోడ్ చేసుకునే సదుపాయాన్ని ప్రతిపాదించింది. దీనివల్ల ఈ విధానంలో చెల్లింపులు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో పాటు ఫాస్టాగ్‌కు కూడా ఇదే విధానాన్ని ఆర్‌బిఐ సూచించింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌కు చెందిన సులభ తరమైన వెర్షనే ఈ యుపిఐ లైట్. వ్యాలెట్‌లా ఇది పనిచేస్తుంది. దీంతో చేసే చెల్లింపులకు పిన్ అవసరం లేదు. దీనిలో గరిష్టంగా రూ.2వేల వరకు లోడ్ చేసుకోవచ్చు. ఒకరోజులో రూ.2వేలు మాత్రమే లావాదేవీలు చేయాల్సి ఉంటుంది. ఒకసారి గరిష్టంగా రూ.500 మాత్రమే పేమెంట్ చేయగలం. ఆర్‌బిఐ పరపిత విదాన సమీక్ష నిర్ణయాల వెల్లడిలో భాగంగా యుపిఐ లైట్‌లో కొన్ని మార్పులు చేస్తున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. దీని వినియోగాన్ని మరింతి విస్తృత పరిచేందుకు ఇ-మ్యాండేట్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇందులో నిర్దిష్ట లిమిట్ కంటే సొమ్ములు తగ్గినప్పుడు ఆటోమేటిక్‌గా బ్యాంకు అకౌంట్ నుంచి ఫండ్స్ లోడ్ అవుతాయి. లిమిట్‌ను యూజర్సే సెట్ చేసుకోవాల్సి ఉంటుంది. చిన్న చిన్న లావాదేవీలను ప్రోత్సహించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. రికరింగ్ పేమెంట్స్‌కు ఇ-మ్యాండేట్ వాడకం పెరిగిందని ఈ సందర్భంగా దాస్ తెలిపారు. రికరింగ్ పేమెంట్స్‌కు ఇ-మ్యాండేట్ వాడకం పెరిగిందని ఈ సందర్భంగా దాస్ చెప్పారు. ఇందులో భాగంగా ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ వంటి వాటికి కూడా ఆటో లోడ్ సదుపాయాన్ని ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. యూజర్ సెట్ చేసుకున్న పరిమితి కంటే నిధులు తగ్గినప్పుడు ఇ-మ్యాండేట్ సదుపాయం ద్వారా ఆటోమేటిక్‌గా ఫండ్స్ లోడ్ అవుతాయి. దీని వల్ల ప్రయాణంలో అవరోధాలు ఉండబోవని పేర్కొన్నారు.




## పేటిఎం షేర్ల ర్యాలీ




**ముంబై, జూన్ 7:** భారతీయ ఫిన్ టెక్ పరిశ్రమలో ఓ వెలుగు వెలిగిన పేటిఎం అత్యంత హీన స్థితికి దిగజారిపోయింది. ఆర్‌బిఐ ఆంక్షలతో మొదలైన పతనం క్రమంగా పెరుగుతూ వచ్చింది. దాని మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ మార్కెట్ కేపిటలైజేషన్ దాదాపు సగానికి పడిపోయింది. తన పేమెంట్స్ బ్యాంకు వ్యాపారాన్ని ముగించాల్సి వచ్చింది. నియంత్రణ సంస్థ ఆదేశాలతో అలా చేయక తప్పలేదు. అయితే అకస్మాత్తుగా శుక్రవారం పేటిఎం షేర్లు 10 శాతాన్ని టచ్ చేశాయి. ఇందుకు కారణం లేకపోలేదు. ఆర్‌బిఐ ఆంక్షలతో భారీ కుదుపునకు లోనై, స్టాక్ విలువ అంతకంతకు పడిపోయింది. ఈ సంక్షోభం నుంచి పెట్టుబడిదారులను గట్టెక్కించేందుకు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ సర్క్యూట్ ఫిల్టర్‌ను అప్పట్లో 5 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా ఇప్పుడు తిరిగి దాన్ని 10 శాతానికి సవరించడంతో కంపెనీ షేర్లలో మంచి మొమెంటం కనిపించింది. పేటిఎం షేర్లు శుక్రవారం 10శాతం పెరిగి 381 మార్కును టచ్ చేశాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 25 వేల కోట్ల చేరువలోకి ఎగ బాకింది. స్టాక్ ధర ఒక నెల గరిష్ట స్థాయికి చేరింది. సుమారు 166కోట్ల విలువైన 45 లక్షలకుపైగా షేర్లు మొదటి సెషన్ లోనే ట్రేడయ్యింది. దీంతో సదరు స్టాక్‌లో భారీ ర్యాలీ ఏర్పడింది. గతేడాది చివరి త్రైమాసికంలో సుమారు 250 కోట్ల లాభాలను పోస్ట్ చేసిన పేటిఎం, మార్చి 2024 నాటికి 550 కోట్లకుపైగా నష్టాలను చవిచూసింది. ఆర్‌బిఐ ఆంక్షల వల్ల తలెత్తిన సంక్షోభమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. ఇది తాత్కాలికం కాగా రానున్న రోజుల్లో గత వైభవాన్ని తిరిగి పొందుతామని చెబుతోంది.

## హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి భారీ డివిడెండ్

**ముంబై, జూన్ 7:** అసెట్ మేనేజ్‌మెంట్‌కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి తన వాటాదారులకు పెద్ద బహుమతిని అందించింది. మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటిస్తూ కంపెనీ శుక్రవారం ప్రకటన చేసింది. జూన్, 2024న స్టాక్ మార్కెట్‌కు అందించిన సమాచారం ప్రకారం, కంపెనీ బోర్డు సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. కంపెనీ లిస్టింగ్ తర్వాత వాటాదారులు ఇప్పటి వరకు అతిపెద్ద డివిడెండ్‌ను పొందబోతున్నారు. ఈ కంపెనీ 2018 సంవత్సరంలో మార్కెట్లో లిస్ట్ అయింది. 2024 ఆర్థిక సంవత్సరానికి వాటాదారులకు హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి ఒక్కో షేరుకు రూ.70 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీంతో పాటు రికార్డ్ తేదీ గురించి కూడా కంపెనీ తెలిపింది. డివిడెండ్ రికార్డు తేదీని జూన్ 18, 2024 మంగళవారంగా నిర్ణయించినట్లు కంపెనీ స్టాక్ మార్కెట్‌కు తెలియచేసింది. దీంతో జూన్ 30, 2024 నాటికి డివిడెండ్ సొమ్ము ఇన్వెస్టర్ల ఖాతాల్లో జమ అవుతుది. రూ.5 ముఖ విలువతో కంపెనీ ఈ డివిడెండ్‌ను జారీ చేస్తోంది. డివిడెండ్ ప్రకటించిన తర్వాత జూలై 25న జరిగే కంపెనీ ఎజిఎంలో వాటాదారులకు ఇచ్చే డివిడెండ్ ఆమోదం తీసుకోనున్నారు. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి గత యేడాది ఒక్కో షేరుకు రూ.48 డివిడెండ్ ప్రకటించింది. 2022లో కంపెనీ వాటాదారులకు రూ.42 డివిడెండ్ ఇచ్చింది. 2021 సంవత్సరంలో హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి ఒక్కో షేరుకు రూ.34 డివిడెండ్ ఇచ్చింది. 2020లో రూ.28 డివిడెండ్ ప్రకటించింది. 2019లో మార్చి, జులైలో ఈ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఒక్కో షేరుకు రూ.12 డివిడెండ్ ప్రకటించింది. డివిడెండ్‌తో పాటు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గురించి కంపెనీ సమాచారం ఇచ్చింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.